ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 27 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రియాంక తెలంగాణ పర్యటన రద్దు 2లో

ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత 5లో




# పదేళ్లలో వందేళ్ల విధ్వంసం



సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ భట్టి, మంత్రులు

## మీ ఎన్నికల మేనిఫెస్టోలపై అసెంబ్లీలో చర్చిద్దామా?

## బిఆర్ఎస్, బిజెపిలకు సిఎం రేవంత్ సవాల్

## ఫ్రీ కరెంటు, రూ. 500 గ్యాస్ నిరంతర ప్రక్రియ

## సింగరేణి కార్మికులకు రూ. కోటి బీమా ఆరంభం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి26:** తెలంగాణను బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దివాలాతీయించారని.. రూ.72వేల కోట్ల అప్పులతో ప్రభుత్వం ప్రారంభం కాగా, రూ.7లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇవాళ అప్పులపై వడ్డీలకే ఏటా రూ.70వేలకోట్లుచెల్లించాల్సి వస్తోం దని చెప్పారు. ఇంత వేగంగా ఒక రాష్ట్రాన్ని దివాళా తీయించిన సిఎందేశంలో మరెవరూ లేరని మండిపడ్డారు. సింగరేణి కార్మికు లకు రూ.కోటీ ప్రమాద బీమా పథకాన్ని సచివాలయంలో సిఎం ప్రారంభించారు. ఎంఓయుపై సింగరేణి సిఎండీ బలరాం, బ్యాంక ర్లు సంతకాలు చేశారు. సిఎం రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్ప డిన కొత్తలో ఏడాదికి రూ.6వేల కోట్లు అప్పులు చెల్లించేదని, పదే ళ్లలో ఏడాదికి రూ.70వేల కోట్లు కట్టాల్సిన పరిస్థితి తెచ్చారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్‌చేతిలో పెడితే..రూ.70వేల కోట్లుచెల్లించాల్సిన పరిస్థితికి దివాళా తీయించారన్నారు.బిఆర్ఎస్ సర్కార్ పదేండ్లలో వందేళ్ల విధ్వంసం చేసిందని, తెలంగాణను ఆంధ్రవాళ్ల కంటే ఎక్కువ విధ్వంసం చేసిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. ఇంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ప్రతి నెలా మొదటి తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. ఈ వేదికగా బిఆర్ఎస్,బిజెపిలకు సవా లు విసురుతున్నానని, మీ 2014,2018 ఎలక్షన్ మేనిఫెస్టోలు... 2023లో మాఆరు గ్యారంటీల హామీలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దామన్నారు. ఇందుకు బిఆర్ఎస్,బిజెపి సిద్ధమా? అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,రూ.500 >>2



సోమవారం మీడియాతో కొత్వాల్ అవినాష్ మొహంతి, ఇతర అధికారులు

# 'రైతు' నిధులు రూ.2 కోట్లు స్వాహా!

భార్య పేరిట ఆస్తులు కొనుగోలు చేసిన వ్యవసాయ అధికారి 3లో




# హైదరాబాద్‌లో.. 'డ్రగ్స్' చిందులు!

## 'మంజీరా' డైరెక్టర్ వివేకానంద్ సహా పలువురి అరెస్టు

## కొందరు సినీ, వ్యాపార ప్రముఖులపై కేసులు

## హోటల్‌పై కేసు నమోదు చేస్తామన్న సైబరాబాద్ కమీషనర్ మొహంతి



**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గచ్చిబౌలి రాడిసన్ హోటల్‌లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీ గుట్టును పోలీసులు రట్టు చేశారు. డ్రగ్స్ పార్టీ ఏర్పాటు చేయడంతో పాటు వినియోగించినట్లు తేలడంతో బిజెపి సీనియర్ నాయకుడు గజ్జెల యోగానంద్ కుమారుడు, మంజీరా గ్రూప్ డైరెక్టర్ గజ్జెల వివేకానంద్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. కాగా డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పలువురు సినీ, వ్యాపార ప్రముఖుల మీద సైతం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం సైబరాబాద్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషనర్ అవినాష్ మొహంతి వెల్లడించారు.. గచ్చిబౌలిలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో శనివారం డ్రగ్ ్స పార్టీ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆదివారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో రాడిసన్ హోటల్ మీద దాడులు నిర్వహించారు. అప్పటికే అక్కడ డ్రగ్స్ పార్టీ ముగియడంతో పలువురు డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న వారు హోటల్ నుంచి వెళ్లిపోయారు. పార్టీ జరిగిన అవరణలో కొకైన్ >>2

## ఎస్పీడిసిఎల్‌లో కొందరికే ఉచిత విద్యుత్! 3లో

హైదరాబాద్‌లో 11 లక్షల కనెక్షన్లకే వర్తింపు

## మార్చి 31 లోగా మొత్తం రుసుము చెల్లించిన ప్లాట్ల క్రమబద్ధీకరణ 2లో

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సర్కార్ కీలక నిర్ణయం



సోనియా, బిన్డ్, బేల్దార్‌లను ఎస్టీల జాబితాలోకి తీసుకువాలని సోమవారం పాట్నాలో ఆందోళన చేస్తున్న మహిళలు

# హైదరాబాద్‌లో.. 'డ్రగ్స్' చిందులు!

>> తీసుకునేందుకు ఉపయోగించిన 3 ప్లాస్టిక్ కవర్లు, వైట్ పేపర్లు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హోటల్ సిసి కెమెరాలను పరిశీలించగా, డ్రగ్స్ పార్టీలో రాడిసన్ హోటల్ అధినేత, మంజీరా గ్రూప్ డైరెక్టర్ గజ్జల వివేకానంద్‌తో పాటు మరో 9మంది పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో జూబ్లీహిల్స్‌లో ఉన్న బిజెపి సీనియర్ నాయకుడు గజ్జల యోగానంద్ నివాసానికి వెళ్లి యోగానంద్ కుమారుడు వివేకానంద్‌ను అదుపులోకి తీసుకున్నారు. వివేకానంద్ ఇచ్చిన సమాచారంతో నిర్భయ్, ప్రముఖ నిర్మాత శెలగంశెట్టి కేథారినాథ్‌లను సైతం అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురికి మెడికల్ ఎక్జామినేషన్ నిర్వహించగా, ముగ్గురికి పాజిటీవ్ వచ్చింది. దీంతో గజ్జెల వివేకాంద్‌తో పాటు సినీ నిర్మాత కేథారినాథ్, వ్యాపారవేత్త నిర్భయ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ పార్టీలో మొత్తం 10మంది పైచీలుకు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరికి మంజీరా గ్రూప్‌లో పనిచేస్తున్న సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా పోలీసు విచారణలో తేలింది. సమావేశంలో మాదాపూర్ డిసిపి వినీత్‌కుమార్, ఏడిసిపి జయరాం, గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ జేమ్స్‌బాబులు పాల్గొన్నారు.

**డ్రగ్స్ పార్టీలో సినీ, వ్యాపార ప్రముఖులు...**

రాడిసన్ హోటల్‌లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీలో పలువురు సినీ, వ్యాపార ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం అందుతుంది. రాడిసన్ హోటల్‌లోని 1200,1204 గదుల్లో పార్టీ నిర్వహించినట్లు సమాచారం. పార్టీ నిర్వహించిన బిజెపి నాయకుడు గజ్జెల యోగానంద్ కుమారుడు, మంజీరా గ్రూప్ డైరెక్టర్ గజ్జెల వివేకానంద్‌తో పాటు సినీ నిర్మాత శెలగంశెట్టి కేథారినాథ్, వ్యాపారవేత్త నిర్భయ్‌లను పోలీసులు అరెస్టు చేయగా, రఘుచరణ్, సందీప్, క్రిష్‌లతో పాటు సినీ సెలబ్రెటీలు శ్వేత, లిషీల మీద సైతం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన కేథారినాథ్ ప్రముఖ నిర్మాత. విజయ్ దేవరకొండ, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమాకు, ఆనంద్ దేవరకొండ గంగం గణేష్ సినిమాకు కేథారినాథ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. హీరో అల్లు అర్జున్‌కు సైతం కేథారినాథ్ దగ్గరి స్నేహితుడనే ప్రచారం ఉంది. జూబ్లీహిల్స్‌లోని హైలైఫ్, బఫెల్లో పబ్‌లకు కేథార్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. కాగా రాడిసన్ హోటల్‌లో పనిచేస్తున్న మేనేజర్ గతకొన్ని రోజుల క్రితమే డ్రగ్స్ కేసులో పట్టుబడడంతో రాడిసన్ హోటల్ డ్రగ్స్ పార్టీలకు అడ్డాగా మారిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## భూగర్భ జల శాఖలో ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి26:** తెలంగాణలోని భూగర్భ జలవనరుల శాఖలో పలు గెజిటెడ్,నాన్ గెజిటెడ్ ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. గతేడాది జూలైలో టిఎస్‌పిఎస్సీ ఈ పరీక్షలు నిర్వహించింది. ఈనెల 12న తుది కీ విడుదల చేసిన కమిషన్... తాజాగా అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు పరీక్షలో సాధించిన మెరిట్ తదితర అంశాల ఆధారంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల ర్యాంకుల జాబితాను రూపొందించినట్లు పేర్కొంది.

# వందేళ్ల విధ్వంసం

>> గ్యాస్ సిలెండర్ పథకాలను ప్రారంభిస్తున్నామన్నారు. మిమ్మల్ని ఆహ్వానించినా ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బాధ్యత లేకుండా బిజెపి, బిఆర్ఎస్ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.

**కిషన్‌రెడ్డికి,కెసిఆర్‌కు తేడా లేదు**

తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు వారి వంతు పాత్ర పోషించారని రేవంత్ గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సింగరేణి కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారని, గత పదేళ్లగా వారికి సరైన న్యాయం జరగలేదని,కారుణ్య నియామకాలు లేవన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం చేయడాన్ని బిఆర్ఎస్ అడ్డుకోకపోగా ప్రోత్సహించిందని ఆరోపించారు. గత పాలకులు సృష్టించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పేదలకు ఉపయోగపడే పనులు చేస్తూ ముందుకెళుతున్నామన్నారు. కార్మికులకు రూ.కోటీ భీమాపథకం గతంలో ఎప్పుడూ లేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహజ వనరులను ప్రైవేటు పరం చేస్తోందని విమర్శించారు. ఎన్నో ప్రభుత్వ సంస్థలతో పాటు బొగ్గు గనులకు కూడా వేలం వేస్తోందన్నారు. మోడీని ప్రధానిగా మరోసారి ఎందుకు గెలిపించాలో కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'మద్దతు ధర అడుగుతున్న రైతులను చంపుతున్నందుకు మళ్లీ గెలిపించాలా? వరదలు వచ్చి హైదరాబాద్ నష్టపోతే... కిషన్‌రెడ్డి ఏమైనా కేంద్ర నిధులు తెచ్చారా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్,బిజెపి... కాంగ్రెస్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడోసారి మోదీని ప్రధాని చేస్తే ఏం చేస్తారు? రైతులను కాల్చి చంపుతారా? కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణకు కిషన్‌రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. మీకు,కెసిఆర్‌కు తేడా ఏం లేదన్నారు. ఏం ముఖం పెట్టుకుని ఎన్నికల్లో ఓట్లు అడుగుతారు? ప్రశ్నించారు. రాజకీయ కాంక్షతో ఎన్నికల్లో లబ్దిపొందాలనే దురాశ తప్ప బిజెపి,బిఆర్ఎస్‌కు వేరే ఆలోచన లేదన్నారు.

**మార్చి 31లోగా రైతుబంధు ఇస్తాం**

మార్చి 31లోగా రైతుబంధు ఇస్తామని చెబుతున్నా... నిస్సిగ్గుగా బిఆర్ఎస్ మమ్మల్ని విమర్శిస్తోందన్నారు. అర్థిక నియంత్రణ పాటిస్తూ... అన్ని వర్గాలను సంతృప్తిపరిచేలా మా ప్రభుత్వం బడ్జెట్ ఖర్చు చేస్తోందన్నారు. మమ్మల్ని అభినందించాల్సిందిపోయి... కెసిఆర్, కెటిఆర్, హరీష్ అబద్దాలు చెబుతున్నారన్నారు. ఇది నలుగురి ఘోషనే తప్ప వాళ్ల పార్టీ వాళ్లు కూడా ఆమోదించడం లేదన్నారు. మేం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో కెసిఆర్,మోడీ కలిసి తెలంగాణకు చేసేందేమీలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితిని కెసిఆర్ కల్పించారని చెప్పారు. ఓడిపోయిన తర్వాత కూడా ఆ కుటుంబంలోని నలుగురి ఘోష మాత్రమే వినిపిస్తోందని ఎద్దేవా చేశారు. వివాదాల పేరుతో వేలాది ఉద్యోగాల భర్తీని నిలిపివేశారని... కోర్టు కేసులను పరిష్కరించి నియామక పత్రాలను తాము అందజేస్తున్నామని తెలిపారు. ఉద్యోగ నియామకాల్లో చిక్కుముడులు విప్పుతూ 60 రోజుల్లో 25వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. నిర్లక్ష ధోరణితో బిఆర్ఎస్ గాలికి వదిలేస్తే మేం నియామకాలు చేపట్టామన్నారు. మార్చి 2న మరో 6వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. మీరు ఎక్కడికక్కడ వదిలేసిన సంసారాన్ని మేం చక్కదిద్దుతున్నామన్నారు. బరువు బాధ్యతతో ప్రజలకు సేవ చేస్తున్నావమని, శక్తినంతా కూడదీసుకుని ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నామన్నారు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు బిజెపి,బిఆర్ఎస్‌కు లేదన్నారు.

**జగన్‌కు విందు ఇచ్చి ఒప్పందాలు**

ధనదాహానికి బలైన ప్రాజెక్టులను ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. మేడిగడ్డ కుంగింది... అన్నారం పగిలింది అంటుంటే... మేడిగడ్డలో నీళ్ల అన్నారంలో పోయాలని హరీష్ అంటున్నారని, హరీష్ మెదుడు ఉండి మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. ఎలా కుంగిపోయిందో సమాధానం చెప్పరు. చూసొద్దామంటే రారు ఆని మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో నీళ్ల ముసుగులో నిధుల దోపిడి జరిగిందని, కృష్ణా జలాలపై వాళ్లు మళ్లీ అవే అబద్దాలు చెబుతున్నారని పేర్కొన్నారు.'80వేల పుస్తకాలు చదివిన మేధావి కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయి. కుంగిపోయిన ప్రాజెక్టు నుంచి నీళ్ల ఎలా ఎత్తిపోయాలో చెప్పమంటే చెప్పట్లేదు. అన్నారం పగిలిపోయి ఉన్న నీళ్ల వృథాగా పోతున్నాయి. ఏపీ ప్రభుత్వం వందల టిఎంసీలు తరలించుకుపోతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు,ఏపీ సిఎం జగన్‌కు విందు ఇచ్చి ఒప్పందాలు చేసుకొని కృష్ణా జలాలు ఇచ్చారు' అని ఆరోపించారు.

**అలా అయితే కోటీశ్వరులూ దరఖాస్తు చేసుకుంటారు**

'సంక్షేమ పథకాలు పేదలకు మాత్రమే వర్తించాలని రేషన్‌కార్డు నిబంధన పెడుతున్నాం. లబ్దిదారుల గుర్తింపు నిరంతరం కొనసాగుతుంది. కొత్త రేషన్‌కార్డులు జారీ చేసి నిరంతరం కొత్త లబ్దిదారులను చేరుస్తాం. నిస్సయులు ఎవరనేది నిర్ణయించడానికి ఏదైనా కొలమానం అవసరం. ఏదీ లేకుండా పథకం వర్తింపచేస్తే.. కోటీశ్వరులు కూడా దరఖాస్తు చేసుకుంటారు. గ్యారంటీల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులు ఎప్పుడైనా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆరు గ్యారంటీలపై అపోహలు వద్దన్నారు. కొన్నేళ్లుగా వానలు బాగా పడటం వల్లే భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రంలో బోర్ల సంఖ్య పెరగడంతో వరి ఉత్పత్తి పెరిగింది. ఇది కెసిఆర్ గొప్పతనం కాదు. ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవటం వల్ల ఇప్పుడు భూగర్భ జలాలు తగ్గిపోయాయి. ఇప్పుడు భూగర్భ జలాలను కెసిఆర్ పెంచుతారా? అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, ఇప్పటి వరకు కోటీ ప్రమాద భీమా పథకం కేవలం సైనికులకు మాత్రమే ఉండేదని సింగరేణి సిఎండీ బలరాం స్పష్టం చేశారు. ఔట్‌సోర్సింగన సిబ్బందికి కూడా ఈ.40లక్షల బీమా పథకం అమలు చేయడం గొప్ప నిర్ణయమన్నారు. 43వేల మందికి ఈ బీమా పథకం వర్తిస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క,కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిపిఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం: సిబిఐ విచారణకు కవిత గైర్హాజర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సోమవారం నాటి సిబిఐ విచారణకు హాజరు కాలేదు. ఢిల్లీలోని సిబిఐ ప్రధాన కార్యాలయంలో ఈ విచారణ జరగాల్సి వుండగా తాను రావడం లేదని కవిత ఆదివారం సిబిఐ అధికారులకు లేఖ రాయడం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలకు హాజరు కావాల్సి వుండడంతో తాను విచారణకు రాలేనని, అ వసరం అయితే వర్చువల్‌గా సిబిఐ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తానని చెప్పడం విదితమే. సిబిఐకి లేఖ రాసినట్లుగానే కవిత సోమవారం విచారణకు వెళ్లలేదు. హైదరాబా ద్‌లో బిఆర్ఎస్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. కాగా కవిత గైర్హాజరీపై సిబిఐ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు. కవిత పిటిషన్‌పై ఈ నెల 28వ తేదీ న సుప్రీం కోర్టులో విచారణ జరగుతున్నందున దీని తరువాత సిబిఐతో పాటు ఈడీ తుది నిర్ణయం తీసుకునే వీలుందని తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

తేది :27-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
తదియ తె.1.54, హస్త పూర్తి
వ.మ.1.58-3.46, దు.ఉ.8.58-9.45
21) రా.11.03-11.50, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఋణం ఇవ్వడం, తీసుకోవడం రెండూ కలిసి రావు. కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**వృషభం :** కష్టసాధ్యమైన పనులను కూడా సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు.

**మిథునం :** చర్చలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం :** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి

**సింహం :** ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కన్య :** నిజాయితీగా వ్యవహరిస్తారు. గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు.

**తుల :** మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**వృశ్చికం :** చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**ధనుస్సు :** స్థిరాస్తి వ్యవహారాలలో కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. ప్రయాణాలు.

**మకరం :** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం :** సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది. విందు, వినోదాలు.

**మీనం :** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. దేవాలయాలను సందర్శిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 625921
2nd Prize Rs.7000/- 24625
3rd Prize Rs.3500/-
03905 21089 22475 41687 43733
49899 55657 65608 72803 78712
4th Prize Rs.200/-
0420 1638 2360 2718 4081 5683 6751
6764 7771 9879
5th Prize Rs.100/-
1351 2023 2597 3917 4509 5137 8132
8674 8765 9788
6th Prize Rs.50/-
0161 1264 2574 3868 5945 7792 9274
0271 1565 2584 3880 6198 7814 9281
0359 1639 2690 4058 6260 7960 9282
0368 1666 2694 4211 6633 7975 9456
0421 1715 3158 4554 6701 8274 9619
0433 1723 3193 4684 6755 8462 9635
0715 1732 3205 4752 6793 8636 9902
0803 1774 3282 4910 6910 8686 9904
0818 1819 3350 4962 7042 8826 9947
0855 1878 3529 5026 7053 8827 9952
0885 1885 3653 5142 7072 8923
0963 1937 3688 5307 7265 8968
0981 2182 3714 5314 7335 9082
1068 2251 3792 5600 7339 9204
1174 2426 3813 5667 7359 9248

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 939234
2nd Prize Rs.7000/- 54714
3rd Prize Rs.3500/-
12359 14034 14631 16848 16856
26781 36401 36416 74590 89970
4th Prize Rs.200/-
0057 2257 2489 2673 2695 4852 5149
6610 6611 8653
5th Prize Rs.100/-
4369 4816 5234 5339 5770 7054 7336
7397 8298 9170
6th Prize Rs.50/-
0017 1378 2599 4189 5545 7364 8696
0050 1477 2668 4353 5552 7389 8835
0100 1536 2747 4517 6077 7400 9050
0394 1622 2908 4518 6136 7454 9205
0438 1800 3000 4542 6184 7463 9347
0590 1897 3206 4557 6283 7563 9578
0734 1942 3238 4615 6289 7737 9602
0837 2069 3350 4813 6348 7814 9621
0854 2088 3445 5103 6365 7831 9638
0942 2128 4073 5117 6375 7872 9881
1099 2145 4081 5192 6530 7978
1167 2185 4124 5290 6907 8279
1192 2373 4163 5366 7150 8306
1198 2437 4165 5475 7246 8553
1256 2548 4168 5477 7337 8661

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:26/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 122463
2nd Prize Rs.7000/- 31766
3rd Prize Rs.3500/-
04542 18095 39796 58451 69405
86136 87049 91395 92578 94661
4th Prize Rs.200/-
0209 3233 3560 3675 4525 4662 6955
7126 7286 9558
5th Prize Rs.100/-
0190 0523 1333 1820 5027 6547 6641
7752 8216 8809
6th Prize Rs.50/-
0130 1601 3482 5368 6143 7058 9240
0300 1932 3705 5423 6145 7080 9344
0402 2041 3753 5514 6163 7345 9416
0598 2211 3900 5573 6214 7668 9490
0735 2311 3984 5591 6303 7704 9572
0778 2352 4017 5736 6425 7755 9691
1025 2518 4090 5821 6488 7937 9770
1050 2796 4190 5859 6562 8025 9810
1166 2860 4356 5884 6565 8369 9813
1181 2862 4548 5935 6632 8465 9937
1271 2932 5091 5985 6642 8550
1330 2978 5119 5997 6685 9045
1345 3030 5124 6113 6691 9117
1358 3270 5167 6131 6747 9118
1535 3408 5318 6140 6915 9153

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 368986
2nd Prize Rs.7000/- 56331
3rd Prize Rs.3500/-
02829 04500 26108 26212 31294
37129 37847 57240 74439 90053
4th Prize Rs.200/-
0296 2372 2598 3159 4841 4939 6114
6626 7793 9936
5th Prize Rs.100/-
0173 1061 1215 2735 2982 6143 6558
8115 8535 9734
6th Prize Rs.50/-
0131 1539 2737 4803 6218 7549 9156
0160 1664 3562 4894 6329 7593 9351
0209 1901 3679 4935 6394 7662 9460
0213 1943 3772 4965 6458 7753 9488
0429 2107 3795 4978 6615 7931 9531
0431 2183 3947 5029 6624 8423 9571
0467 2280 4047 5371 6773 8440 9671
0580 2517 4070 5522 6839 8484 9769
0651 2582 4073 5625 6844 8584 9856
0708 2591 4142 5666 6918 8669 9925
0863 2616 4369 5673 6953 8752
0866 2631 4397 5756 7037 8857
1262 2639 4472 6036 7141 8967
1263 2646 4544 6149 7471 8988
1266 2656 4592 6198 7494 9075

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 854670
2nd Prize Rs.7000/- 15472
3rd Prize Rs.3500/-
07251 07292 12565 20709 58040
64321 65886 71065 80345 81964
4th Prize Rs.200/-
1783 2507 2861 5443 5478 6286 7898
8775 9827 9940
5th Prize Rs.100/-
1638 2450 3157 4744 5092 6681 7045
7256 8024 9188
6th Prize Rs.50/-
0080 0712 2021 4310 5564 7131 8936
0095 0715 2134 4377 5573 7400 9095
0101 0822 2219 4502 5608 7440 9155
0238 0846 2586 4616 5927 7445 9170
0262 0908 2609 4748 6196 7476 9262
0271 1030 2833 4831 6298 7480 9605
0279 1034 2931 4874 6339 7626 9755
0332 1059 2964 4947 6509 7679 9826
0419 1176 2994 5070 6755 7817 9949
0500 1213 3214 5215 6811 8220 9960
0550 1425 3438 5248 6889 8455
0571 1435 3575 5258 6895 8480
0589 1467 3661 5279 6932 8519
0645 1540 4126 5349 6972 8752
0701 1596 4232 5451 6982 8798

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 795272
2nd Prize Rs.7000/- 75092
3rd Prize Rs.3500/-
06103 26119 26990 34292 34611
53248 55659 57575 60942 68561
4th Prize Rs.200/-
2021 2755 3291 4753 6174 7355 7405
8166 8516 8930
5th Prize Rs.100/-
0289 1016 1733 3324 3485 5213 5732
5780 8302 9082
6th Prize Rs.50/-
0069 1556 2905 4668 5644 7750 8817
0114 1653 3088 4685 5737 7755 8879
0234 1761 3279 4754 5793 7841 8989
0340 1855 3310 4778 5885 7933 9014
0342 1909 3506 4822 6014 8123 9024
0562 2006 3542 4835 6236 8126 9128
0567 2137 3613 4875 6427 8224 9417
0660 2234 3769 4876 6500 8252 9494
0697 2285 3788 4937 6643 8435 9591
1008 2457 3887 4939 6752 8438 9706
1329 2490 3899 5176 6976 8605
1350 2611 4243 5348 7034 8639
1353 2619 4308 5364 7372 8674
1395 2728 4374 5442 7374 8690
1457 2803 4648 5595 7678 8693

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 216141
2nd Prize Rs.7000/- 06576
3rd Prize Rs.3500/-
01426 08158 20285 27209 45210
47093 63385 64906 79744 97754
4th Prize Rs.200/-
1432 1753 2357 2919 5497 7170 7526
7600 8037 8901
5th Prize Rs.100/-
0367 0737 2471 2743 5650 5845 5888
6122 7622 9567
6th Prize Rs.50/-
0178 1977 3370 4962 5806 7095 9363
0268 2310 3410 4964 5822 7522 9387
0429 2412 4004 4980 5909 7572 9392
0482 2435 4060 5016 6200 7630 9534
0527 2532 4118 5040 6252 7764 9588
0645 2856 4223 5080 6399 7902 9630
0738 2946 4353 5138 6434 8417 9670
0779 2991 4395 5184 6715 8664 9885
0936 3048 4428 5236 6742 8686 9914
1097 3124 4446 5353 6783 8739 9998
1153 3159 4486 5451 6784 8798
1172 3182 4559 5480 6799 8830
1232 3212 4635 5601 6925 8947
1664 3252 4792 5626 7031 9225
1973 3255 4840 5723 7084 9234

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527729
2nd Prize Rs.7000/- 83201
3rd Prize Rs.3500/-
05526 15160 18626 40622 55726
66720 73407 73738 76951 80148
4th Prize Rs.200/-
1355 1683 1741 2212 8058 8585 8796
9064 9391 9968
5th Prize Rs.100/-
0864 1444 1479 2159 2163 5001 6301
7734 8947 8964
6th Prize Rs.50/-
0054 1876 2963 4498 5768 6946 8573
0080 2119 3041 4556 5948 6983 8794
0268 2173 3181 4589 6055 6990 9012
0341 2245 3242 4592 6225 7007 9158
0594 2298 3301 4628 6260 7159 9499
0707 2397 3392 4875 6268 7169 9580
0744 2424 3574 4970 6329 7355 9816
1259 2486 3641 4987 6331 7363 9827
1293 2487 3702 5232 6360 7405 9870
1326 2552 3737 5429 6461 7496 9893
1492 2564 3840 5527 6642 7521
1586 2583 3997 5528 6679 7980
1603 2743 4126 5540 6780 8272
1773 2790 4328 5559 6792 8467
1833 2961 4417 5713 6861 8513

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 457218
2nd Prize Rs.7000/- 72920
3rd Prize Rs.3500/-
04880 15998 30005 46871 49159
56545 69781 72841 92187 97693
4th Prize Rs.200/-
0167 0693 1867 2107 3443 3587 4948
7074 8335 9543
5th Prize Rs.100/-
1828 2058 2896 4702 5193 6688 7695
8085 8201 8970
6th Prize Rs.50/-
0021 1319 2783 4924 6322 7305 9129
0031 1578 2947 4930 6562 7362 9196
0094 1605 3026 4939 6574 7381 9338
0199 1636 3040 4981 6578 7592 9469
0270 1637 3122 5046 6647 7787 9498
0389 1783 3168 5176 6682 7967 9614
0492 1912 3334 5190 6808 7986 9801
0557 1979 3388 5320 6831 8279 9939
0678 2110 3645 5453 6861 8412 9949
0826 2220 3791 5505 6895 8432 9994
0849 2334 3971 5557 6965 8478
1002 2513 4181 5649 7014 8621
1214 2524 4239 5745 7121 8632
1288 2603 4268 5912 7176 8909
1312 2629 4874 6200 7269 9047

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 845703
2nd Prize Rs.7000/- 35613
3rd Prize Rs.3500/-
09517 29015 33581 55431 57135
73019 75044 77784 78723 84683
4th Prize Rs.200/-
1587 2417 2484 2524 3459 4607 5154
5723 6282 7788
5th Prize Rs.100/-
1271 1359 4152 4941 6247 6303 6381
6893 8104 8767
6th Prize Rs.50/-
0058 1750 3447 4506 6338 7926 8962
0079 1790 3537 4826 6350 7989 8977
0323 1797 3644 4837 6436 8008 9047
0397 1844 3723 4850 6511 8112 9109
0689 2054 3750 5270 6552 8155 9644
0806 2163 3862 5274 6799 8197 9672
0809 2175 3912 5317 7181 8219 9731
0877 2803 4022 5470 7305 8333 9782
0980 2838 4137 5484 7422 8364 9861
1188 2923 4139 5558 7513 8389 9944
1220 2973 4234 5604 7561 8408
1289 3070 4296 5661 7645 8420
1455 3095 4352 5748 7679 8744
1504 3132 4369 5929 7708 8802
1573 3230 4497 6266 7841 8937

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 241675
2nd Prize Rs.7000/- 96529
3rd Prize Rs.3500/-
17412 17603 28970 39226 39884
52355 52979 63376 74372 85489
4th Prize Rs.200/-
3125 5409 6005 6074 7328 7811 7939
8420 8900 9265
5th Prize Rs.100/-
0609 0800 1757 2969 4246 5217 6737
7738 9167 9301
6th Prize Rs.50/-
0016 1533 3225 4287 5563 6955 8531
0129 1582 3233 4347 5598 6994 8678
0166 1739 3326 4351 5657 7071 9097
0219 1762 3363 4458 5722 7186 9254
0260 1769 3375 4532 5745 7332 9340
0280 2070 3410 4689 5754 7621 9558
0311 2105 3484 4772 5891 7702 9637
0428 2120 3687 4786 6371 7857 9664
0439 2213 3723 4961 6479 8132 9807
0604 2576 3770 5011 6488 8210 9886
0617 2650 3782 5127 6580 8217
0695 2718 3848 5156 6601 8270
0895 2830 4019 5488 6606 8379
1429 2879 4029 5536 6781 8434
1432 3093 4132 5544 6929 8474

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527671
2nd Prize Rs.7000/- 73208
3rd Prize Rs.3500/-
16326 27501 38319 49584 51449
62549 73703 84261 95104 95372
4th Prize Rs.200/-
1111 1454 4644 4660 4786 4895 4898
8731 9634 9841
5th Prize Rs.100/-
0119 0229 1608 1745 5802 6991 7781
7988 9274 9341
6th Prize Rs.50/-
0005 1717 3120 4593 5670 6730 7916
0037 1744 3129 4619 5672 6759 8483
0138 1968 3441 4629 5682 6796 8503
0277 2173 3507 4651 5685 6977 8660
0286 2191 3711 4732 5687 7125 8669
0324 2203 3734 4760 5778 7207 8911
0562 2226 4000 4764 5916 7352 8924
0617 2327 4173 4963 5963 7390 9501
0697 2362 4256 4980 6335 7448 9751
0757 2414 4333 4990 6351 7686 9879
0852 2728 4530 5062 6390 7702
1139 2736 4533 5159 6401 7721
1325 2756 4563 5196 6498 7798
1632 2889 4566 5385 6688 7820
1680 2965 4583 5667 6701 7902



రిక్రూట్‌మెంట్‌ను త్వరగా చేపట్టాలని సోమవారం కోల్‌కతాలో వినూత్న పద్ధతిలో ఆందోళన చేస్తున్న టీచర్లు

# మార్చి 31 లోగా మొత్తం రుసుము చెల్లించిన ప్లాట్ల క్రమబద్ధీకరణ

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సర్కార్ కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి26:** ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 31లోపు మొత్తం రుసుం చెల్లించిన ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. గతంలో రూ.వెయి చెల్లించి దరఖాస్తు చేసుకున్నవారికి అవకాశం కల్పించింది. మున్సిపల్,రిజిస్ట్రేషన్ల శాఖలకు సంబంధించి ఆదాయ సమీకరణ,వనరులపై సోమవారం సచివాయలంలో నిర్వహించిన సమీక్షలో రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. లక్షలాది మంది దిగువ,మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేసే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 2020లో ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరక రెండు నెలల పాటు గత ప్రభుత్వంఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు. కార్పొరేషన్లలో 4.13 లక్షలు,మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు,పంచాయతీల్లో 10.76లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఓపెన్ ప్లాట్లు,నాన్ లే అవుట్‌కు సంబంధించిన వాటికి దరఖాస్తుదారులు వెయ్యి రూపాయల ఫీజు చెల్లించి,తమ డాక్యుమెంట్ కాపీని సమర్పించారు.పెద్ద లే అవుట్ స్థలాలకు సంబంధించి రూ.10వేలు దరఖాస్తు ఫీజుగా చెల్లించారు.అంతటితోనే ఈ ప్రక్రియ నిలిచిపోయింది. అప్పుడు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలన్నీ ప్రభుత్వ నిర్ణయం కోసం నాలుగేండ్లుగా నిరీక్షిస్తున్నాయి. వివిధ కోర్టు కేసులతో ఈ ప్రక్రియ ఆలస్యమైందని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. లక్షలాది కుటుంబాలకు మేలు చేసే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నిబంధనల ప్రకారమే లే-అవుట్ క్రమబద్ధీకరణ చేపట్టాలని సూచించారు. దరఖాస్తుదారులు పూర్తి రుసుము చెల్లించి మార్చి 31లోగ లే-అవుట్‌ల క్రమబద్ధీకరణ చేసుకునేందు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్న భూములు,దేవాదాయ,వక్ఫ్,ప్రభుత్వ భూములు మినహా ఇతర లేఔట్ల ప్లాట్లకు అవకాశం కల్పించింది. ప్రభుత్వ నిర్ణయంతో 20లక్షల మంది దరఖాస్తుదారులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో గత మూడున్నరేళ్లుగా ఎంతో మంది ఎదురుచూపులకు తెరపడింది. నగర,మున్సిపల్,పంచాయతీల పరిధిలో అక్రమ లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు 2020లో గత కెసిఆర్ ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. అనధికార లే-అవుట్లు,అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం ఇస్తూ ఎల్ఆర్ఎస్(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ప్రవేశపెట్టింది. ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ఫీజును రూ.1000గా... లే-అవుట్ అప్లికేషన్ ఫీజును రూ.10,000గా ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ పథకం కింద మొత్తం 25లక్షలకు పైగా దరఖాస్తులు అందాయి. ఈ పథకం కింద 100 గజాలలోపు ప్లాట్లు కలిగి ఉన్న వాల్లు రెగ్యులరైజేషన్ చార్జీల కింద గజానికి రూ.200 చెల్లించాల్సి ఉండగా, 100 నుంచి 300 గజాల వరకు ఉన్న స్థలలాకు రెగ్యులరైజేషన్ చార్జీలు గజానికి రూ.400.... 300 నుంచి 500 గజాల వరకు గజానికి రూ.600 రెగ్యులరైజేషన్ చార్జీలు చెల్లించాలి. మున్సిపాలిటీలతో పాటు గ్రామ పంచాయతీలకు కూడా ఈ ఎల్ఆర్ఎస్ స్కీమ్ వర్తిస్తుందని గత ప్రభుత్వం వెల్లడించింది. ఈ లే-అవుట్ల క్రమబద్ధీకరణను చేపట్టే క్రమంలో న్యాయస్థానాల్లో పిటీషన్లు దాఖలు కావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్ రూపకల్పన చేస్తున్న సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే తాజాగా ఎల్ఆర్ఎస్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఈ నిర్ణయంతో దిగువ,మధ్య తరగతికి చెందిన దరఖాస్తుదారులకు మేలు జరుగుతుందని సిఎం రేవంత్ వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. తమ స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవటం ద్వారా ఆయా స్థలాలపై అధికారిక హక్కులన్నీ వారి సొంతమవుతాయి.

## బిఆర్ఎస్‌పై అసంతృప్తితోనే కాంగ్రెస్‌ను గెలిపించారు

### పార్టీలో చేరిన తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జడ్పీచైర్‌పర్సన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి గెలిపించారని రంగారెడ్డి జిల్లా పరిషత్ జడ్పీచైర్మన్ తీగల అనితారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరిన రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలకు ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. కాంగ్రెస్ పార్టీలో చేరగానే పుట్టింటికి వచ్చినట్లు అయిందని ఇక్కడ అందరికి సమానగౌరవం వుంటుందని నాకు కూడా మంచి గౌరవం దక్కిందని అన్నారు. మహేశ్వరం నియోజక వర్గం పేదల అభ్యున్నతికి కృషిచేస్తామని ఆమె తెలిపారు. ప్రజలకు ఏలాంటి సమస్యలు వచ్చినా అదిష్టానం తెలియజేస్తామని ఆమెచెప్పారు.జిల్లానియోజకవర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి26:** తెలంగాణలోని మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం(ఈసీ) షెడ్యూల్‌ను విడుదల చేసింది. మార్చి 4న నోటిఫికేషన్ వెలువడనుండగా... నామినేషన్ల స్వీకరణకు గడువు మార్చి 11 వరకు ఉంది. మార్చి 12న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మార్చి14 నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. మార్చి 28న పోలింగ్ జరగనుంది. పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాగుతుంది. ఏప్రెల్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు.

## ప్రియాంక తెలంగాణ పర్యటన రద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి26:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయింది. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అయినప్పటికీ యథాతథంగా మంగళవారం చేవెళ్లలో గ్యాస్ సిలిండర్ రూ.500కు, ఉచిత విద్యుత్(200 యూనిట్లు) పథకాలను ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఈ రెండు పథకాలను ప్రియాంకగాంధీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రియాంక ప్రారంభించేలా ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. చేవెళ్లలో ప్రియాంక చేతుల మీదుగా రెండు గ్యారంటీల పథకాలను ప్రారంభించాలని ఈనెల 23న ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# మొదటిరోజు ఇఎపి సెట్-2024కు 3,113 దరఖాస్తులు

## ఇంజినీరింగ్‌కి 1,983.. అగ్రికల్చర్, ఫార్మసీకి 1,130

### ఇఎపి సెట్ కన్వీనర్ డీన్ కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పటి వరకు నిర్వహిస్తూ వస్తున్న ఎంసెట్ కాస్త ఈఏపీ సెట్‌గా మార్చిన నేపథ్యంలో ఈఏపీ సెట్-2024కి సంబంధించి మొదటి రోజు దరఖాస్తుల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైంది. మొదటి రోజు 3113 దరఖాస్తులు వచ్చినట్టు ఈఏపీ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ జేఎన్‌టీయూ రెక్టార్ డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 1983 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 1130 దరఖాస్తులు వచ్చినట్టు తెలతిపారు. ఈఏపీసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 21 జారీ చేయగా.. సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇక పరీక్షలను మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు.

# జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

## సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మెయిన్ పరీక్షలు

### షెడ్యూల్ ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయించింది. 562 గ్రూప్-1 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ నంబర్ 02/2024ను ఈ నెల 19న జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పోస్టులకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 23 నుంచి ప్రారంభించారు. మార్చి 14 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మెయిన్ పరీక్షలను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లోనే ప్రకటించిన విషయం తెలిసిందే.

# అమృత్ భారత్ పథకంతో 553 స్టేషన్ల ఆధునీకరణ

## ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ / హైదరాబాద్, ఫిబ్రవరి 26:** నవీన భారతావని కన్న కలలు సాకారం చేసేందుకు పగలనక రాత్రనక కృషిజరుగుతోందని ప్రధానిమోడీ అన్నారు. సోమవారం సుమారు రెరెండువేలకుపైగా రైల్వే మౌలికవసరుల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ 41 వేల కోట్లు రూపాయలని మోడీ పేర్కొన్నారు. మూడో విడత తమ ప్రభుత్వం జూన్ నుంచి ప్రారంభం అవుతుందని, అందుకు తగినట్లుగానే మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులతోముందుకు వస్తామన్నారు. అమృత్‌భార్ రైల్వేస్టేషన్లతో స్థానిక సంస్కృతి, చేతివృత్తులకు కూడా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. రైల్వేలకు ఆర్థికనష్టం అనేది సర్వసాధారణంగా గతంలో భావించారని, ఇపుడు ఈ జాతీయ రవాణా వ్యవస్థ పరివర్తనం దిశగా ముందుకుపోతున్నదని మోడీ పేర్కొన్నారు. భారతీయ యువత కలలను సాకారంచేయడమే తన ప్రధాన పరిష్కార లక్ష్యమన్నారు.

గతంలో ప్రభుత్వ నిధులు లూటీచేసారని, తన హయాంలో ప్రభుత్వ ప్రతిపైసా కూడా రైల్వే సేవల ఆధునీకరణ, అభివృద్ధికే వినియోగించామన్నారు. మొత్తం 27 రాష్ట్రాల్లోని 300 జిల్లాల్లో 554 రైల్వేస్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్‌లోని గోమతీ నగర్ రైల్వేస్టేషన్ ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే రోడ్డు ఓ వర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్‌బ్రిడ్జిలు భారతీయ రైల్వేల్లో 1500కుపైగా నిర్మించామని మోడీ చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం జూన్‌నుంచి మళ్లీ పాలనపగ్గాలుచేపడుతుందని, రైల్వేల్లో జరిగిన వేగవంతమైన అభివృద్ధిని మళ్లీ దేశప్రజలంతా చూస్తారని మోడీ అన్నారు.

**యాకుత్‌పుర, బేగంపేట్ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి**

అమృత్ భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని బేగంపేట, యాకుత్‌పుర రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి వర్చువల్ పద్దతిలో సోమవారం శంకుస్థాపన చేశారు.

ఈ ప్రాజెక్టును రూ.31.1 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్నారు. బేగంపేట, యాకుత్‌పుర రైల్వే స్టేషన్లలో పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు అమృత్ స్టేషన్స్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. గత కొన్నేళ్లుగా ఈ స్టేషన్లలో ప్రయాణికుల వృద్ధి, రైళ్ల రాకపోకల్లో పెంపుదల గణనీయంగా నమోదైంది. అమృత్ స్టేషన్ల పథకం కింద బేగంపేటకు రూ.22.57 కోట్లు, యాకుత్‌పురకు రూ.8.53 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా ఆధునిక ముఖద్వారం, పరిసరాల అభివృద్ధి, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు సౌకర్యాలతో పాటు వెయిటింగ్ హాళ్ల అభివృద్ధి, ప్రయాణికులకు అనుకూలమైన సంకేతాలను అందించడానికి సైనేజ్ బోర్డుల ఏర్పాటుతో పాటు దీర్ఘకాలిక మాస్టర్ ప్రణాళికను రూపొందించారు. ఈ పనులు పూర్తయితే ప్రయా ణికులకు ఉత్తమ శ్రేణితో కూడిన అనుభూతి లభిస్తుంది. బేగంపేట రైల్వేస్టేషన్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని రాష్ట్రంలోని వివిధ రైల్వేఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేసారు.

ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఎంపి లక్ష్మణ్‌తోపాటు సౌత్‌సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



మోడీ ఆవిష్కరించిన శిలాఫలకం వద్ద గవర్నర్ తమిళిసై, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎస్‌సిఆర్ జిఎం అరుణ్‌కుమార్‌జైన్ తదితరులు

# రైల్వేల అభివృద్ధి ప్రజల ఉన్నతికి దోహదం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



బేగంపేట రైల్వేస్టేషన్‌లో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** స్థానికతను ప్రోత్స హించేందుకు వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్స్ స్టాళ్లు నిర్వహించడం అభినంద నీయని, గవర్నర్ తమిళిసై అన్నారు. సోమవారం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద బేగంపేట రైల్వేస్టేషన్ అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, సౌత్‌సెంట్రల్ రైల్వేస్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, సికిందరాబాద్ డివిజన్ డిఆర్‌ఎం బర్తేష్‌కుమార్ తదితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ రైల్వేలను అభివృద్ధి చేస్తే అది ప్రజల ఉన్నతికి దోహదపడుతుందన్నారు. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వేస్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

తెలంగాణాలో 15 రైల్వేస్టేషన్లను రూ 230 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు విమానాల వలే దూసుకుపోతున్నాయని గవర్నర్ అన్నారు. రాష్ట్రానికి పలు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు వచ్చాయని, భవిష్యత్‌లో మరిన్ని వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం శుభపరిణామమన్నారు.

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలోని సుదూర ప్రాంతాలను అనుసంధానించే అతిపెద్ద రవాణా నెట్‌వర్క్ భారతీయ రైల్వే వ్యవస్థ అన్నారు. తక్కువ రవాణాఛార్జీలతో అత్యధిక జనాభాకు రైల్వే ఉపయోగపడుతుందన్నారు. సరుకు రవాణా సమయపాలనతో దేశ ఆర్థిక ప్రగ తికి రైల్వేలు సహకరిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైల్వే అభివృద్ధికి సహకరించేందుకు సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలియ జేసారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీని త్వరగా తమ ప్రాంతానికి కానుకగా ఇవ్వాలని, ఈ విషయంలో రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ చొరవ చూపాలని భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

రాజ్యసభ సభ్యుడు డా.కె. లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రాజెక్టులు ఆధునికతను అందించడంలో ఈ సందర్భం చారిత్రాత్మకమని అన్నారు. దేశంలోని 554రైల్వేస్టేషన్లలో ఆధునిక సౌకర్యాలను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. ఎస్‌సీఆర్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ బేగంపేట రైల్వేస్టేషన్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని వివిధ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా పునాది వేయబడుతుందన్నారు. బేగంపేట స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద అభివృద్ధి చేయడానికి తీసుకున్నామన్నారు. స్టేషన్ ముఖద్వారం అభివృద్ధి చేయడంతోపాటు, వెయిటింగ్‌హాల్స్ మెరుగుపర్చడం తదితర పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో రైల్వేశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచనలతో పాటు వివిధ రంగాల్లో నిర్వహించిన పోటీలలో విజేతలైన బేగంపేట బ్రాహ్మణవాడీ సెయింట్ జోన్స్ హైస్కూలు విద్యార్థులతోపాటు ఇతర పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యుడు డా,కె.లక్ష్మణ్ చేతుల మీదుగా అవార్డులు, సర్టిఫికెట్లను అందజేసారు.

# ఎస్పీడిసిఎల్‌లో కొందరికే ఉచిత విద్యుత్!

## హైదరాబాద్‌లో 11 లక్షల కనెక్షన్లకే వర్తింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్లు లోపు వరకూ అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రకరకాల నిబంధనలు, ఆంక్షలు పెట్టి కొందరికే అమలు చేసేందుకు సిద్ధమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో కొందరికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందనుంది. ఇప్పటి వరకూ పరిశీలిన దరఖాస్తుల్లో 30 లక్షల మంది వినియోగదారుల వివరాలను ఉచిత విద్యుత్ అమలు కోసం సెంటర్ ఫర్ గుడ్ డవర్నెన్స్ (సీజీజీ)కి సమర్పించినట్లు తెలుస్తోంది. మార్చి నెలలో వీరికి మాత్రమే ఉచిత విద్యుత్ అమలు చేసి సున్నా బిల్లులు జారీ చేయనున్నారు. ఇందులో హైదరాబాద్‌కు సంబంధించి కేవలం 55శాతం మందికి మాత్రమే ఉచిత విద్యుత్ అమలు చేసే అవకాశం ఉందని ఎస్పీడీసీఎల్ అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రజాపాలనలో హైదరాబాద్ పరిధిలోని జీహెచ్‌ఎంసి, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 19.85 లక్షల మంది ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. రకరకాల ఆ ఈ లెక్కన హైదరాబాద్ పరిధిలో కేవలం 11 లక్షల మందికి మాత్రమే ఉచిత విద్యుత్ వర్తింప చేయనున్నట్లు సమాచారం.

# రెండు రోజుల్లో మెగా డిఎస్సీ నోటిఫికేషన్!

## 11వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ

### ఇకపై యేడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పోస్టుల కోసం మెగా డీఎస్సీ నిర్వహణకు రెండు రోజుల్లో నోటిఫికేషన్‌ను జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. మెగా డీఎస్సీ ద్వారా సుమారు 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడానికి గతంలో నోటిఫికేషన్‌ను జారీ చేసిన నేపథ్యంలో ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి.. కొత్త నోటిఫికేషన్‌ను ఇవ్వాలా? లేకపోతే అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేయాలా? అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే పాత నోటిఫికేషన్‌లో కొన్ని జిల్లాల్లో సబ్జెక్ట్ టీచర్ పోస్టుల ఖాళీలు లేకపోవడంతో.. ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ సబ్జెక్ట్ టీచర్ పోస్టులు ఉండేలాగా మెగా డీఎస్సీని జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. రెండు, మూడు రోజుల్లోనే మెగా డీఎస్సీ కోసం కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. గతంలో ఉన్న ఖాళీలతోపాటు పదవీ విరమణ, ప్రమోషన్ల ద్వారా పొందే ఖాళీలను కలిపి మొత్తంగా గతంలో డీఎస్సీ ప్రకటించి 5089 కంటే అదనంగా మరో 6వేల వరకు ఉంటాయని విద్యా శాఖ అధికారులు తేల్చారు. దీంతో అదనంగా ఉన్న 6వేల పోస్టులతో కలిపి సుమారు 11వేల ఉపాధ్యా యుల పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీని నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**జూన్‌లో టెట్ పరీక్ష..**

**ఇకపై యేడాదికి రెండుసార్లు టెట్**

డీఎస్సీతోపాటు టెట్‌ను నిర్వహించడానికి సర్కార్ సమాయత్తం అవుతోంది. టెట్‌కు సంబంధించిన నోటిఫికేషన్ కూడా వారం లోపుగా జారీ చేయడానికి విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. సాధారణ అభ్యర్థులతోపాటు ఇప్పటికే ఉపాధ్యాయులుగా ఉన్నవారు పదోన్నతుల కోసం కూడా టెట్ పరీక్ష అవసరం కాబట్టి.. టెట్ నోటిఫికేషన్‌ను కూడా జారీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఉపాధ్యా యులుగా ఉన్న వారు ఎస్‌ఎస్‌సీ పరీ క్షల నిర్వహణ.. అనంతరం నిర్వహించే మూల్యాం కనంకు కూడా వెళ్లాల్సి ఉన్నందున ఈ ప్రక్రియ ముగిసే సరికి ఏప్రిల్ చివరి వారం లేదా మే మొదటి వారం అయ్యే అవకాశం ఉన్నందున.. జూన్ నెలలో టెట్ పరీక్షను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.


తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా
పత్రిక ప్రకటన
తేది:26.02.2024
శ్రీయుత కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, టి యస్, హైదరాబాద్ గారి సర్క్యులర్ ఆర్ ఓ సి నెం. 397483/2021- మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో గల మాంసాహార దుకాణములు (చికెన్, మటన్,చేపలు) నుండి బయో వేస్ట్ సంగ్రహించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయుటకు గాను ఆసక్తి వ్యక్తీకరణకు కొటేషన్లు కోరబడుతున్నవి. కావున మీ కొటేషన్లు సీల్డ్ కవర్‌లో పురపాలక సంఘం మేడ్చల్ కార్యాలయములో రూ. 5,000/-లు డిడి తో సహా తేది:.06.03.2024 లోపు అందజేయగలరు.
సం/-. మునిసిపల్ కమిషనర్, పురపాలక సంఘం మేడ్చల్.
DIPR.No.-10910-PP/CL/Advt/1/2023-24 తేది:26.02.2024


# ఇంటర్ పరీక్షలకు 1,521 కేంద్రాలు ఏర్పాటు

## హాజరుకానున్న 9,80,978 మంది విద్యార్థులు.. 880 ప్రైవేటు కాలేజీలు.. 641 ప్రభుత్వ కాలేజీల్లో కేంద్రాలు: బోర్డు కార్యదర్శి శృతి ఓజా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కోసం 1521 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,80,978 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. 880 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో.. 641 ప్రభుత్వ విద్యా సంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా సీవోఈ జయప్రద బాయి, జాయింట్ సెక్రటరీ(పరీక్షలు) శ్రీనివాస్‌తో కలిసి సోమవారం బోర్డు కార్యాలయంలో మీడియాకు తెలిపారు. ఈ నెల 28న మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. 29న ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదలు కానున్నాయి. మార్చి 19 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు శృతి ఓజా తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు కొనసాగుతాయన్నారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తికి గురికాకుండా రాయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు కార్యాలయంలో స్టేట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి.. ఇందుకోసం ఫోన్ నంబర్ 040-24655027ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇంటర్ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు విద్యార్థులకు సూచనలు చేయడానికి టెలీ మానస్ పేరుతో వైద్య, ఆరోగ్య శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 14416 లేదా 1800-914416ను ఏర్పాటు చేసినట్టు బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. ఇప్పటి వరకు 475 కాల్స్ వచ్చినట్టు తెలిపారు. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 9,80,978 మంది హాజరుకానున్నారని చెప్పారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని.. అయితే విద్యార్థులను ఉదయం 8 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని.. 8.45 నుంచి 9 గంటల వరకు ఓఎంఆర్ షీట్ భర్తీ చేసుకోవాలని సూచించారు. 9 గంటల తరువాత ఎవ్వరని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షల కోసం 1521 కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 641 ప్రభుత్వ, గురుకుల జూనియర్ కాలేజీలుండగా.. 880 ప్రైవేటు కాలేజీలున్నాయి. 1521 మంది సీఎస్, డీవోలను నియమించారు. 27,500 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 200 మంది సిట్టింగ్‌న స్క్వాడ్స్‌ను నియమించారు. పరీక్షలకు 9,80,978 మంది హాజరవుతుండగా.. వారిలో 4,78,718 మంది మొదటి సంవత్స రం విద్యార్థులు.. 5,02,260 మంది ద్వితీయ సంవత్స రం విద్యార్థులున్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు కావడంలేదు?

## మోడీ, రాహుల్.. ఎవరు ప్రధాని కావాలో ప్రజలు ఆలోచించాలి

## హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.698కోట్ల 85లక్షలు ఖర్చు చేశాం

## ప్రజాహితయాత్రలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



ప్రజాహిత యాత్రలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్

**కోహెడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అరు గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజ య్‌కుమార్ ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంతోపాటు తీగలకుంటపల్లి, గొట్ల్లమిట్ట, నారాయణపూర్, విజయనగర్‌కాలనీ గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ప్రజాహిత యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పేరుతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప వారు చేసింది శూన్యమ న్నా రు. అయోధ్యలో రామమందిరం కట్టడం తప్పా.. జైశ్రీరాం అనడం తప్పా.. కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేయాలన్నారు. మోడీని ప్రధాని చేయకపోతే రామమందిరం బాబ్రీ మసీదుగా మారే ప్రమాదం ఉండేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీమంత్రి కెటిఆర్‌కు కండ కావరం ఎక్కువైందని.. 24 గంటలు నన్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.

ప్రజలకు ఏంచేశారో చెప్పుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నాయకులు అన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కోసం నేనేం చేశానో చెప్పడానికే యాత్ర చేస్తు న్నానని తెలిపారు. కరీంనగర్ నుంచి వరంగల్, కరీంనగర్ నుంచి జగిత్యాల వరకు రోడ్డు విస్తరణకు నిధులు తెచ్చిందెవరో చెప్పాలన్నారు. శాతవాహన యూనివర్సిటీకి 12 బి. ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హోదా తెచ్చామన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎంపిగా పనిచేసిన పొన్నం ప్రభాకర్ ప్రజలకు ఏంచేశారో సమా ధానమి వ్వాలన్నారు. పిఎం సడక్ యోజన కింద గుండారెడ్డిపల్లి నుంచి ముత్తన్నపల్లి వరకు రూ. 3 కోట్ల 74 లక్షలతో బిటి రోడ్డు వేసినట్లు తెలిపారు. గుండారెడ్డిపల్లి నుంచి బస్వాపూర్ వరకు రోడ్డు కోసం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేశానని తెలిపారు. గ్రామీణ సడక్ యోజన కింద రూ. 7 కోట్లకుపైగా నిధులు తీసుక రావడం జరిగిందన్నారు. సిద్దిపేట నుంచి ఎల్కతుర్తి వరకు జాతీయ రహదారి నిర్మాణం రూ.578 కోట్లతో నిర్మించడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.698 కోట్ల 85 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు.

కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ.109కోట్ల 36 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింద న్నారు. కెసిఆర్‌ను గద్దెదించే దాక పోరాడింది బిజెపియేనని తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి నిధులిస్తే ప్రజలకివ్వకుండా దారిమళ్లించిన నీచులు బిఆర్‌ఎస్ నాయకులన్నారు. మోడీ ప్రధాని కావాలా.. రాహుల్ ప్రధాని కావాలా ప్రజలు అలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, దూది శ్రీకాంత్‌రెడ్డి, ఖమ్మం వెంకటేశం, ఖమ్మం స్వరూప, బండ జగన్, పేరియాల సాగర్‌రావు, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ సుమన్ తదితరులు పాల్గొన్నారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS CELL, Headquarters Telangana & Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 02 | Nellore, Kadapa |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 02 | Guntur, Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 10 | Anantapur, Chittoor (02), Giddalur, Kadapa, Mahbubnagar, Nellore, Secunderabad-I (02), Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 06 | Giddalur, Guntur, Kadapa, Mahbubnagar, Secunderabad-I, Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 10 | Anantapur, Chittoor, , Eluru, Golconda, Kadapa, Mahabubnagar, Secunderabad-I (02) Secunderabad-II, Vijayawada |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Karimnagar, Kurnool, Mahbubnagar, Secunderabad-I, Guntur |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 10 | Chittoor, Eluru, Giddalur, Kurnool, Khammam, Mahbub nagar, Nellore , Secunderabad-1, Secunderabad-II, Kadapa |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 02 | Giddalur, Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 08 | Eluru, Guntur (02), Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-I, Vijayawada |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 02 | Guntur, Golconda |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 04 | Eluru, Golconda, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 01 | Golconda |
| Female Attendant | Literate | 16,800/- | 11 | Eluru, Golconda, Giddalur, Guntur, Kurnool, Khammam, Karimnagar, Mahbubnagar, Nellore, Secunderabad-I & Secunderabad-II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Chittoor, Giddalur, Kadapa, Khammam, Secunderabad-I, Vijayawada |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Golconda, Kurnool, Nellore, Secunderabad-I, Secunderabad-II, Vijayawada, Khammam |
| Safaiwala | Literate | 16,800/- | 04 | Chittoor, Guntur, Kurnool, Nellore |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen.

**(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **14 Mar 2024 (1800hours).** Any application received after **14 Mar 2024** will not be accepted. **Online applications will not be accepted.**

**(4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. 5. Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

Note : Candidates Not Submitting Complete / Incorrect Document Will Not Be Called For Interview

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కు పాదం మోపుతామని పాలకులు పదే పదే మాటలు చెప్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారే మోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధరమరో నగరంలో ఉండడం లేదు. ఇలా ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటినుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈవిషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైన ధర లకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపు ప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిటశాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచేత తిరస్క రించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపిక పైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాలనుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందుకే ధరలెప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో? ఎందుకు అలా జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈసారి వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండింది. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో రూ.70ల వరకు చేరుకున్నది. పద్నాలుగు శాతంనుంచి పద్దెనిమిది శాతంవరకు పెరిగినట్లు అధికారవర్గాలేఅంగీకరిస్తున్నాయి. భారత్ 2018-22మధ్య ప్రపంచంలోనే అతిపెద్దబియ్యం ఎగుమతిదారుగా గుర్తింపు పొందింది. వాతావరణ పరిస్థితులు, దిగుబడులు, దేశంలో ధరలనియంత్రణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని బాస్మతీయేతర, నూకల బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధంవిధించింది. సరఫరాలు తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగాబియ్యం ధరలు ఏడుశాతం మేరకు ఎగబాకాయి. అంతర్జాతీయ ధాన్యమండలి లెక్కలప్రకారం థాయిలాండ్లో 33శాతం, వియత్నాంలో 44శాతం పెరిగాయి. భారత్ నిషేధం విధించడంవల్ల ప్రపంచ మార్కెట్లోబియ్యం సరఫరాలో దాదాపు కోటిన్నర మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడింది. ఆయా దేశాల్లో బియ్యం ధర పెరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ సమృద్ధిగా పంటలదిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతు బట్టడం లేదు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలు జనజీవ నాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. సమస్య లను ఇలానే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.



సిసిరో

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### మంత్రి పదవులు బిసిలకు కేటాయించాలి

తెలంగాణరాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పటినుండి ఇప్పటి వరకు కీలకమైన పదవులు బిసిలకు కేటాయించలేరు. ఏ పార్టీ అధికారంలోకివచ్చినా బిసిలకు తగినన్యాయం చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కువజనాభా కలిగిన సామాజికవర్గం బిసి సామాజికవర్గం కానీ 2014 నుండి ఇప్పటివరకు కీలకమైన పదవిలో బిసిలు లేరు. ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇప్పటివరకు రాలేదు. కాబట్టి ఇంకో ఉప ముఖ్యమంత్రి పదవిని ఏర్పాటు చేసి బిసిలకు ఇవ్వాలి. కీలకమైన హోంశాఖని కూడా బిసిలకు కేటాయించాలి. అధికారమిచ్చే సామాజిక వర్గంబిసి కానీ పదవికి మాత్రం అర్హత లేకుండాపోయింది. రాబోయే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా ఒక ఉప ముఖ్యమంత్రి పదవి, హోంశాఖ పదవులుబిసిలకే కేటాయించాలి. అతిపెద్దసామాజిక వర్గం, బిసి సామాజిక వర్గం కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గ విస్తరణ చేసి బిసి సామాజిక వర్గానికి న్యాయం చేయాలి. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి బిసిలను ఓటర్లుగానే చూస్తున్నారు. కానీ అధికారం ఇవ్వడం లేదు.

-ముచ్కుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

### అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి. అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉచిత పథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-వి.వివేక్, విశాఖపట్నం

### ఆధార్ అవస్థలు తీర్చాలి

తెలంగాణలో ఏ ఆధార్ సెంటర్లో చూసినా కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. అరగంట సమయం కూడా పట్టని పనికి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రతి పనికి ఆధార్అవసరం కావడంతో నిత్యం సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఆన్లైన్లో సొంతంగా చేసుకునే అవగాహన కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### జీవోలు సవరించాలి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా పరిపాలనపై అభిప్రాయాలు ప్రజలకు ఉంటాయి. పాదయాత్రతో ప్రజలకు చేరవై ఒక అవకాశం పేరుతో, అత్యధిక మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన జగన్మోహన్ చాలా కాలంగా ఎవరితోనూ మాట్లాడడం లేదు. వారి కిందిస్థాయి వ్యక్తులు మాత్రమే మాట్లాడుతూ ఉన్నారు. బొత్స సత్యనారాయణ మాటలు ఎవరికీఅర్థంకాదు. సజ్జల రామకృష్ణా రెడ్డి ఉద్యోగులకు, జగన్మోహన్ రెడ్డికి పెద్ద అగాధాన్ని సృష్టించేవారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఉద్యోగులకు కొన్ని వరాలు ఇవ్వండి. వారి కోరికలు గొంతెమ్మ కోరికలు కానే కాదని మరువకండి, పిఆర్సీ బకాయిలుఇవ్వండి. ఇంటి అద్దె ఎవరైనా పెంచుతారు కానీ తగ్గించరు. హెచ్ఆర్ఏ తగ్గించడం, ప్రకటించిన ఐఆర్ కంటే తక్కువగా పిఆర్సీ ప్రకటించడం పిఆర్సీ నివేదికనే బయట పెట్టకపోవడం. చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. చాలా బాధాకరంగా కూడా ఉంది.

-వీరగంట భాస్కర్రావు, బొబ్బిలి

### అఖిల భారత విద్యాహక్కు

అఖిల భారత విద్యాహక్కు వేదిక విజయం సాధించింది. ఎలాగా అంటారా పోయినా ప్రభుత్వం కేజీ టూ పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్ అని అన్నా ఇప్పటి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అన్న మన ఊరు మన బడి అన్న ఇవన్నీ అఖిల భారత విద్యాహక్కు వేదిక పోరాట ఫలితమే. దాని పునాదులు తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉన్నాయి. మరి ఎంత బలంగా అంటే అసలు అఖిల భారత విద్యాహక్కు వేదిక ఏర్పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం సాక్షిగా ఫామ్ అయ్యేంత తెలంగాణలోను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోను సంఘాలు విస్తృతస్థాయి పోరాటాల ఫలితంగా చాలా పాలిసీలు మార్చుకోవలసి వస్తుంది. ఇవ్వాలా స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ప్రతి తండాకు ప్రతి గూడెంకి ప్రభుత్వ నినాదంగా మారింది.

–అవినాష్ భారత్, జనగామ

### గురుకుల గురువుల పిల్లలకు ఉచిత విద్య

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గురుకులాలో ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగింది. వారి పిల్లలు గురుకులలో చదువుకోవడానికి ప్రతి ఉద్యోగికి వారికుటుంబం నుండి ఒకరికి ఉచిత విద్యాసౌకర్యం గురుకులాలలో కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రైతు సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలి

**రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఇప్పటికి దరిదాపు 58 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారంటే భారతదేశంలో వ్యవసాయ రంగమే జీవనాధార రంగంగా కొనసాగుతుందని చెప్పాలి. దశాబ్దాలుగా వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. కానీ దేశంలో 142 కోట్ల జనాభాకి ఆహారం అందిస్తున్న వ్యవసాయ రంగానికి రైతుకిమాత్రం ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలువలేకపోయాయి. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయడానికి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ముందుకు రానినేపథ్యంలో రైతులు తమ సమస్యల పరిష్కారంకోసం ఉద్యమబాట పట్టారు. రైతునుభూమి నుండి దూరం చూసే చట్టాలు, భూమిపై హక్కు కోల్పోయే చట్టాలు, వ్యవసాయం కార్పొరేటీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా తమసమస్యల పరిష్కారంకోసంరైతులు 2020 లో ఉద్యమ బాటపట్టారు. ఆ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మరోకసారి రైతాంగం ఉద్యమబాట పట్టారు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడుసాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. దరిదాపు 16 నెలలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 32 రైతు సంఘాలు మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారు. ఆ ఉద్యమంలో దరిదాపు 750మందికిపైగా రైతులు మరణించినా సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనకకు తీసుకునే వరకు మొక్కవోని దీక్షతో రైతులు ఉద్యమించి విజయం సాధించారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం సాగుచట్టాలను వెనకకు తీసుకోవటమే కాదు సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ కూడా చెప్పారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని చెబుతూ కనీస మద్దతు ధరలకి (ఎంఎస్పి)చట్టబద్ధత కల్పించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి అధికారులు రైతులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేస్తామనే హామీ ఇచ్చారు. 2021లో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మరోసారి రైతులు ఉద్యమ బాటపట్టారు. రైతు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సర్వన్ సింగ్ పందేర్ జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర) కిసాన్ మజ్దూర్ మోర్చాలు ప్రభుత్వం ముందు పది డిమాండ్లను పెడుతూ ఢిల్లీ చలో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఢిల్లీలోకి ప్రవేశించడానికి వేలాది మంది రైతులు పంజాబ్ హర్యానా సరిహద్దులైన శంభుఖనోరి వద్ద మొహరించి తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్నారు. ఎంఎస్పికి చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, 2020 విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, రైతుకి రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, 2021 ఉద్యమ సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరసనలలో మరణించిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని, లాఖీంపూర్ ఖేరి ఘటన బాధితులకు న్యాయం చేయాలని, భారత్ డబ్ల్యూటిఒ నుండి వైదొలగాలని, వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచి దేశీయ రైతులను కాపాడాలని, సంవత్సరానికి ఉపాధి హామీ పనులను 200 రోజులు కల్పిస్తూ రోజుకి 700రూపాయల వేతనం చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్లను రైతు ఉద్యమ నేతలు ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల డిమాండ్లపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా పియూష్ గోయల్ నిత్యానంద రాయ్ మంత్రుల



బృందానికి రైతు సంఘాలకు మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినా ఒక అంగీకారానికి రాలేకపోయినారు. ఎంఎస్పి విషయంలో ఐదుసంవత్సరాలపాటు ప్రభుత్వఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకి పంటలు కొనుగోలు చేస్తామని పంటల వైవిధ్యం, వ్యవసాయ వ్యర్థాలు లాంటి అంశాలపై ప్రభుత్వ ప్రతిపాదనలు అంగీకారయోగ్యంగా లేవని రైతు సంఘాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. రైతు సంఘాలు ప్రభుత్వం ముందు ఉంచినా అనేక డిమాండ్లు సహేతుకమైనవి నిర్మాణాత్మకమైనవి, కనీస మద్దతుధరలు, రైతు రుణమాఫీ, కేసుల ఎత్తివేత, ఉద్యమ సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు లాంటి డిమాండులు అసాధ్యమేమీకాదు. రైతుల ప్రధాన డిమాండ్ అయిన 23 పంటలకు ఇస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం వలన ఇరవైఒక్క వేల కోట్ల రూపాయల ఆర్థికభారం పడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించే విషయాన్ని ఆర్థికభారం కోణం నుండి కాకుండా రైతులకు రక్షణ కల్పించేకోణంలో చూడాలి. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలమాఫీ చేసిన విధంగానే దేశవ్యాప్తంగా ఉన్న రైతురుణాలను మాఫీ చేయడంతోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సహాయాన్ని ఆరువేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచడం ద్వారా రైతులకు కొంత మేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు అవుతుంది. ఎం.ఎస్.పి.కి చట్టబద్ధత కల్పించిన తర్వాతపంటల వైవిధ్యం విషయంలో ప్రభుత్వం రైతులను ఒప్పించాలి. పప్పుధాన్యాలు, నూనెగింజలు మొక్కజొన్న పత్తిలాంటి పంటలు పండించడం వలన రైతుల ఆదాయం పెరగటమేకాదు. దేశంఈ ఉత్పత్తుల దిగుమతులపై కూడా ఆధారపడటం తగ్గిపోతుంది. కాబట్టి ఈ పంటలు పండించే విధంగా ప్రభుత్వమే రైతులను ప్రోత్సహించాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ డబ్ల్యూటిఒ నుండి బయటకు రావాలి. దిగుమతి సుంకాలను పెంచాలి. విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలిలాంటి డిమాండ్ల విషయంలో రైతులు కూడా ఒక మెట్టు దిగాలి. ఈ హామీల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. వివిధసందర్భాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం, కానీ మేము కొత్తగా ప్రభుత్వం ముందు ఏ డిమాండ్లు పెట్టడం లేదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. రైతు సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. రైతు సంఘాలు కూడా దేశవిస్తృత ప్రయోజనాల దృష్ట్యా పట్టువిడుపులతో వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరొకసారి ప్రారంభమైన రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. ప్రభుత్వం ఒకవైపు రైతు సంఘాలతో చర్చిస్తూనే మరొకవైపు రైతులను ఢిల్లీలోకి ప్రవేశించకుండా శంభుకనోరీ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిలువరిస్తున్నాయి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి రైతులు కూడా ట్రాక్టర్లు బుల్డోజర్లు, ఐరన్ షీల్డ్‌లు మాస్కులు పతంగులు రక్షణ కవచాలుగా ఉపయోగిస్తున్నారు. రైతు ఉద్యమంలోకి సంఘ విద్రోహశక్తులు ప్రవేశించాయని పార్టీలు రైతుఉద్యమాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎగదోస్తున్నాయని ప్రభుత్వం భావించకుండా రైతు సహజ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రైతు ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చకముందే పరిష్కార మార్గాలను వెతకాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఆందోళనలో ఇప్పటికే ఒక యువ రైతు మరణించారు. వందలాది మంది రైతులు గాయపడ్డారు. అయినా రైతులు తమ డిమాండ్ల సాధనకు ముందుకే కదులుతున్నారు. ఆరు నెలలైనా ఉద్యమాన్ని కొనసాగించే విధంగా రైతులు సిద్ధపడి వచ్చినట్లుగా కనపడుతుంది. కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. సమగ్రమైన వ్యవసాయ విధానం రూపొందించి ప్రభుత్వం హామీ ఇచ్చినమేరకు రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే చర్యలుచేపట్టాలి. రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. ●

# చేనేత రంగాన్ని అభివృద్ధిపరచాలి


జి. యోగేశ్వరరావు

వ్యవసాయం తర్వాత ఔళి, చేనేతరంగాలు ఆర్థిక వ్యవస్థలో రెండో అతిపెద్ద రంగాలుగా నిలిచాయి. అధిక సంఖ్యలో ప్రజలకు ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. చేనేతకార్మికులు, అనుబంధ ఉద్యోగ సంఘాల్లో 70శాతం మంది మహిళలే ఉన్నారు. మహిళా సాధికారితలో ఈ రంగం అతి ముఖ్యపాత్ర పోషిస్తోంది. అదేకాకుండా నాలుగో అఖిల భారత జనాభా గణన 2019-20 ప్రకారం సుమారు 31.45 లక్షల కుటుంబాలు చేనేత, సంబంధిత కార్యకలాపాల్లో జీవనోపాధి పొందుతున్నాయి. చాలా కాలంగా చేనేత, చేతి వృత్తుల పరిశ్రమలు, తమ శ్రమను అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయి. చేనేత రంగానికి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక స్థానంఉంది. ఈరంగానికి చెందిన కార్మికులను గౌరవించడమే కాకుండా వారి సంక్షేమానికి తగిన కార్యాచరణ అవలంబిస్తోంది. ఈ రంగంలో ప్రస్తుత సవాళ్లను కూడా త్వరితగతిన పరిష్కరించింది. మౌలిక సదుపాయాలను బలోపేతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న చేనేత అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమలో ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటిగా వర్ధిల్లుతోంది. సహకార శాఖలో 2,00,310 మంది చేనేత కార్మికులు, బయట సహకార శాఖలో 1,58,902 మంది ఉన్నారు. రాష్ట్రంలో సుమారు81వేల పవర్‌లూమ్‌లు సహకార, వెలుపల సహకార శాఖలో పనిచేస్తున్నాయి. కాటన్ 896, సిల్క్ 325, ఊలు 61తో కూడిన 1282 వీవర్స్‌కో ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. ఇవికాకుండా166 టైలర్‌సొసైటీలు, 193 పవర్లూమ్స్, ఇతర సొసైటీలు ఉన్నాయి. చేతనే ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ఒక ఉన్నత సహకార సంఘం'ఆప్కో' సమర్థవంతంగా పనిచేస్తోంది. దేశంలో చేనేతరంగాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ప్రయత్నం. ఈ నేపథ్యంలో కేంద్రం చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకాలతోపాటు నూలు సరఫరా పథకాన్ని కూడా అందిస్తోంది. ఈ పథకాల కింద ముడిపదార్థాలు, మగ్గాలు, ఉపకరణాల కొనుగోలు, దేశీయ సంస్థల పరిరక్షణ, అభివృద్ధిలో భాగంగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం మీద తీసుకుంటున్న శ్రద్ధతో సమానంగా చేనేత వస్త్ర, పరిశ్రమ మీదా తీసుకుంటోంది. కేంద్రం అందిస్తున్న అభివృద్ధి పథకాలకు రాష్ట్ర భ్రుత్వం తగిన సంక్షేమాన్ని, సహకారాన్ని అందించి చేనేత రంగాన్ని పరిరక్షిస్తోంది. ప్రభుత్వసంస్థలు ఎంతచేసినా ఇంతపెద్ద కుటీర పారిశ్రామిక రంగం సరైనస్థాయిలో ప్రజల తోడ్పాటు, కొనుగోళ్లు లేకపోతే సుస్థిరంగా నిలదొక్కుకోవడం అసాధ్యం. ప్రతి భారతీయుడు తానుకొనుగోలుచేసే వస్త్రాలలో కనీసం 15-20 శాతం చేనేతతయారీలు వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం నిరంతరం జీవించగలుగుతుంది. చేనేత మీద ఆధారపడిన లక్షలాది కుటుంబాలు మనుగడ సాధించగలుగుతాయి. గ్రామీణ జీవనోపాధిలో అత్యంత ముఖ్యమైనదిగా చేనేత మంచిస్థానంలో నిలిచింది. భారతీయ చేనేత రంగం తక్కువ మూలధనంతో నిర్వహించగలిగిన అంశం. అద్భుతమని అనుకునేదంతా కళాకారుల చేతుల్లోనే ఉంది. ●

# కార్పొరేట్ టాక్స్‌తో నిరుద్యోగానికి చెక్

మేకిరి దామోదర్

నూతన సాంకేతిక, నయా ఉదార విధానాలు నిరుద్యోగాన్ని పెంచాయి. ఉద్యోగ, ఉపాధులను ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి. సంపన్నుల సంపదపై పన్నుతోనే నిరుద్యోగ నిర్మూలనమార్గం. ఏ నిరుద్యోగి యాచకుడుకాదు? ఉద్యోగ, ఉపాధుల కల్పన ప్రభుత్వాల బాధ్యత. మనదేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నానాటికీ తీవ్రరూపం దాల్చడంతో నిరుద్యోగుల జీవితాల్లో, వారి కుటుంబాల్లో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీని మూలంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలు దేశానికి క్షేమం కాదు! విద్యావంతుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతున్నా ఉపాధి, ఉద్యోగాలు కల్పించబడనందువల్ల నిరుద్యోగుల రేటు పెరిగిపోతుంది. కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలవేళ నిరుద్యోగుల ఓట్లు దండుకోవడానికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీలవల విసిరి అధికార పీఠాన్ని అధిరోహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గత పదేళ్ల పాలనలో ఆ ప్రక్రియలను చిత్తశుద్ధితో చేపట్టకుండా కల్లబొల్లి మాటలతో, అనేక లోపభూయిష్ట విధానాలతో నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదేప్రథమం. కరోనా సమయంలో లాక్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధులు కోల్పోయారు. వారిలో అనేక మందికి నేటికీ సరైన అవకాశాలు లభించడంలేదు. 2023-24లో స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) 2019-20లో నమోదైన దానికంటే 18% అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నప్పటికీ, గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధిలేదని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' అనే సంస్థ తెలిపింది. నిరుద్యోగుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి మరో కారణం. నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వాల పెత్తనం తగ్గడం, పెట్టుబడిదారీ, ప్రైవేటీకరణ పెరగడంతో ఉద్యోగ కల్పనలో వృద్ధిసగానికి సగం తగ్గిపోయింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వందమంది చేసేపనిని 50 మందితోనే చేయిస్తున్నారు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే ప్రైవేటు, కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం వారికి ఉండదు. నయా ఉదార వాద విధానాలు అమల్లోకి తెచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేటీకరణకు పూనుకున్నాయి. లాభాల బాట నడిపే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడంలో మునిగిపోయాయి. ఈ నిరుద్యోగ సమస్య నిర్మూలించబడాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించిన




ప్పటికీ అందుకయ్యే ఖర్చుజిడిపి 3శాతం మించదు. ఉపాధి పెరిగితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా వస్తు ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల ఉద్యోగుల కల్పన పెరుగుతుంది. ప్రజలకు ఉపాధి కల్పించాలంటే పార్లమెంటులో చట్టాన్ని చేయవలసి ఉంటుంది. ఇందుకు పాలకులు సంసిద్ధపడతారా అనేది ప్రశ్న? ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండటం అతడు లేదా ఆమె తప్పు కాదు. ముమ్మాటికీ ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆవ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకు చేతకాదని నిర్ధారణ అవుతుంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి. సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి. అంటే ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగాఉండాలి. దానికి రాజ్యంగపరమైన గారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏ విధంగా అంటే ఉపాధి హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధిహక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో 3 శాతం కన్నా ఎక్కువ ఖర్చుకాదు. ఒక నిరుద్యోగికి కనీస వేతనం నెలకు 20 వేల చొప్పున చెల్లించాలనుకుంటే ప్రస్తుతం నిరుద్యోగ రేటు10% ఉంటుందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకు ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇదిమన జిడిపిలో 3.2 శాతం. దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటుకన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిహరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగాపెరిగింది కానీ ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో ఇస్తూ వస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంటుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకొని పట్టణాలకు వలసలు పోవడం మొదలుపెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది. ఇలాంటివేళ రాజకీయ పార్టీలుసైతం అయిష్టంగా ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెబుతూ ప్రతి ఒక్కరికి కనీసం ప్రాథమిక ఆదాయం కల్పించాలన్న ప్రతిపాదనను ఓట్లు దండుకోవడానికి ముందుకు తెస్తున్నాయి. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ప్రభుత్వం దాన్ని రద్దుచేసే అవకాశం ఉంటుంది. కనీస ఆదాయం అనేది ప్రభుత్వాలు దయతో ఇచ్చే బిక్షకాదు? నిజానికి ఏ నిరుద్యోగి యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలు కావాలి లేదా ఉపాధి కల్పించబడాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమవుతున్నప్పుడు ఈ దేశంలో ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపేహక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్లు పొందగలగాలి. ఉపాధిహక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలని, దానికోసం దేశంలోని సంపన్నులుగా ఉన్న ఒక్కశాతం సూపర్ రిచ్ మీద ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడం మానుకొని సంపదపన్నువిధిస్తే సరిపోతుంది. ఏది ఏమైనా ప్రభుత్వాలు ఆ యువతరానికి ఉద్యోగఉపాధిఅవకాశాలు కల్పించి 'యువశక్తి' నిర్వీర్యం కాకుండా చూడాలి. ●

# ఐఎన్‌ఎల్డీనేత హత్యలో స్థానిక నేతల హస్తం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఐఎన్‌ఎల్డీ నాయకుడు నాఫేసింగ్ రాథీ కాల్చి హత్యచేయడం వెనుక పాతకక్షలే ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఒక బిజెపి నేత ఆత్మహత్యకు కారకుడయ్యాడన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఇపుడు రాథీ కుటుంబం కూడా బిజెపి నాయకుని బంధువులే రాథీహత్యకు కుట్రపన్నారని ఆరోపిస్తున్నారు. గత ఏడాది జనవరిలో బహదూర్‌ఘర్ బిజెపి నాయకుడు జగదీష్‌రాథీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హర్యానా మాజీ మంత్రి మంగేరామ్ నాంబర్దార్ కుమారుడుగా జగదీష్‌కు మంచి పేరుంది. ఆయన విషం సేవించి చనిపోయే ముందు ఒక ఆడియోనోట్ కూడా విడుదల చేసాడని ఆడియోక్లిప్‌లో అనేకమందిని ప్రస్తావిస్తూ వారిలో రాథీపేరును కూడా చెప్పాడని తేలింది.

2019లో తమ షాపును వారు కబ్జాచేసారని, తమకుచెందిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకున్నారని రాథీ మరికొందరిపై కేసులు నమోదు చేసారు. అయితే కోర్టు వారికి ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. ఈకేసులో జగదీష్‌రాది కుమారుడు గౌరవ్, సోదరుడు సతీష్‌లపేర్లు కూడా ఉన్నాయి. బిజెపినేత నరేంద్రకౌశిక్ బహాదర్‌ఘర్ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ సరోజ్‌రాథీ ముగ్గురు బంధువులు కూడా నిందితుల్లో ఉన్నారు. హత్య, నేరపూరిత కుట్ర వంటి సెక్షన్లు నమోదుచేసారు. అలాగే ఆయుధచట్టంకూడా ప్రయోగించి వారిపై కేసు రిజిస్టరు చేసారు.

ఈసందర్భంగా రాథికుమారుడు జితేంద్ర మాట్లాడుతూ తమకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. తానుసైతం నిఘాలోనే ఉన్నాయని, జిమ్‌కు వెళ్లడం కూడా మానుకున్నానని, నాసోదరులు కూడా ఉన్నారని, అనేకసార్లు తన తండ్రిపై హత్యాయత్నంచేస్తే రక్షించుకున్నామని అయితే హంతకులకు ఛాన్స్ వచ్చి బుల్లెట్లతో కాల్చిచంపారని ఆవేశంగా చెప్పాడు. తనకు సెక్యూరిటీని పెంచాలని రాథీ ఎస్‌పి, ముఖ్యమంత్రి ఖట్టర్‌నుకూడా కలిసారని, లిఖితపూర్వక దరఖాస్తులు డిజిపి, సిఐడి, ప్రిన్సిపల్ సెక్రటరీ, హోం మంత్రిత్వశాఖకు పంపించారని అయితే వారు తిరస్కరిస్తూ వచ్చారన్నారు.

తండ్రి హత్యలో స్థానిక బిజెపి నాయకుల హస్తం కూడా ఉందని, అంతేకాకుండా వారు అధునాతన ఆయుధాలు వాడారని ఇందుకుగాను హంతకులకు నిధులు అందాయన్నారు. బహదూర్ ఘర్‌లోని ఆయన ఇంటికి ఎస్‌యువిలో వస్తుండగా రైల్వే క్రాసింగ్ వద్ద ఆగిన సమయం చూసుకుని హంతకులు మరోకారులో వచ్చి బుల్లెట్లవర్షంకురిపించారు. దీనితో రాథీతోపాటు ఆయన అనుచరుడు ఒకరు చనిపోగా మిగిలిన అందరూ తీవ్ర గాయాలపాలయ్యారు.



### ప్రముఖ గజల్ గాయకుడు
## పంకజ్ ఉదాస్ కన్నుమూత

**ముంబై, ఫిబ్రవరి 26:** బాలీవుడ్‌లో గజల్, ప్లే బ్యాక్ సింగర్‌గా విశిష్ట గుర్తింపు తెచ్చుకున్న పంకజ్ ఉదాస్ సోమవారం కన్ను మూశారు. 72 ఏళ్ల వయసున్న ఆయన చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు ఒక నోట్‌ను విడుదల చేశారు. పంకజ్ ఉదాస్ కూతురు నయాబ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పద్మశ్రీ పంకజ్ ఉదాస్ ఫిబ్రవరి 26న కన్ను మూశారు. చాలా భారమైన హృదయంతో ఈ విషయాన్ని మీకు తెలియజేస్తున్నాం. ఇట్లు ఉదాస్ ఫ్యామిలీ' అని ప్రకటనలో పేర్కొన్నారు. కాగా పంకజ్ ఉదాస్ తన గాత్రంతో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. బాగా పాపులారిటీ సంపాదించిన పాటల్లో 'చిట్టి అయిహై', 'చండీ జైసా రంగ్ తేరా', 'తోడి తోడి పియా కరో','ఎక్ త రఫ్ ఉస్కా ఘర్', 'ఆజ్ జింకే కరీబ్ హోతే హై' వంటి సాంగ్స్ ఉన్నాయి. పంకజ్ ఉదాస్ మరణవార్త విని అభిమానులు, పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ ప్లేబ్లాక్ సింగర్ సోనూ నిగమ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంతాపం తెలియ జేశారు. 'నా బాల్యంలో అత్యంత ముఖ్యమైన భాగం ఈ రోజు కోల్పోయాను. పంకజ్ ఉదాస్ గారిని కోల్పోతున్నాను. మీరు లేరని తెలిసి నా హృదయం విలపిస్తోంది. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

# తొలి వేద గడియారం సిద్ధం

## త్వరలో అందుబాటులోకి..



**భోపాల్,ఫిబ్రవరి 26:** ప్రపంచంలోనే మొట్ట మొదటి వేద గడియారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో రూపొందింది. దీనిని మార్చ్ ఒకటిన ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ సంయుక్తంగా కాళిదాస్ అకాడమీలో ప్రారంభించనున్నారు. వేద గడియారానికి సంబంధించిన ఇన్‌స్టలేషన్, టెస్టింగ్ వర్క్ పూర్తయింది. భారత ప్రామాణిక సమయాన్ని ఈ వేద గడియారంలో చూడవచ్చు. ఈ గడియారంలో ఒక గంట 48 నిమిషాలు.. ఈ గడియారం వేద సమయంతోపాటు వివిధ ముహూర్తాలను కూడా చూపిస్తుంది. ఉజ్జయినిలో క్రేన్ సాయంతో దాదాపు 80 అడుగుల ఎత్తులో వాచ్ టవర్‌పై దీనిని అమర్చారు. దీనిని ప్రధాన నరేంద్ర మోడీ మార్చి ఒకటిన ప్రారంభించనున్నారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డిజిటల్ వాచ్ కానుంది. ఇది భారతీయ ప్రామాణిక సమయం, గ్రీన్‌విచ్ మీన్‌టైమ్ మాత్రమే కాకుండా పంచాగంతో పాటు ముహుర్తాల గురించిన సమాచారాన్ని అందిస్తుంది. సూర్యోదయం, సూర్యాస్తమయాలే కాకుండా సూర్య, చంద్ర గ్రహణాల గురించి కూడా తెలియజేస్తుంది. కాగా వేద క్లాక్ రీడింగ్ కోసం మొబైల్ యాప్ రూపొందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని స్మార్ట్‌ఫోన్ కంప్యూట్, టెలివిజన్ తదితర పరికరాలను వినియోగించే అవకాశం త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ వేద గడియారాన్ని వ్యవస్థాపించేందుకు ఉజ్జయినిలోని జివాజీ అబ్జర్వేటరీ సమీపంలో 85 అడుగుల ఎత్తైన టవర్‌ను నిర్మించారు.

# గాజా, వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రం

## పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా



**జెరూసలేం, ఫిబ్రవరి 26:** పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతోపాటు వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రతరమవుతోన్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌కు రాజీనామా లేఖ అందజేశారు. 'గాజా స్ట్రిప్‌పై దురాక్రమణకు సంబంధించి చోటుచేసుకుంటున్నపరిణామాలు, వెస్ట్‌బ్యాంక్, జెరూసలేంలలో హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీనామాను అధ్యక్షుడికి అందజేశాను' అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరు ముగిసినతర్వాత .. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీని యన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ చైర్మన్‌గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది.

యుద్ధం ముగిసిన తర్వాత గాజా ప్రాంతాన్ని పాలించే రాజకీయ వ్యవస్థ నిర్మాణంపై ఇప్పటికే ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందుకోసం పాలస్తీనా అథారిటీని పునర్వ్యవస్థీకరించాలని అమెరికా భావిస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై పాలస్తీనా అధ్యక్షుడిపై అగ్రరాజ్యం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందనే వాదన ఉంది. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలంటే అనేక అడ్డంకులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రధాని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయండి



## కలకత్తా హైకోర్టు ఆదేశాలు

**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళాపై గూండాలు లైంగికవేధింపులు పాల్పడ్డారని, వారి భూములను ఆక్రమించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో కలకత్తా హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయకూడదని తాము ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అతడిని అరెస్టు చేసి తీరాల్సిందేనని పోలీసులను ఆదేశించింది. సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో పోలీసులు చేతులను కోర్టు కట్టేసింది. అందుకే షాజహాన్‌ను అరెస్టు చేయలేకపోతున్నాం అని అన్నారు. సోమవారం ఈకేసు కలకత్తా హైకోర్టులో విచారణకు రాగా అభిషేక్ వ్యాఖ్యలను అమికస్ క్యూరీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అరెస్టు నిలుపుదలచేశారా? లేదా అన్నదానిపై స్పష్టతనివ్వాలని కోరారు.

దీనికి ధర్మాసనం స్పందిస్తూ మేం అరెస్టుపై ఎలాంటి స్టే విధించ లేదు. ఎఫ్ఐఆర్ నమోదైంది. అతడు నిందితుడిగా ఉన్నాడు. అలాంటప్పుడు అతడిని అరెస్టు చేయాల్సిందే అని స్పష్టం చేసింది. సందేశ్‌ఖాలీ వ్యవహారాన్ని హైకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షాజహాన్ షేక్, ఇడి, సిబిఐ, రాష్ట్ర హోం సెక్రటరీని పార్టీలుగా ఇంప్లీడ్ చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీనిపై పబ్లిక్ నోటీస్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అతడిపై న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు ఆ నోటీసుల్లో పేర్కొనాలంది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

# భారత్‌లో పేదరికం 5 శాతమే: నీతిఆయోగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్‌లో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. 2022,23 మధ్య కాలంలో చేపట్టిన గృహ వినియోగ వ్యయ సర్వేను ఉటంకిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆదాయం పెరిగిందని నీతి ఆయోగ్ చేపట్టిన సర్వే తెలిపింది. 2011,12 నుంచి పోల్చి చూస్తే పట్టణాల్లో నెలవారీ సగటుఖర్చు 33.5శాతం పెరిగి రూ.3,510గా ఉందని, గ్రామాల్లో నెలవారీ ఖర్చు 40.42 శాతం పెరిగి రూ.2,008గా ఉందని స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆహారం కోసం తమ ఆదాయంలో 50 శాతం కంటే తక్కువ ఖర్చు చేస్తున్నట్లు సర్వే తెలిపింది. 2004,05లో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చేసే ఖర్చుల్లో 91 శాతం వ్యత్యాసం ఉండేదని, ఇప్పుడది 71 శాతానికి తగ్గిపోయిందని నివేదిక వెల్లడించింది. ఇది అసమానతల తగ్గింపును సూచిస్తుందని సర్వే పేర్కొంది. ప్రజల్లో ప్రాసెస్డ్ ఫుడ్, పానీయాలు, పండ్లు, పాల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇది సమతుల్య ఆహార వినియోగానికి సూచన అని సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య వంటి ప్రయోజనాలను సర్వేలో చేర్చలేదని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

### ఇడి విచారణకు కేజ్రీవాల్
## మరోసారి డుమ్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) వి చారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి డుమ్మా కొట్టారు. కేజ్రీవాల్ ఈడీ విచారణకు గైర్హాజర్ అవడం ఇది వరుసగా ఏడవసారి కావడం గమనార్హం. కాగా కేజ్రీవాల్ గైర్హాజరీపై ఆప్ నేతలు తమదైన శైలిలో ఘాటుగా స్పందించారు. ఈడీ పదే పదే తమ నేతకు సమన్లు జారీచేసే బదులు ఈ విషయమై సుప్రీం కోర్టులో జరుగుతున్న విచారణ గురించి తెలుసుకోవడం మంచిదని, దీనిపై న్యాయస్థానం నుంచి తుది నిర్ణయం వెలువడే వరకు వేచి చూడడం సరైనదని చెప్పారు. వచ్చే మార్చి నెల 16వ తేదీన సుప్రీం కోర్టులో దీ నిపై విచారణ జరగనున్నందున అప్పటి వరకు ఇడి ఎలాంటి సమన్లు జారీ చేయక పోవడం మంచిదని వారు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ రెండవ తేదీన మొదటి సారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, ఈ ఏడాది జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన నాలుగవసారి, దీని తరువాత జనవరి 31వ తేదీన ఐదవసారి, ఫిబ్రవరి 14వ తేదీన ఐదవసారి, ఫిబ్రవ రి 22వ తేదీన ఏడవసారి ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు తాఖీదులు జారీ చేయడం తెలిసిందే. అయితే ఏ విచారణకు ఆయన హాజరు కాలేదు. ఈడీ తనకు నోటీసులు జారీ చేయడం అక్రమమని ఆయన కొట్టివేశారు.

## బుర్కినాఫాసోలో చర్చిపై ఉగ్రవాదుల దాడి

### 15 మంది మృత్యువాత

**ఊగడౌగౌ (బుర్కినాఫాసో), ఫిబ్రవరి 26:** పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఓ కేథలిక్ చర్చిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రార్థనలకోసం చర్చికి వచ్చారు. ఆ సమయంలో చర్చిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# వాయనాడులో సిపిఐ రాజా సతీమణి అన్నీరాజా పోటీ



**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** భారత కమ్యూనిస్టుపార్టీ ఈసారి సార్వత్రిక ఎన్ని కల్లో కేరళలోని వాయనాడు లోక్‌సభ స్థానంనుంచి సిపిఐ అభ్యర్థిగా అన్నీ రాజాను పోటీకి దించుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం ఈమేరకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. తిరువనంతపురంలో పార్టీ కార్య నిర్వా హక కమిటీ సమావేశం పూర్తయిన తర్వాత వివరాలను వెల్లడించారు. కేరళ లోని ఎల్డీఎఫ్‌లో సిపిఐ సిపిఎం మిత్రపక్షంగా కొనసాగుతున్న సంగతి తెలి సిందే. మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లో సిపిఐ నాలుగుస్థానాల్లో పోటీచేస్తోంది. తిరువనంతపురం పరంగా కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ 2009 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిపిఐ సీనియర్ పార్టీ నాయకుడు పన్నియన్ రవీంద్రన్‌ను ఈస్థానంలో పోటీకి దించుతోంది. ఇక త్రిస్సూరులో బిజెపి సెలబ్రిటీ నేత సురేష్‌గోపి పోటీచేస్తారని తెలుస్తోంది. ఈస్థానంలో సిపిఐ అభ్య ర్థిగా మాజీమంత్రి విఎస్ సునీల్‌కుమార్ పోటీచేస్తారు. నాలుగో నియోజకవర్గం మావెలిక్కరలో సిపిఐ అభ్యర్థిగా సిఎ అరుణ్ కుమార్ పోటీలో ఉంటారని రాష్ట్ర కార్యదర్శి వెల్లడించారు. కన్నూరులోని ఇరిట్టి నివాసి అయిన ప్రముఖ మహిళా నాయకురాలు అన్నీరాజా వామపక్ష భావాలున్న క్రిస్టియన్ కుటుంబంనుంచి వచ్చారు. ప్రస్తుతం జాతీయ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుత సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజాకు సతీమణి కావడంవిశేషం. అంతే కాకుండా జాతీయ మండలిసభ్యురాలు. సిపిఐ ఎఐఎస్ఎఫ్ సభ్యురాలిగా ఆమె వామపక్ష రాజకీయాల్లో ప్రవేశించారు. గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఇదే నియోజకవర్గంనుంచి 4.31 లక్షల ఓట్లతో గెలిచారు. సిపిఐ అభ్యర్థి పిపి సునీర్‌పై గెలిచారు. ఇటీవలే సీపిఐ రాహుల్‌కు వ్యతిరేకంగా వాయనాడులో పోటీ చేయాలని నిర్ణయించింది.



# జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు

## జిల్లా కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

**లక్నో, ఫిబ్రవరి 26:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో గల కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న జ్ఞానవాపి ప్రార్థనా మందిరం విషయంలో యాజమాన్య హక్కుల కోసం కొన్నేళ్లుగా వివాదంజరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే మసీదు ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను ఆరాధించడానికి అనుమతివ్వాలంటూ కొంతమంది మహిళలు ఇటీవల కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. దీనిపై గతంలో విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, సీల్ చేసిన వాజూఖానా మినహా, మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతర పద్ధతులతో భారత పురావస్తు విభాగం (ఎఎస్ఐ) సర్వే చేసిన విషయం విదితమే.

ఈ సర్వేలో కీలక విషయాలు బయటపడినట్లు హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఇటీవల తెలిపారు. మసీదు కింద హిందూ ఆలయానికి సంబంధించిన అవశేషాలున్నట్లు నివేదిక పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రార్థనా మందిరంలో సీల్ చేసిన బేస్‌మెంట్‌లో పూజలు చేసుకునేందుకు కొద్దివారాల క్రితం వారణాసి కోర్టు అనుమతినిచ్చింది. కాశీ విశ్వనాథ ఆలయానికి చెందిన అర్చకులతో పూజలు చేయించాలని కోర్టు సూచించినట్లు హిందూ మహిళల తరపు న్యాయవాది విష్ణు వెల్లడించారు.

## అమెరికాలో భారత సంతతి వ్యక్తికి ప్రతిష్టాత్మక అవార్డు!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** భారత సంతతికి చెందిన రీసెర్చర్ కంప్యూటర్ ఇంజనీర్‌ను అమెరికా ప్రతిష్టాత్మక వరించింది. టెక్సాస్‌లో అత్యున్నత అకడమిక అవార్డుగా పేరొందిన ఎడిత్ అండ్ పీటర్ ఓ డన్నెల్ అవార్డును ప్రొఫెసర్ అశోక్ వీరరాఘవన్‌కు అందచేశారు. ఈ అవార్డును ద టెక్సాస్ అకాడమీ ఆఫ్ మెడిసిన్, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ యేటా అత్యుత్తమ పరిశోధనలు చేసిన వారికి ప్రతి యేటా అందిస్తుంది. అశోక్ వీర రాఘవన్ హూస్టన్‌లోని రైస్ యూనివర్సిటీకిచెందిన జార్జ్ ఆర్ బ్రౌన్‌స్కూల్‌లో ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇమేజింగ్ టెక్నాలజీలో చేసిన పరిశోధనలకు గాను వీరరాఘవన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా వీర రాఘవన్ మాట్లాడుతూ అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉంది. ప్రస్తుత ఇమేజింగ్ టెక్నాలజీలో చాలా సమస్యలున్నాయి. కాంతి ప్రసరించకుండా అడ్డంకులున్నచోట మనకు కావాల్సిన వాటిని చూడలేకపోతున్నాం. దీనిని అధిగమించేందుకు మేం చేసిన పరిశోధనలు చాలా వరకు పరిష్కారాన్ని కనుగొన్నాయి. ఉదాహరణకు కారు నడుపుతుంటే పొగమంచు వల్ల కాంతి పడకపోవడంతో ఎక్కువ దూరం రోడ్డును చూడలేకపోతున్నాం. విజిబిలిటీకి సంబంధించి ఇలాంటి సమస్యలు ఇక ముందు ఉండకపోవచ్చు అని తెలిపారు. అశోక్ వీరరాఘవన్ తన బాల్యాన్ని తమిళనాడులోని చెన్నైలో గడిపారు.

# సింహాలకు అక్బర్, సీత పేర్లు

## అధికారిపై వేటు

**అగర్తల, ఫిబ్రవరి 26:** పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులో అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన విషయం విదితమే. వాటికి ఆ పేర్లు పెట్టడంపై కోల్‌కత్తా హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కాస్తా దుమారం రేపడంతో త్రిపుర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. రాష్ట్ర అటవీ వ్యవహారాల ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రబిన్ లాల్ అగర్వాల్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జంతువుల మార్పిడి కార్యక్రమం కింద బెంగాల్ అధికారులు ఫిబ్రవరి 12న త్రిపురలోని సిపాహీజలా జూపార్క్ నుంచి రెండు సింహాలను శిలిగుడి సఫారీ పార్కుకు తీసుకొచ్చారు. 'అక్బర్', 'సీత' పేర్లు కలిగిన ఆ మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర అటవీశాఖ అధికారులే వాటికి ఆ పేర్లు పెట్టారని, అవి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించింది. వెంటనే ఆడ సింహం పేరు మార్చాలని డిమాండ్ చేసింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సింహాలకు ఆ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అనవసర వివాదాలు ఎందుకు సృష్టిస్తారని ప్రశ్నించింది. వెంటనే వాటికి వారే పేర్లు పెట్టారని ఆదేశించింది.

దీనిపై బెంగాల్ ప్రభుత్వం స్పందిస్తూ త్రిపుర నుంచి తీసుకొచ్చేటప్పటికే వాటికి ఆ పేర్లు ఉన్నాయని, వాటిని మారుస్తామని కోర్టుకు తెలిపింది. ఈ వ్యవహారం వివాదాస్పదమవడంతో త్రిపుర ప్రభుత్వం చర్యలకు దిగింది. రాష్ట్ర వైల్డ్‌లైఫ్ చీఫ్‌గా ఉన్న అగర్వాల్‌ను వివరణ కోరగా, తాను ఆ పేర్లు పెట్టలేదని చెప్పారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా, బెంగాల్‌కు అప్పగించే సమయంలో డిస్పాచ్ రిజిస్టర్‌లో ఆయనే ఆ సింహాల పేర్లను అక్బర్, సీతగా నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో అగర్వాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

### జయలలిత అక్రమాస్తుల కేసులో
# రూ. 100 కోట్ల జరిమానా
## బంగారు నగలు, ఆస్తుల విక్రయం ద్వారా చెల్లింపు

**చెన్నై, ఫిబ్రవరి 26:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన 28 కిలోల బంగారు ఆభరణాలు వేలం వేసేందుకు రంగం సిద్ధమైంది. అక్రమాస్తుల కేసులో జయలలితకు బెంగళూరు ప్రత్యేక కోర్టు 2014లో నాలుగేళ్ల జైలుశిక్షతో పాటు రూ.100 కోట్ల జరిమానా విధించింది. జయలలిత మరణించి ఆరేళ్లు అయినా ఆమెకు విధించిన జరిమానా కట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఆమె ఆస్తులు విక్రయించి జరిమానా చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె ఇంట్లోంచి అవినీతి నిరోధకశాఖ స్వాధీనం చేసుకున్న 28 కిలోల బంగారు నగలు, 800 కిలోల వెండి, వజ్రాల నగలు కోర్టుకు అప్పగించారు. వీటిని వేలం వేసి వచ్చిన సొమ్ము నుంచి జరిమానా చెల్లించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఆ నగలను వచ్చే నెల ఆరేడు తేదీల్లో తమిళనాడు తీసుకొచ్చి హోంశాఖ కార్యదర్శికి అప్పగిస్తారు. వీటివిలువ దాదాపు రూ.40 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మిగతా రూ.60 కోట్లను స్థిరాస్తులను వేలం వేయడం ద్వారా సమకూర్చనున్నారు. దీంతోపాటు కేసు ఖర్చు రూ.5 కోట్లను కూడా ఆస్తుల వేలం ద్వారా కర్ణాటక ప్రభుత్వానికి చెల్లించనున్నారు.

# అగ్నిపథ్‌తో యువతకు అన్యాయం

## రాష్ట్రపతి ఖర్గే లేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఆయన సోమవారం లేఖ రాశారు.

సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామ కాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారితీసిందని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే.. అగ్నిపథ్ విధానం రద్దు చేస్తామని ఖర్గే పేర్కొన్నారు. దాని స్థానంలో పాత నియామక పద్ధతిని పునరుద్ధరిస్తామన్నారు.

# జిహెచ్ఎంసిని సందర్శించిన కేరళ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్ల బృందం




కేరళ బృందంతో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌నగరానికి గ్రీన్‌అండ్ క్లీన్‌సిటీగా రూపొందించ డానికి ప్రత్యేక దృష్టిసారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. కేరళా రాష్ట్రం మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు మొత్తం 58మంది బృందం జిహెచ్‌ఎంసిలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయడానికి సోమవారం హైదరాబాద్ వచ్చారు. ఈసందర్భంగా జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను మర్యాదపూర్వంగా కలిశారు. జిహెచ్‌ఎంసిలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్యం నిర్వహణతోపాటు పచ్చధనాన్ని పెంచడం, టౌన్‌ప్లానింగ్, క్లీన్‌అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా చర్యలు చేపట్టి అందులో సత్ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఈసందర్భంగా నగర అభివృద్ధికి చేపట్టిన కార్యామాలతోపాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెకనష్ట నిర్వాహణ, ఇంటింటికి చెతనత సేకరణ, సిఅండ్‌డి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ,వేస్ట్ రీసైక్లింగ్ మెటిరియల్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# సముద్రంలోకి వెళ్లి పూజలుచేసే మోడీకి మణిపూర్ వెళ్లడానికి సమయం లేదా? : విహెచ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సముద్రంలోకి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైంలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విమర్శించారు. గాంధీభవన్‌లో సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేవుడిపేరుతో ఓట్లు సంపాదించాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మోదీ మణిపూర్ వెళ్లి అక్కడ జరిగిన మారణహోమం పరి శీలించి బాధితులను ఆదుకోవాలి, బాధ్యులను శిక్షించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో ఖమ్మం నుంచి పోటీచేసి తీరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు ప్రకటించారు. నాకంటే ఎక్కువ కష్టపడ్డవాళ్లు ఉన్నారా? రేవంత్‌పై నాకు నమ్మకం ఉంది. నేనేం తప్పుచేశాను నన్ను ఎందుకు పక్కనపెట్టారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా వచ్చినవాళ్ళ టికెట్టు అడిగితే నాలాంటి సీనియర్ల పరిస్థితి ఏమిటని ఆయన గళమెత్తారు.

# ముగ్గురు ఐపిఎస్‌ల బదలీ

### మల్టీ జోన్-1 ఐజిగా రంగనాథ్, ఆర్గనైజేషన్స్ ఐజిగా విశ్వప్రసాద్, టి.నాబ్ ఎస్‌పిగా శరత్‌చంద్ర పవార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగర పోలీ సు విభాగంలో ట్రాఫిక్ చీఫ్‌గా వున్న విశ్వప్రసాద్‌ను డిజిపి కార్యాలయంలో ఆర్గనైజేషన్స్ ఐజిగా బదిలీ చేశారు. దీంతో పాటు సిటీ పోలీసు విభాగంలో క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న ఏ.వి రంగనాథ్‌ను మల్టీ జోన్ 1 ఐజిగా నియమించారు. ఈ పోస్టు రెండు నెలలుగా ఖాళీగా వుంది. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన షా నవాజ్ ఖాసీం సిఎం రేవంత్ రెడ్డి పేషీకి బదిలీ అయిన తరువాత ఎవరినీ నియమించలేదు. మల్టీ జోన్ 2 ఐజిగా వున్న సుధీర్ బాబు ఈ బాధ్యతలను నిర వ్యహించసాగారు. కాగా టి.నాబ్ ఎస్‌పిగా నగర పోలీసు విభాగంలోని సెంట్రల్ జోన్ డిసిపిగా వున్న శరత్‌చంద్ర పవార్‌ను నియమించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్‌గా వున్న వి శ్వప్రసాద్, క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ రంగనాథ్, సెంట్రల్ జోన్ డిసిపి శరత్‌చంద్ర పవార్‌లు రెండు నెలల క్రితమే నియమితులు కాగా అంతలోనే వా రిని సర్కారు బదిలీ చేసింది. ఎన్నికల నిబంధనల మేరకు రంగనాథ్, విశ్వప్రసాద్‌లు చాలాకాలంగా హైదరాబాద్‌లో పనిచేస్తుండడంతో బదిలీ అయినట్లుగా తెలిసింది. అయితే పవార్ హైదరాబాద్‌లో తొలిసారిగా వచ్చారు. ఆయన బదిలీ వెనుక కారణాలు తెలియరావడం లేదు. కాగా విశ్వప్రసాద్, రంగనాథ్, శరత్‌చంద్ర పవార్ స్థానాల్లో ఇంకా ఎవరినీ నియమించలేదు.

# మెడికల్ వాల్యూ టూరిజం కేంద్రంగా హైదరాబాద్

### మెడికల్, పారామెడికల్ పూర్తిచేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ అవకాశాలు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రసిద్ధి చెందిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ అండ్ పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా.. గవర్నమెంట్ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా హెల్త్ మినిష్టర్ అంబర్- జడ్ సండర్సన్‌తో చర్చలు జరిపినట్టు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన చర్చలు సోమవారం హైదరాబాద్‌లో జరిగినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డఇ అధ్వర్యంలో డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తోపాటు 22,970 మంది పారామెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిటిటెడ్(టామ్‌కామ్) ద్వారా నర్సింగ్, పారామెడికలన కోర్సులు పూర్తి చేసిన వారికి



ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వరు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

# మోడీ, అమిత్‌షా ముద్దులబిడ్డ కెసిఆర్!

### ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగినవాడు.. ఆయన చేతిలోనే నా భవిష్యత్

### బిఆర్ఎస్, బిజెపి డ్రామాలకు అంతమే లేదు

### కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మోడీ అమిత్‌షాల ముద్దుల బిడ్డ కెసిఆర్ అని తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగిన వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్ అన్నారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాలో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీల డ్రామాలకు అంతంలేకుండా పోతున్నదని ఆయన ఆరోపించారు. లిక్కర్ డ్రామాతో బిజెపి లబ్దిపొందాలని చూస్తున్నదని ఆయన అన్నారు.కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న పార్టీలపై బిజెపి దాడి చేస్తుందని దయాకర్ మండి పడ్డారు. ప్రతిది తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ప్రయత్నంలోబిజెపితో జోడి కట్టి బిఆర్ఎస్ అంతర్థానం అయ్యే పరిస్థితి వచ్చిందని దయాకర్ తెలిపారు. కవిత రూపంలో బిఆర్ఎస్‌ను బిజెపి బెదిరిస్తున్నదని ఆయన అన్నారు. కవితను నోటిసులు ఇస్తున్నారు కరెక్టేనని ఎందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కేసు నుంచి తప్పించారన్నారు. మా అలయెన్స్‌ను విచ్చినం చేసే కుట్ర బిజెపి చేస్తోందని ఆయన ఆవేదన చెందారు. కవితకు నోటిసులుఇచ్చారని అయితే కేజ్రీవాల్‌ను టార్గెట్ చేస్తున్నారన్నారు. బిజెపి బిఆర్ఎస్ బలపడేందుకు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. కవిత అరెస్టు పేరుతో గతంలో హైడ్రామ చేశారన్నారు. కిషన్‌రెడ్డి కెసిఆర్‌కు అనుకూలంగా ఉంటారనిఆయన అన్నారు. అందుకే బండి సంజయ్‌ను మార్చారన్నారు. హేమంత్‌సోరెన్ కూడా దర్యాప్తు సంస్థలకు లేఖ రాశారని సోనియా రాహుల్ లను కూడా దర్యాప్తు సంస్థలు వదలలేదన్నారు. కవిత లేఖరాయగానే కవితకు ఎలా సాధ్యం అవుతుందని,నిజమైన అవినీతి పరులను బిజెపి నేతలు దాస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.కెసిఆర్‌ను కాపాడింది బిజెపి అని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు తుంగతుర్తి టికెట్టు అడిగానని మళ్ళీ పార్టీనినేను ఏమీ అడగలేదని పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యమని దయాకర్ అన్నారు. కాంగ్రెస్ అమ్ములపొదలో దయాకర్ అనే ఒక ఆయుధం ఉందని పార్టీ ఎలా వినియోగించుకోవాలో ఎప్పుడు వినియోగించుకోవాలో తెలుసఅని నాకు మంచి అవకాశం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.రేవంత్‌రెడ్డి ఏఐసిసి అదిష్ఠానం చేతిలో నా భవిష్యత్ ఉందని ఆయన చెప్పుకొని సమాధానపరుచుకున్నారు.

# దేశంలో రెండు, మూడుకులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం

### బహుజనులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యం

### ఎసిబి రిటైర్డ్ డిజి, బిఎస్పీ ఎపి కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశంలో రెండు, మూడు కులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం బందీ అయిందని అన్ని రంగాల్లో ఆయా కులాలదే పెత్తనం నడుస్తుందని ఏసిబి రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, బిఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు అన్నారు. మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసిసమాజ్-మహాత్మాజ్యోతిభాపూలే ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శాలీవాహన (కుమ్మర) రాజకీయ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. దీనికి పూర్ణచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. దేశ జనాభాలో నూటికి 80శాతం ఉన్నప్పటికీ అందరం వేర్వేరు కులాల పేరుతో ఉండటం వల్ల ఐక్యత సాధించలేకపోతున్నామన్నారు. దేశంలని రెండుమూడు కులాలను ప్రజాస్వామ్యాన్ని తమ పట్టులో పెట్టుకున్నాయని ఎస్సీ,ఎస్టీ,బిసిల పాస్‌వర్డ్, పిన్‌నెంబరున్న వారి చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఉత్పత్తి కులాలైన ఎస్సీ,ఎస్టీ ,బిసి వర్గాల పేరిట వచ్చే వేలాది కోట్ల నిధులు దోచుకుతింటున్నారని ఇక నుంచి మన ఓటుబ్యాంకును మనవే వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం బాగుపడాలంటే పాలన బహుజనుల చేతుల్లోకి రావాలని అప్పుడే రాజ్యాధికారం కల సాధ్యమవుతుందన్నారు. తాను చదువుకుని డిజిస్థాయికి ఎదిగానంటే మహాత్మాజ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తినే కారణమన్నారు. బహుజనులందిరినీ ఐక్యం చేయాలన్న ఉద్దేశ్యంతోనే తాను బిఎస్పీలో చేరానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి రెండు రాష్ట్రాల్లో పర్యటించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా బిసిసమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, మహాత్మాజ్యోతిభాపూలే ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవిశంకర్‌ల ఆధ్వర్యంలో పూర్ణచంద్రారావును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిసి కళామండలి అధ్యక్షులు రామలింగం, శ్రీశైలం అన్నదాన సంత్రం అధ్యక్షులు బండారఉ బిక్షపతి, మల్లె రఘునాథం తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** స్వచ్ఛత కలిగి ఉండే అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రంలో తయారు చేసిన ఆర్గానిక్ తేనెను మంత్రి కొండా సోమవారం అరణ్య భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. ఈ సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్దతులలో అభివృద్ధి చేసిన తేనెను వైల్డ్ ఫ్లేవర్స్ బ్రాండ్




పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజీలో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్ఘీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# 25వేల టీచర్ పోస్టులకు మెగాడిఎస్సీ ప్రకటించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

### విద్యా శాఖ కమిషనరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే టెట్‌కు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది నిరుద్యోగులు సోమవారం సైఫాబాద్‌లోని విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగులు పాల్గొన్నారు. ఆ ఆందోళనకు జెఎసి చైర్మన్ నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డిఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాని టెట్‌కు కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలని, టీచర్ పోస్టుల సంఖ్య విషయంలో అధికారులపై ఆధారపడకుండా నిరుద్యోగ సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు చేపట్టాలని, మెగా డిఎస్సీ ప్రకటించక ముందే వారితో చర్చలు జరపాలని కోరారు. 10, 11 వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అధికారులు ప్రకటిస్తున్నారని, కాని ఇది సరికాదని, పిఆర్‌సి కమిటి రిపోర్టులో పేర్కొన్న విధంగా 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ



ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

చేయాలని, అలాగే పది వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టులు భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కూల్స్‌లో టీచర్లు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరిస్తున్నాయని, పిల్లలకు పాఠాలు చెప్పె టీచర్లు కరువైనారని, ఇలా అయితే రాష్ట్రం విద్యలో ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే మెగా డిఎస్సీని ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ముట్టడి కార్య క్రమంలో నీల వెంకటేశ్‌తోపాటు బిసి నాయకులు రాజేందర్, అనంతయ్య, పి.సుధాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లంకె బిందెల్లాంటి తెలంగాణ అప్పులకుప్ప

### మతితప్పి మాట్లాడుతున్న కెటిఆర్ : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్‌నేతలకు కర్రుకాల్చి వాత పెట్టినా బుద్ధిరాలేదు లంకెబిందెలాంటి తెలంగాణు అప్పల కుప్పగా చేశారు అని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పైంట్ వద్ద ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖలు ఆయన ఖండించారు. రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెటిఆర్ జీర్ణించు కోలేపోతున్నారు. ఆయన తీరు మార్చుకోకపోతే ప్రజలు తరిమికొడుతారని హెచ్చరించారు. పదేళ్ళ నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అనేక హామిలు అమలు చేయలేదని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను సరిచేసేందుకు నాటి ప్రధాని పివినర్సిహరావులా అహర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. కెటిఆర్ ఉనికి కాపాడుకోవడానికి సిఎంపై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు కృష్ణా జలాలు రాయలసీమకు ధారదత్తం చేసిన పాపం మీదికాదా కెఆర్ఎంబికి అప్పగించాలనే కుట్ర మీదికాదా అన్ని ప్రశ్నించారు. కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగింది అందుకే కూలిపోయింది ఇంకోసారి అవినీతిపరులైన మీరు రేవంత్‌రెడ్డిపై అవాకులు చెవాకులు విసిరితే తాట తీస్తామని హెచ్చరించారు.

# రైతుల అణిచివేతకు పాల్పడుతోన్న మోడీ సర్కారు

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తమ పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం క్రూరమైన అణిచివేతకు పాల్పడుతున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల బాధలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నిరసనగా మోదీ ప్రభుత్వం, భారీ పోలీసులు, సైనిక అణిచివేతను నిరసిస్తూ సోమవారం ఆనేక మంది సిపిఐ కార్యకర్తలు లిబర్టీ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ నారాయణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ రైతుల ఆందోళనలను అణిచివేయాలని మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నదని, పోలీసులతో పాశవికంగా దాడులు చేయిస్తూ హత్యాకాండలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. పంజాబ్-హర్యానా రాష్ట్రాల సరిహద్దులలో నిరసన తెలుపుతున్న రైతులపై జరిగిన పోలీసు కాల్పులలో యువ రైతు శుభకరణ్‌సింగ్ మృతి ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై హత్యాకేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల అధాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని తప్పుడు వాగ్దానాలు చేసి రైతులను ముంచారని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.టి.నర్సింహా, పశ్య పద్మ, శంకర్, బాలమల్లేష్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు జంగయ్య, కమతం యాదగిరి, బి.స్టాలిన్, నెర్లకంటి శ్రీకాంత్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.




అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న డా.కె.నారాయణ. చిత్రంలో చాడ వెంకట్‌రెడ్డి తదితరులు

# రేవంత్ సిఎం అని ప్రకటిస్తే కెసిఆర్, కెటిఆర్, హరీశ్ కూడా ఓడిపోయేవారు!

### ఆశావహుల జాబితాలో నాగర్‌కర్నూల్ నుంచి 26 మంది ఉన్నాం: ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అని అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్ హరీష్‌రావులు కూడా ఓటమి పాలయ్యేవారని జోస్యం చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు ఎంత సింగారించుకొంటారో మీ లిక్కర్ చెల్లిని అడుగు సంపత్ సలహా ఇచ్చారు.

గత ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు చిత్తుగా ఓడిపోయి బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. పది సంవత్సరాలు యురాజుగా కెటిఆర్ కొనసాగి ఆర్థిక దోపిడిచేశారని ఆరోపించారు. ఎవరు బుడ్డరఖానో ఎవరు తిస్మార్‌ఖానో ప్రజలు తేల్చిచెబుతారని ఆయన వివరించారు. అంతరిక్షంలోకి పిలిచినా వస్తా అని కెటిఆర్ అంటున్నారు ఆయనను ఎవరు పిలుస్తారు అని సంపత్ ఎద్దేవా చేశారు. 24 సంవత్సరాలు మీ కారు షెడ్‌కు పరిమితమై పోతుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ఒక ప్రాసెస్ ప్రకారం జరుగుతోంది. ఆశావహుల లిస్టులో మల్లురవి మాత్రమే ఉన్నారని చెప్పు కున్నారని కానీ నేను మల్లురవి తోపాటు 26 మందిమి ఆశావాహుల్లో ఉన్నామని అన్నారు. సరైన సమయంలో సరైన అభ్యర్థులను పార్టీ ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు ఎదుర్కొన్నవారు ఉన్నారన ఆయన అన్నారు.

# తెలంగాణలో 17 సీట్లు గెలిపించి రాహుల్‌ను ప్రధాని చేస్తాం

### బిజెపివి గాడ్సే పాలిటిక్స్.. రాహుల్‌వి పబ్లిక్ పాలిటిక్స్

### తండ్రిచాటు కొడుకు కెటిఆర్: మీడియా సమావేశంలో జగ్గారెడ్డి



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ ఎంపిలను గెలిపించి రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేస్తామని ఆయన పాలనలో పెట్రోల్ డిజిల్ ధరలు తగ్గుతాయని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నారని ఇప్పుడు న్యాయయాత్ర కొనసాగుతోన్నదని ఆయన గుర్తుచేశారు. రాహుల్‌గాంధీ పాలనలో దేశప్రజలు తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని జగ్గారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ ఎప్పుడు మతరాజకీయం చేయరు బిజెపి మాత్రం మతాన్ని రెచ్చగొట్టుతుందని ఆవేదన చెందారు.బిజెపి పుట్టిన తరువాత దేవుళ్ళను మొక్కుతున్నారనట్టు ఒక భావన సృష్ఠించారని ఆయన ఎద్దేవా చేశారు. గుడి కట్టి దేవుడి గుడి కూడా రాజకీయానికి వాడుకోవాలని బిజెపి దిగజారుడు రాజకీయం చేస్తోందని ఆయన తెలిపారు.దేవుడి గురించి ఎమోషనల్ ప్రాలిటిక్స్ చేస్తున్న బిజెపి దేవుడి గురించి మాట్లాడే బిజెపి నేతలు పెట్రోల్‌డిజిల్ నిత్యవరస దరల గురించి మాట్లాడరు అని ఆయన అన్నారు. ధరలపెరుగుదలపై మాట్లాడే ధైర్యం తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కి లేదని దుయ్యబట్టారు. ప్రజలకు మోసం చేసే మాటలు బిజెపి చెబతుందని ప్రజలు గమనించి వచ్చే ఎన్నికలలో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మైనార్టీ సోదరులకు విజ్ఞప్తి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేసి హైదరాబాద్‌లో కూడా కాంగ్రెస్‌ను గెలిపించాలి అని ఆయన కోరారు. రాముడు, హనుమంతుడు అంటూ ఎమోషన్స్ చెపుతుంది కానీ యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత బిజెపి విస్మరించిందని ఆయన విమర్శించారు. దేవుళ్ళు,గుడి,మతం పేరు చెప్పే ప్రధానమంత్రిని ప్రజలు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. బిజెపి గాడ్సే పాలిటిక్స్ చేసుంది రాహుల్‌గాంధీ పబ్లిక్ పాలిటిక్స్ చేస్తారు. ధనవంతుల జేబులు నింపే ఎజెండా బిజెపిది పేదల కడుపు నింపే ఎజెండా కాంగ్రెస్‌ది అని ఆయన అన్నారు. బిజెపి పుట్టకముందు నేను పుట్టిన బిజెపి నేతలు షార్ట్ కట్ లీడర్లు గుడి ప్రారంభంకూడా ఎన్నికల ముందు పెట్టారు ఓట్లకోసం రామమందిరం కట్టారు. తొమ్మిదిఏళ్ళలో మోడీ ఏంచేశారు కనీసం 400 ఉద్యోగాలు ఇచ్చారా ఎలా నాలుగువందల సీట్లు వస్తాయనని అనుకుంటున్నారు. 420 బిజెపి పార్టీ దానిపై చీటింగ్‌కేసలు పెట్టాలని ఆయన నిందించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ముందే ప్రకటించే సాంప్రదాయం లేని పార్టీ అని గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని ప్రజాస్వామ్యం తెలియని తండ్రిచాటు బిడ్డ కెటిఆర్ అని జగ్గారెడ్డిసానుభూతి వ్యక్తంచేశారు. మాజీ సిఎం కొడుకుకు అంతకంటే మించి ఏమీతెలియదని అన్నారు.

# అందరి మనసు గెలిచిన ప్రధాని మోడీ

## విజయ సంకల్ప యాత్రలో ఈటల రాజేందర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశ రక్షణ, గొప్ప తనాన్ని కాపాడడంతో పాటు దేశంలోని 140 కోట్లమంది మనస్సు గెలిచిన నాయకుడు ప్రధాన మోడీ అని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకనాడు అభివృద్ధి చెందుతున్న దేశంగా చెప్పుకునే పరిస్థితి నుంచి నేడు ప్రపంచ దేశాలను అదుకునే దేశంగా ప్రధాని మోడీ పాలనలో భారత్ కీర్తి గడిచిందన్నారు. పేదంటి బిడ్డా మోడీ అన్నారు. రాబోయే పార్ల మెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే లాభం ఏమి ఉండదన్నారు. ఢిల్లీలో అధి కారంలోకి రాని పార్టీ లకు ఓటు వేస్తే ఏమిలాభా మన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అప్పులకొంప అడక్కుతినే పరిస్థితి వస్తుందన్నారు. ఉక్రెయిన్ యుద్ధ సమయంలో మన దేశ బిడ్డలను కాపాడిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. దేశంలో పేదల కోసం ప్రధాని మోడీ 4 కోట్ల ఇండ్లు కట్టిం చారని తెలిపారు. పేదింటికల బిజెపి అధికా రంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో చేత గానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తే రాజకీయ సన్యాసం పుచ్చుకుం టానని తెలిపారు. కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రంలో పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలో కొందరికి రెండో వారంలో కొందరికి జీతాలు ఇచ్చే దుస్థితి నెలకొందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ ఏలా చేస్తారని ప్రశ్నించారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో పూర్తిగా విఫలమైం దన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తేనే ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్య ర్థులను గెలిపించి ప్రధాని మోడీని మూడో సారి ఆశీర్వదించాలన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమాదేవి, జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు గురువారెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీనర్సయ్య, సంగమేశ్వర్, మహేష్, సంతోష్‌కుమార్, దూది శ్రీకాంత్‌రెడ్డి, విద్యాసాగర్, రామచంద్రారెడ్డి, విభీషణ్‌రెడ్డి, బాలేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహారభద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## కల్తీ ఆహారం విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి



సోమవారం సోమాజిగూడలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పద్మనాభరెడ్డి తదితరులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆహార భద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి కల్తీలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకో వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా పద్మనాభరెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో ఆహార కల్తీ పెద్దఎత్తున జరుగుతుందని లాభాపేక్షతో వ్యాపారులు ఆహార పదార్థాల కల్తీకి పాల్పడుతున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో ఆహార ధాన్యాలు సరిగా నిలవ ఉంచకోవడంతో పాడైపోతున్నాయని అది కూడా కల్తీలో భాగమేనన్నారు. మామిడి, అరటి వంటి జాతుల్లో కృత్రిమంగా పండించడానికి రంగు రావడానికి ప్రమాదకరమైన ఇథఫాన్, ఇథనాల్ ,కాల్షియమ్ రసాయనాలను వాడుతున్నారన్నారు. దీంతో కల్తీ ఆహార పదార్థాలు సేవించి ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారని జీర్ణకోశం పాడవటం, చూపు మందగించడం, కీళ్లనొప్పులు, క్యాన్సర్, గుండె నొప్పివంటి రోగాలతో చనిపోతు న్నారని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో కల్తీని అరికట్టడానికి 30మంది ఫుడ్‌సేఫ్టీ అధికారులు పనిచేస్తున్నారని జాతీయ నేర లెక్కల ప్రకారం దేశంలో 19పట్టణాల్లో ఆహార కల్తీపై సర్వే చేయగా హైదరాబాద్ 246 కేసులతో దేశంలోని అత్యధిక ఆహార కల్తీపట్నంగా నిలి చిందన్నారు. కావున ఆహార కల్తీని నిరోధిం చడానికి ప్రభుత్వం పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిల్లలకు పాఠ్యపుస్తకా ల్లో కల్తీగురించి దాంతో కలిగే అనారోగ్య సమస్యల గురించి తెలపాలన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్ మాట్లా డుతూ కల్తీని నిరోధించడానికి తాము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్ర మంలో ఫోరం సెక్రటరీ సోమ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కిషన్, ఆచార్య విజయఖాద్రీ, బండారు రామ్మోహన్‌రావు, కట్టా శ్రావ్య, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా వేసవి కాలం మొదలు కాకుముందే భానుడి ప్రభావం ఎక్కువగానే కన్పిస్తోంది. దీంతో వేసవిలో ఉపయోగించే కూలర్లు, ఎసిలు తదితర వాటి వాడకాన్ని బాగా పెంచేశారు. ఇప్పటికే కరెంట్ డిమాండ్ పెరిగింది. వేసవి వినియోగంతో పాటు, రెగ్యులర్‌గా ఉపయోగించే కరెంట్‌ను కూడా ఎక్కువగా వాడేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో పెరుగుదల చోటు చేసుకుంది. గత ఏడాదితో పోలిస్తే మరింత పెరుగుదల నమోదైంది. గత ఏడాది ఫిబ్రవరి నెలతో పోలిస్తే ఈ ఏడాదిలో విద్యుత్ డిమాండ్ చాలా ఎక్కువగా నమోదైనట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. పోయినేడాది ఇదే నెలలో 14 వేల మోగా వాట్లకు విద్యుత్ వినియోగిస్తే ఈ ఏడాది ఇంకా ఫిబ్రవరి పూర్తిటకి మరో మూడు రోజుల సమయం ఉండగా, ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జనవరి, ఫిబ్రవరి నెలలో ఇప్పటి వరకూ సగటున కరెంట్ వినియోగం 256.74 మిలియన్ యూనిట్లకు చేరింది. అయితే గత ఏడాది దే సమయానికి 242.95 మిలియన్ యూనిట్లు మాత్రమే డిమాండ్ రికార్డయింది. గ్రేటర్ హైదరాబాద్‌లో పరిధిలో కూడా గత ఏడాదితో పోలిస్తే ఈసారి విద్యుత్ వినియోగం బాగా పెరిగింది. గత ఏడాది ఫిబ్రవరిలో 2930 మెగావాట్ల కరెంట్ డిమాండ్ రికార్డ్ కాగా, ఈ సారి మాత్రం 3174 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

# సమాజరుగ్మతలకు చికిత్స ఇనాక్ సాహిత్యం

## అరుదైన రచయిత కొలకలూరి: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## తల్లి, భార్యపేరిట ఇనాక్ ఇచ్చే పురస్కారాలు అద్వితీయం: తెలుగువర్సిటీ విసి కిషన్‌రావు

## పలువురు సాహితీవేత్తలకు కొలకలూరి-2024 పురస్కారాల ప్రదానం



స్వీకర్తలను కొలకలూరి పురస్కారాలతో సత్కరిస్తున్న మల్లు భట్టివిక్రమార్క, కిషన్‌రావు, కొలకలూరి ఇనాక్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** తాను ఎన్నోరకాలుగా అనుభవించిన వివిధ కష్టాలు, వివక్షత ఉన్నతస్థాయిలోనున్నా మూలాలను మరువక సాహిత్యాన్ని కొనసాగిస్తూ సామాజిక రుగ్మతలే ప్రధానాంశాలుగా కొలకలూరి ఇనాక్ రచనలు కొనసాగించారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సమాజాన్ని ప్రభావితం చేస్తూ ఆ సమాజంలోని రుగ్మతలను తొలిగించే రచనలు చేయడం చాలా గొప్పవిషయమని, అటువంటి వారు చాలా అరుదని, చాలామంది పెద్దలు అనేకరకాల ఉద్యమాల ద్వారా రుగ్మతలు తొలగించేందుకు ప్రయత్నిస్తారు కానీ ఏమాత్రం ఇబ్బందులు లేకుండా తన రచనలతోనే పూర్తిగా మార్పు తేవడానికి ఉపయోగపడే కథారచయితలు చాలా గొప్పవారని అందులో ఇనాక్ ఒకరని ఆయన ప్రశంసించారు. ఇనాక్ కథనాలు ఆలోచనలు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నానని, ఇనాక్ తనతల్లి, సహధర్మచారిణి పేరున అవార్డులతో రచయితలను గౌరవిస్తున్నందుకు అభినందించారు. భారతీయ సంస్కృతి వసుధైన కుటుంబానికి నిదర్శనంగా కుటుంబవ్యవస్థకు గుర్తింపుగా మానవీయ దృక్పథంతో ఒక్కొక్కరి పేరున అవార్డులిస్తూ పాతకాల జ్ఞాపకాలను మర్చి పోకుండా భవిష్యత్తు తరాలకు అందించే విలువ లనుకూడా హర్షిస్తున్నానని,మున్ముందు ఈ సమా జానికి ఉపయోగపడుతుందని అభిలషించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీ సంవత్సరం ఎన్నోరకాల పురస్కారాలను అం దజేస్తుందని, వాటన్నింటికంటే కొలకలూరి పురస్కారాలు చాలా గొప్పవి, ఎంతో విశిష్టతను సంతరించుకొన్నాయన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు విశ్వవిద్యాలయ పురస్కారాలు ఒక్క తెలుగు విశ్వవిద్యాలయమే ఎంపికచేసి ఇస్తుందని, కానీ కొలకలూరి పురస్కారాలు అందిస్తున్న వారు మాత్రం 5 విశ్వవిద్యాలయాలకు చెందినవారు కావడమే అందుకు నిదర్శమని ఆయన అధ్యక్షోప న్యాసంలో స్పష్టం చేశారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సోమవారం రాత్రి ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి సభాధ్యక్షతన కొలకలూరి పురస్కారాల ప్రదా నోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్లు భట్టివిక్రమార్క విశిష్ట అతిథులు ఆచార్య తంగెడ కిషన్‌రావు, వివిఎస్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు, ఎస్వీ విశ్వవిద్యాలయ ఆంగ్లశాఖాధ్యక్షురాలు ఆచార్య కొలకలూరి సుమకిరణ్ తదితరులతో కలిసి శ్రీమతి కొలకలూరి భాగీరథీ కథానికా పురస్కారం-2024ను కామునికంత గ్రంథ రచయిత హుమయున్ సంఘీర్, కలుంకూరి గుట్ట గ్రంథ రచయిత కె.వి.మేఘనాథరెడ్డి; కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారం-2024ను అడవి బతుకులు రచయిత డా. దిలావర్, నిర్మాల్యం రచయిత సింహప్రసాద్; కొలకలూరి రామయ్య విమర్శన పురస్కారం-2024ను తాత్త్విక నేపథ్యంలో తెలుగు కవిత్వ పరిణామం రచయిత డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి, నవలా హృదయం-3 రచయిత వి.రాజా రామమోహనరావు ప్రదానంచేసి ఘనంగా సన్మానించి శుభాభి నందనలు తెలిపారు.

# రైతు'నిధులు రూ.2 కోట్లు స్వాహా!

## భార్యపేరిట ఆస్తులు కొనుగోలు చేసిన వ్యవసాయ అధికారి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు అందజేసే రైతు బీమా సొమ్ముతో పాటు రైతులు పంటలు సాగుచేసుకునేందుకు ఇచ్చే రై తు బంధు పథకం తాలూకు నిధులు రెండు కోట్ల రూపాయలను వ్యవసాయ విస్తరణ అధికారి కాజేసిన వైనం ఇది. ఓ క్యాబ్ డ్రైవర్ సహకారంతో ఇతగాడు ఈ నిధుల ను కాజేయడంతో పాటు ఇలా కాజేసిన సొమ్ముతో తన భార్య పేరిట ఆస్తులు కూడా కొన్నాడు. అయితే ఈ మోసకారి వ్యవసాయ విస్తరణ అధికారి గోల్‌మాల్ వ్యవహా రాలను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం రట్టు చేయడంతో పాటు అతగాడిని, అతనికి సహకరించిన క్యాబ్ డ్రైవర్‌ను కటకటాల్లో నెట్టింది. దీనికి సంబంధించిన వివరా లను సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి సోమవారం మీడియాకు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సమీపంలోని కొందుర్గ్ ప్రాంతంలో వ్యవసాయ విస్తరణ అధికారింగా పని చేస్తున్న గోరెటి శ్రీశైలం (41) తాను పనిచేసే పరిధిలో రైతు బీమా, రైతు బంధు అమలుకు సంబంధించి మంచి పరిజ్ఞానం సంపాదించాడు. దీంతో పాటు ఈ పథకాల అమలు తీరుతెన్నులను ఆకళింపు చేసుకున్నాడు. దీని తరువాత ఏమైందో...? ఏమో...? కానీ ఈ అధికారికి వున్నట్లుండి సర్కారు సొ మ్మును కాజేయాలన్న దురాశ పుట్టుకొచ్చింది. రైతులు ఆకస్మికంగా చనిపోతే వారి కుటుంబాలకు బీమా కింద సర్కారు అందజేసే ఐదు లక్షల రూపాయల సొమ్మును, రైతులు పంటలు సాగుచేసేందుకు అందజేసే రైతు బంధు నిధులను తప్పుడు పత్రాలతో కాజేయాలని నిర్ణయించాడు. దీని తరువాత 20 మంది రైతుల పేర్లను నకిలీవి తయారుచేసి, వారు అసలైన వారుగా చెబుతూ, వారం తా చనిపోయినట్లు తప్పుడు పత్రాలు తయారుచేసి బీమా సంస్థ నుంచి కోటి రూపాయలను కాజేశాడు. ఇందుకోసం క్యాబ్ డ్రైవర్‌గా వున్న ఓదెల వీరస్వామి (47) సహాయం తీసుకున్నాడు. తప్పుడు పత్రాలతో బీమా సొమ్మును కాజేసేందుకుగాను పలు బ్యాంకుల్లో నకిలీ రైతుల పేరిట ఖాతాలు తెరిచాడు. అనంత రం వీటిని తానే స్వాహా చేశాడు. ఇలా 20 మంది రైతులు చనిపోయినట్లు స ర్కారుకు తానే నివేదిక ఇచ్చి బీమా సంస్థ నుంచి కోటి రూపాయలు కాజేశాడు. దీని తరువాత తప్పుడు రైతులు 130 మంది పేరిట పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి రైతు బంధు పథకం ద్వారా రైతులకు అందే కోటి రూపాయలను కూడా కాజేశాడు. ఇలా రెండు కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీశైలం కాజేశాడు. అనంతరం ఈ సొమ్ముతో కొందుర్గ్‌లో తన భార్య మహేశ్వరి పేరిట 2.35 గుంట వ్యవసాయ పొలం, తుమ్మలపల్లిలో 8.20 గుంటల వ్యవసాయ పొలం, కడిత్యాల్‌లో 183 గజాల ప్లాట్‌ను కొన్నాడు. కాగా శ్రీశైలం గోల్‌మాల్ వ్యవహారాలపై జిల్లా వ్యవసాయ అధికారుల కు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం డిసిపి ప్రసాద్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం విచారణ చేబట్టి శ్రీశైలం గోల్‌మాల్ వ్యవహారాలను రట్టు చేశారు. ఈ నేరం కింద అతడిని, అతనికి సహకరించిన క్యాబ్ డ్రైవర్ వీరస్వామిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, ఏడు క్రెడిట్ కార్డులు, నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు, కాజేసిన సొమ్ముతో భార్య పేరిట కొన్న భూముల పత్రాలను జప్తు చేశారు. ఈ సమావేశంలో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం డిసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగాలి

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సోమవారం తెలంగాణ అసెంబ్లీలో అతివలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అభిప్రాయపడ్డారు. లేచింది మహిళా లోకం అనే విధంగా సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసు కొస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం శాస నసభలోని తన ఛాంబర్‌లో సీనియర్ జర్నలిస్ట్ డా.షేక్ హసీనా రచించిన తెలంగాణ అసెంబ్లీలో అతివలు 1952 నుంచి 2024 పుస్తకాన్ని స్పీకర్ ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు సంబంధించి చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యంపై జర్నలిస్ట్ హసీనా ఎంతో అధ్యయనం చేసి పుస్తక రూపంలో తీసుకు రావడం అభినందనీయ మన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు సామాజిక మాధ్యమాల్లో మునిగి తేలుతున్న రోజుల్లో ఇలాంటి అంశాలను పుస్తక రూపంలో తీసుకు రావాలంటే ఎంతో శ్రమ అవసరమన్నారు. తెలంగాణ రాజకీయాల మీద పట్టున్న మహిళ హసీనా రచించిన ఈ పుస్తకంలో అంశాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఇలాంటి పుస్తకాలు అన్ని గ్రంథాలయాల్లో లభిస్తే అందరికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. మహిళలు ఎదుర్కొనే ఏ సమస్యనైనా తన పరిధిలో పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత డా.షేక్ హసీనా మాట్లాడుతూ మహిళలకు ఇప్పటి వరకు రాజకీయంగా దక్కాల్సిన ప్రాతినిధ్యం దక్కలేదని, ఇకనైనా దక్కుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పుస్తకంలో ఎవరైనా చట్టసభలో ప్రాతినిధ్యం వహించిన మహిళల వివరాలు లేనట్లయితే తరువాతి సంచికలో ముద్రించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి డా.నరసింహాచార్యులు, సీనియర్ జర్నలిస్ట్ ఈశ్వర్ రెడ్డి, సిఎల్పీ కార్యాలయ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలకు రండి

## మంత్రి కొండా సురేఖకు జోగులాంబ అర్చకుల ఆహ్వానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 12 సంవత్సరాలకు ఒకసారి జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వరస్వామి వారికి నిర్వహించే కుంభాభిషేకంలో పాల్గొనాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. సోమవారం సచివాలయంలో జోగులాంబ ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధానార్చకులు ఆనంద శర్మ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా, కర్నూలు జిల్లా అహోబిలం రుద్రారం గ్రామంలో కాకతీయ ప్రతాపరుద్రుని కాలంలో నిర్మించిన దేవాలయంలో కొలువై ఉన్న నరసింహస్వామి వారికి ప్రతీ ఏటా పేరువేట ఉత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించాల్సిందిగా మంనరతి కొండా సురేఖను జోగులాంబ ఈవో ఆహ్వానించారు.

# సోయాబీన్ కొనుగోళ్లు ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సోయాబీన్ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో సహకార సంఘం అధికారులు సోయాబీన్ కొనుగోళ్లను సోమవారం ప్రారంభించారు. పలు చోట్ల ముందుగా కాంటాలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత మార్కెట్ యార్డులకు తొలి పంటను తీసుకొచ్చిన రైతును సన్మానించి కొనుగోళ్లను లాంఛనంగా ప్రారంభించారు. క్వింటాలుకు మద్దతు ధర 4,600 రూపాయలుగా నిర్ణయించారు. 12 శాతం వరకూ తేమ ఉంటనే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.

# ఏ పార్టీతో సంబంధం లేదు: నటుడు మోహన్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తనకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని విలణ నటుడు, నిర్మాత మంచు మోహన్‌బాబు స్పష్టం చేశారు. తన పేరును కొందరు వ్యక్తులు రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని, అలాంటి చర్యలను అస్సలు ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు దీనికి సంబంధించి ట్విట్టర్ (ఎక్స్) వేదికగా సోమవారం వివిధ అంశాలపై ట్విట్ చేశారు. తన పేరుని అనవసరంగా వాడితే న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కొందరు తన పేరును రాజకీయాలకు ఉయోగించుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. దయచేసి ఏ పార్టీ వారైనా తన పేరుని వారి స్వప్రయోజనాల కోసం వాడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. మనం అనేక రకాల భవావేశాలతో వ్యక్తుల ప్రపంచంలో జీవిస్తున్నామన్నారు. ఎవరి అభిప్రాయాలు వారివని, అది వారి వ్యక్తిగతమని చెప్పారు. చేతనైతే నలుగురికి సహాయపడటంలోనే మనం దృష్టి పెట్టగలగాలని పేర్కొన్నారు. అయితే సంబంధం లేని వారిని రాజకీయ పార్టీలోకి, వారి అనుబంధ సంస్థల్లోకి తీసుకురావడం బాధాకరమని వ్యాఖ్యానించారు.



## యూపివారియర్స్‌పై ఢిల్లీకేపిటల్స్ విక్టరీ

**బెంగళూరు, ఫిబ్రవరి 26:** మహిళలప్రీమియర్‌లీగ్‌లో యూపీ వారియర్స్ పై ఢిల్లీ కేపిటల్స్ ఆల్‌రౌండర్ ప్రదర్శనతో అదరగొట్టింది. తొలుత బంతితో ఆ తర్వాత బ్యాటుతో సత్తాచాటింది. యూపీనిర్దేశించిన 120 పరుగుల లక్ష్యాన్ని 14.3 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. బ్యాటింగ్‌లో షెఫాలీవర్మ 64, మెగ్‌లానింగ్ 51 అర్థశతకాలతోమెరిసారు. జెమీమారోడ్రిగ్స్ నాలుగుపరుగులతో చివరిలో విన్నింగ్‌షాట్ ఆడింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యూపి వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్లనష్టానికి 119 పరుగులుచేసింది. ఢిల్లీ బౌలర్ల దెబ్బకు యూపీ బ్యాటర్లు చేతులెత్తేసారు. శ్వేతా షెహ్రావత్ 45, గ్రేస్ హ్యారిస్ 17, ఎలీసా హీలే 13 మినహా ఎవ్వరూ పదిపరుగులకంటే ఎక్కువచేయలేదు. రాధాయాదవ్‌నాలుగు, మారిజాన్‌కాప్ మూడు, అరుధతిరెడ్డి, అనాబెల్ సదర్లాండ్ చెరొక వికెట్‌తీసారు. ప్లేయర్‌ఆఫ్‌ది మానయచ్‌గా మారిజాన్నేకాప్ నిలిచింది.

# మహిళలకు సాధికారత కల్పించే దిశగా సర్కార్

## మహిళా బ్యాంక్‌ను ప్రారంభించిన వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మహిళలకు సాధికారిత కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్ చందానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎపి రాజరాజేశ్వరీ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించిన తదుపరి మాట్లాడుతూ మహిళల కోసం మహిళలే బ్యాంకును నిర్వహించబడటం మంచి పరిణామమన్నారు. ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా మహిళలను స్వావలంబన దిశగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంకు నిర్దేశించిన పరిమితులు, నిబంధనలకు అనుగుణంగా ప్రాధాన్యతా రంగాలకు ప్రాముఖ్యతనివ్వాలని చెప్పారు. బ్యాంకు ఆర్థిక నిర్వహణతో పాటు, రక్తదాన, ఆరోగ్య అవగాహన శిబిరాలు వంటి సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలని తెలిపారు. బ్యాంకు ఛైర్‌పర్సన్ డాక్టర్ సరోజ బజాజ్ ప్రసంగిస్తూ బ్యాంకు కార్యకలాపాలను గూర్చి వివరించారు. 1990 దశకంలో ఎవరూ ముందుకు రాని కాలంలో రాజేశ్వరి మహిళా కోపరేటివ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యాంకు క్రమంగా పురోగమిస్తోందని, ప్రస్తుతం వేలాది మంది ఖాతాదారులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఆడిటింగ్‌లో తమ బ్యాంకు ఎప్పుడూ ఎ కేటగిరిలో ఉంటుందన్నారు. బ్యాంకులో సరికొత్త డిజిటల్ సేవలను అందిస్తున్నామని వివరించారు. అంతేకాకుండా వాణిజ్య బ్యాంకులతో సమానంగా మొబైల్ బ్యాంకింగ్, ఆటిజిఎస్, ఎన్ఇఎఫ్‌టి, యూపిఎ తదితర సేవలను కూడా ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంటార్కిటికాలో బర్డ్‌ఫ్లూ తొలి కేసు

**అంటార్కిటికా, ఫిబ్రవరి 26:** అంటార్కిటికా ఖండం ప్రధాన భూభాగంలో తొలిసారి బర్డ్‌ఫ్లూ కేసు నమోదైంది. ఈవిషయాన్ని శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. ఇది పర్యావరణ విపత్తుకు దారితీయొచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు. పక్షుల్లో తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే ఈ వ్యాధి వైరస్‌ను ఫిబ్రవరి 24న అక్కడి శాస్త్రవేత్తలు గుర్తించారు. మృతి చెందిన రెండు స్కువా పక్షుల్లో ఈ లక్షణాలు బయటపడ్డాయి. మనుషుల్లో దాని వ్యాప్తిని నిరోధించేందుకు తగిన రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా (ఏఐ)కు చెందిన టైప్-ఎ వైరస్ 'బర్డ్ ఫ్లూ'గా ప్రాచుర్యం పొందింది. ఇన్‌ఫ్లూయంజా టైప్-ఏలో డజనుకుపైగా రకాలు ఉండగా హెచ్5ఎన్8, హెచ్5ఎన్1 రకాలకు చెందిన బర్డ్ ఫ్లూ మాత్రం పౌల్ట్రీ ఉత్పత్తులపైన కోళ్లు, బాతులతో పాటు టర్కీలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

# రైతు బంధు, రైతు బీమాలోనూ అక్రమాలు

## రంగారెడ్డి, గద్వాలల్లో పక్కదారిన పెట్టుబడి సాయం

## బతికున్న రైతులను మృతిగా చూపి బీమా స్వాహా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** తెలంగాణలో వరుస కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే గొర్రె పంపిణీలో భారీ కుంభకోణం బయటపడగా దానిపై ఎసిబి విచారణ జరుగుతోంది. మరోపక్క దీన్ని సీరియస్‌గా తీసుకున్న కేంద్రం సిబిఐ విచారణకు ఆదేశించాలని నిర్ణయించింది. ఈలోపుగానే తాజాగా రైతు బంధు, రైతు బీమా పథకాల్లోనూ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు బంధు, రైతు బీమాలోనూ భారీగా సొమ్మును పక్కదారి పట్టించిన ఘటనలు చోటు చేసుకున్నాయి.

ఈవిధంగా దాదాపు 2 కోట్ల రూపాయల మేర రైతులకు చెందాల్సిన నిధులను స్వాహా చేసిన సంఘటన జరిగింది. బతికున్న అన్నదాతలను చనిపోయినట్లు చూపి వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమా కింద కోటి రూపాయలు స్వాహా చేశారు. గత ప్రభుత్వం చనిపోయిన రైతు కుటుంబానికి అండగా ఉండేందుగాను 5ల క్షల రూపాయల మేర రైతు బీమా పథకాన్ని అమలు చేసింది. ఈ పథకంలో ఉన్న లొసుగులను అవకాశంగా చేసుకుని రంగారెడ్డి జిల్లా కొందర్గు మండలానికి చెందిన కొందరు వ్యవసాయ శాఖ అధికారులు కుంభకోణానికి తెర లేపారు. కొందరు రైతుల వివరాలను సేకరించి, వారు మరణించినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారు. వాటి ఆధారంగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకుని కోటి రూపాయల మేర పరిహారాన్ని చేజిక్కించుకున్నారు. ఈ విషయంపై జీవిత బీమా సంస్థ ఫిర్యాదు చేసింది. దీనిపై అధికారులు విచారించగా 20 మంది బతికున్న రైతులను చంపేసి 2020 నుండి అక్రమాలకు పాల్పడుతునట్లు తేలింది. మరోపక్క ఇదే జిల్లాల్లో రైతులకు మంజూరు చేసినట్లు రికార్డుల్లో చూపి రైతు బంధు నిధులు మరో కోటి రూపాయలను మళ్లించారు. రంగారెడ్డి జిల్లాలో రైతుల పేరిట నకిలీ ఖాతాలు తెరవడం, దొడ్డిదారిన దాదాపు 2 కోట్ల రూపాయల మేర నిధులు కాజేసి పక్కదారి పట్టించినట్లు వెల్లడవుతోంది. దీనిపై రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక వ్యవసాయ శాఖ అధికారితో పాటు, మరో ఇద్దరు పంచాయితీ కార్యదర్శులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా అర్హులైన రైతులకు చెందాల్సిన పెట్టుడి ఆర్థిక సాయాన్ని వ్యవసాయ శాఖలో కొందరు అధికారులతో పాటు, మధ్య వర్తులు జోబులో వేసుకున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గద్వాల జిల్లా గట్టు మండలంలో రైతు బంధు సొమ్మును పక్కదారి పట్టించి, సొంత ఖాతాలకు జమ చేసుకున్నారు. ఒక వ్యవసాయాధికారి ఏకంగా 64 మంది అర్హులైన రైతులకు పంపిణీ చేయాల్సిన పెట్టుబడి సాయాన్ని కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ 64 మంది రైతులకు చెందిన బ్యాంకు ఖాతాల వివరాలను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు పంపకుండా వాటి స్థానంలో బినామీ బ్యాంక్ ఖాతాలు సమర్పించి ఆ సొమ్ము తమకు వచ్చేలా చేసుకున్నట్లు బయటపడింది.

ఇలా సుమారు 35 లక్షల రూపాయల కాజేసినట్లు అంచనా. అయితే బలిగేరికి చెందిన ఓ రైతు వ్యవసాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ అక్రమాలు వెలుగు చూశాయి. తమకు చాలా రోజులుగా రైతు బంధు పైసలు రావడం లేదని, తాము అన్ని పత్రాలను ఇచ్చినా తమకు సొమ్ములు రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖ అధికారులను అడిగితే తమ బ్యాంకు ఖాతాల్లో సొమ్ము పడ్డాయని చెబుతున్నారని, బ్యాంకు అధికారులను అడిగితే తమ అకౌంట్లలో ఎటువంటి సొమ్ము పడలేదని అంటున్నారని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో రైతు పాస్‌బుక్ నెంబర్లు సక్రమంగానే ఉండటంతో పాటు, వారికి పెట్టుబడి సాయం కూడా మంజూరు కావడం గుర్తించారు. అయితే సొమ్ము మాత్రం ఇతరుల బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు కనుగొనడంతో నిధులను పక్కదారి పట్టించినట్లు బయటపడింది. దీనికి కారణం స్థానిక వ్యవసాయ విస్తరణాధికారిగా గుర్తించిన తక్షణం ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# పవన్ 'ఓజీ'పై బ్యూటీ కామెంట్



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ క్రేజీ ప్రాజెక్టుల్లో 'ఓజీ' ఒకటి. ప్రముఖ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్నారు. ఈసినిమాలో క్యూట్ బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా గురించి అమ్మడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'చాలా మంది ఓజీ గురించి ఎదురుచూస్తున్నా రు. వారు అంతా కూడ ఆశిస్తున్నట్టు 'ఓజీ' అద్భుతంగా వస్తుంది..' అంటూ చెప్పుకొచ్చింది.. కచ్చితంగా స్క్రీన్‌పై చూస్తున్న సమయంలో అద్భుతమైన ఫీల్ పొందుతారని తెలిపింది.. ఈమాటలు పవర్‌స్టార్ అభిమానులకు మంచి కిక్ ఇచ్చాయి.అంతేకాదు పవర్‌స్టార్ గురించి మాట్లాడుతూ, పవన్ గొప్ప వ్యక్తి.. ఆయన గ్రేట్ లీడర్, లెజెండ్ అంటూ పేర్కొంది. ఇదిలా ఉండగా, ప్రస్తుతం పవన్ రాజకీయాల్లో బిజీగా ఎన్నికల హడావుడిలో ఉన్నారనే సంగతి తెలిసిందే. అది పూర్తవ్వగానే మొదటి 'ఓజీ' కంప్లీట్ చేసి, ఇదే ఏడాదిలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా'కు మంచి స్పందన.....

విలక్షణ డైలాగ్ డెలివరీతోనటుడిగా ఓమార్క్ క్రియేట్ చేసుకున్న అభినవ్ గోమఠం హీరోగా, వైశాలి రాజ్ హీరోయిన్‌గా రూపొందిన చిత్రం 'మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా'.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, అరెమ్‌రెడ్డి, ప్రశాంత్.వి నిర్మించారు.. ఈనెల 23న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది... క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ఆదరణ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ థాంక్స్ మీట్



నిర్వహించింది.. చిన్న సినిమా విడుదల కావాలంటే నేడు ఎంతోకష్టమని, ఈసినిమా గురించి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, , నేడు సినిమా విడుదలై ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంగా ఆడుతోందని నిర్మాత భవాని కాసుల అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, మా చిన్న సినిమాకు అందరి సహకారం మరువలేనిదన్నారు. రోజురోజుకీ ప్రేక్షకుల ఆదరణ పెరుగుతోందని తెలిపారు.. కార్యక్రమంలో నటుడు అభినవ్ గోమఠం మాట్లాడుతూ, టీం అందరి శ్రమకు తగిన ప్రతిఫలం లభించిందని అన్నారు. హీరోయిన్ వైశాలి, రచయిత రాధాకృష్ణ, నటులు రోహన్‌రాయ్, మొయిన్ తదితరులు మాట్లాడారు.

# 'కలియుగం పట్టణం' సాంగ్ రిలీజ్

టాలీవుడ్‌లో ప్రస్తుతం న్యూ ఏజ్ ఫిల్మ్ మేకింగ్ కన్పిస్తోంది. కొత్తగా వస్తున్న టీం విభిన్న కథలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. కొత్త దర్శక,నిర్మాతలు, హీరోలు డిఫరెంట్ కాన్సెప్ట్‌లను ఎంచుకుంటున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తీక్, ఆయూషి పటేల్ హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కలియుగం పట్టణంలో'... అనే డిఫరెంట్ మూవీ రాబోతోంది.. కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిసునతన్నారు. ఈచిత్రానికి



కథ, డైలాగులు, దర్శకత్వం అన్ని బాధనయతలు రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ కలిసి సంయుక్తంగా ఈమూవీని నిర్మిస్తున్నారు.. మార్చి 22న ఈచిత్రం రాబోతోంది.. ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రలోనటిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమాలు రాలేదు.. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కటుంబ సమేతంగా చూడ దగ్గ చిత్రంగా రూపొందించారు. రీసెంట్‌గా మార్చి 22న విడుదల చేస్తున్నామని యూనిట్ రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక తాజాగా రిలీజ్ చేసిన జోజో లాలీ అమ్మ.. అనే పాటతో మదర్ సెంటిమెంట్ ఉంటుందని మేకర్స్ చెప్పేశారు.. ఈపాటను ప్రముఖ దర్శకుడు వశిష్ట విడుదల చేసి, ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు.. భాస్కరభట్ల సాహిత్యం , అనురాగ్ కులకర్ణి గాత్రం, అజయ్ అరసాద వినసొంపైన బాణీ ఇలా అన్నీ కలిపి మరో ట్రెండ్ సెట్టర్‌గా ఈ పాట వచ్చినట్టుగా అన్పిస్తోంది... ఈ మూవీ షూటింగ్ పూర్తయింది.. కడప జిల్లాలోనే షూటింగ్‌ను పూర్తిచేశారు. 45 రోజుల వ్యవధిలో సినిమా షూటింగ్ పూర్తయింది... ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. మార్చి 22న ఈచిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# బలమైన పాత్ర చేశా: రాశిసింగ్

**శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్.. నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది... స్నేహాల్, శశిధర్,కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టుకుంది.. మార్చి 1న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రాశిసింగ్ మీడియాతో మాట్లాడారు.**

**మీకు సినిమాలపై ఆసక్తి ఎపుడు కలిగింది?**

మాది రాయ్‌పూర్ .. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకున్నాను.. ఇండస్ట్రీలోకి వచ్చే ముందు ఏడాదిపాటు ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగం చేశాను.. అయితే చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది... చిన్నపుడే హీరోయిన్ అయిపోవాలని బలంగా కోరుకున్నాను (నవ్వుతూ). చాలా హార్డ్ వర్క్ చేసి సినిమాల్లోకి వచ్చాను.. సంతోష్ శోభన్‌తో నటించిన ప్రేమ్‌కుమార్ గత ఏడాది విడుదలైంది.. ఆహాలో పాపం పసివాడు చేశాను. ఇపుడు శివ కందుకూరిగారితో భూతద్దం భాస్కర్ నారాయణ చిత్రంలో నటించాను.. మేం మొదట్లో ముంబైలో ఉండేవాళ్లం... .ఇపుడు హైదరాబాద్‌కు షిఫ్ట్ అయిపోయాం... టాలీవుడ్ ఇండస్ట్రీ, హైదరాబాద్ నాకు చాలా నచ్చింది.. తెలుగులో మాట్లాడటం కూడ నేర్చుకున్నా.

**భూతద్దం భాస్కర్ నారాయణ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఈసినిమా హీరోయిన్‌కోసం చాలా కాలంగా అన్వేషిస్తున్నారు.. తెలుగు రావటంతోపాటు ఓ కొత్త అమ్మాయి కోసం ప్రయత్నిస్తున్నారు.. అలాంటి సమయంలో అనుకోకుండా ఈసినిమా ఆడిషన్‌కి వెళ్లా... డైరెక్టర్‌గారు అనుకున్న పాత్రలో నన్ను పర్ఫెక్ట్ ఛాయిస్‌గా అనుకున్నారు.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు లక్ష్మి... చాలా నాచురల్‌గా ఉంటుంది.. ఈ కథ విన్నపుడు షాకింగ్‌గా



అన్పించింది.. చాలా బలమైన పాత్ర నాది.. ఇందులో సస్పెన్స్, రొమాన్స్, పాటలు అన్నీ ఉన్నాయి.. ఇందులో రిపోర్టర్‌గా కన్పిస్తాను.. తర్వాత ఏం జరుగుతుందనే సస్పెన్స్ ఇందులో ఆద్యంతం ఉంటుంది.. క్లైమాక్స్ చివరి వరకూ ఎవరూ గెస్ చేయలేరు.. శ్రీచరణ్ మంచి పాటలు అందించారు.. ఇలాంటి మంచి ప్రాజెక్టు చేసినందుకు చాలా గర్వంగా ఉంది.

**శివ కందుకూరితో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

శివ చాలా గొప్ప వ్యక్తిత్వం ఉన్న హీరో... చాలా వినయంగా, ఓపికగా ఉంటారు.. వాళ్ల నాన్నగారు పరిశ్రమలో ప్రముఖ నిర్మాత అయినా, ఏ రోజు ఆయనలో ఆ యాటిట్యూడ్ కన్పించలేదు.. అందరినీ సమానంగా చూస్తారు. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా ఈసినిమా మాకు మంచి విజయాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది.

**నిర్మాతల గురించి చెప్పండి?**

చాలా యంగ్ ప్రొడ్యూసర్స్,,సినిమా అంటే పాషన్ ఉంది.. చాలా సపోర్ట్‌చేశారు.. రాజీపడకుండా ఖర్చు చేసి గ్రాండ్‌గా ఈచిత్రాన్ని నిర్మించారు.

**ఎలాంటి పాత్రలు చేయటానికి ఇష్టపడతారు?**

వైవిధ్యమైన పాత్రలు చేయాలని ఉంటుంది. ఇప్పటివరకూ, నేనుచేసిన పాత్రకు భిన్నమైంది.. రాబోయే ప్రసన్నవదనం సినిమాలో కూడ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. అన్నిరకాల పఆత్రుల చేసి మెప్పించాలని ఉంది.. మంచి ఎమోషనల్ లవ్‌స్టోరీ చేయాలని కూడా ఉంది.. కథ నచ్చితే గ్లామరస్ రోల్స్ చేయటానికి నేను సిద్ధమే.

# మన సైనికులకు సెల్యూట్ చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు. గాడ్‌బ్లెస్ ఎంటర్‌టైన్మెంట్ (కవీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు.. టీజర్, ట్రైలర్ ప్రమోషన్ కంటెంట్‌కు మంచిస్పందన వచ్చింది . ఈ చిత్రంమార్చి1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. .ఈ

## మెగాస్టార్ చిరంజీవి

నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ, అభిమానులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ వేడుకకు రావటం చాలా గర్వంగా ఉందన్నారు. సరిహద్దుల్లో ఉంటూ మనల్ని కాపాడే వారియర్స్ గురించిచెప్పటం నాకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారని, అది గుర్తొచ్చినపుడల్లా మనసు హృదయవిదారకంగా ఉంటుందన్నారు. ఆ దాడిలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళి అర్పించేలా, దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు మన భారత వైమానిక దళం చేసిన సాహసోపేతమైన యుద్ధమే ఈ సినిమా అన్నారు. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటు చేసుకుంది కాబట్టి సినిమా పరంగా పెట్టిన పేరు ఆపరేషన్ వాలెంటైన్ అని వరుణ్ చెప్పినపుడు చాలా సెన్సిబుల్‌గా ఉందని పించిందన్నారు.. దర్శకుడు ఈకంటెంట్‌ను అద్భుతంగా తీశాడని అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందని చెబుతుంటే చలా ఆనందంగా అన్పించిందని, ఇలాంటి సినిమాలు ఆడాలని, ముఖ్యంగా యూత్ చూడాలని అన్నారు. ఇలాంటి సినిమాలు చూస్తున్నపుడు దేశభక్తి ఉప్పొంగుతుందని అన్నారు. రియల్ హీరోస్‌కు ఒక సెల్యూట్‌గా ఈసినిమాను మనమంతా చూసి తీరాలన్నారు. టీంకు ఆల్ దిబెస్ట్ విషెస్ అని అన్నారు. కార్యక్ర మంలో హీరో వరుణ్‌తేజ్ మాట్లా డుతూ, అభిమానుల ప్రోత్సా హానికి, ప్రేమకు రుణ పడి ఉంటానని అన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని ఓ అద్భుతమైన కాన్సెప్ట్‌తో మన దేశ వైమానిక దళ వీరుల త్యాగాల్ని, గొప్పతనాన్ని చాలేలా ఎంతో గొప్పగా తెరకెక్కిం చారని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, తాను చిరంజీవిగారి అభిమానినని, నాకు తెలిసింది ఆయనే అని, ఆయన స్ఫూర్తి తోనే సినిమాల్లోకి వచ్చా నని తెలిపారు. వరుణ్ నా సోల్‌మేట్ అని అన్నారు. ఈసినిమా కోసం ఆయనచేసిన సపోర్ట్ మర్చిపోలేనిదని తెలిపారు. కార్య క్రమంలో చిత్ర దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ, చిరం జీవి గారు వచ్చి మమ్మల్ని బ్లెస్ చేయటం గౌరవంగా ఉందని, చాలా బలాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో నాగేంద్రబాబు, ప్రముఖ దర్శకుడు సాగర్‌కె.చంద్ర, దర్శకుడు కరుణకుమార్ మాట్లాడారు.




# ప్రేక్షకులకు ధన్యవాదాలు

## 'సిద్ధార్థ్‌రాయ్' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్‌లో టీం

యంగ్‌హీరో దీపక్ సరోజ్ హీరోగా అరంగేట్రం చేసిన చిత్రం 'సిద్ధార్థ్‌రాయ్'. వి.యశస్వీ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. తన్వినేగి హీరోయిన్‌గా నటించింది.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా టీం సక్సెస్‌మీట్ నిర్వహించింది..



దర్శకుడు మాట్లాడుతూ, ఈసినిమాను ఆరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు.అన్ని ప్రాంతాల నుంచి పాజిటివ్ టాక్ వచ్చిందన్నారు. ఈ వీకెండ్ మా సినిమా మరింతగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని భావిస్తున్నామని తెలిపారు. సినిమాకు చాలా మంచిస్పందన వస్తోందన్నారు. యూత్ బాగా కనెక్ట్ అయ్యారని తెలిపారు. ఒక యూనిక్ బ్లెండ్‌తో సినిమా ఉందన్నారు. మా సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ, దర్శకుడి విజన్‌కు ప్రేక్షకులు బాగా ఇష్టపడ్డారని తెలిపారు. ఇది రెగ్యులర్ సినిమా కాదని, ఒకొత్త కథను చూడాలనుకునే ప్రేక్షకులను అద్భుతంగా అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ తన్వి నేగి,సహనిర్మాత ప్రదీప్ పూడి తదితరులు మాట్లాడారు.

# 'మా ఊరి రాజారెడ్డి' ట్రైలర్ రిలీజ్



నిహాస్, వైష్ణవి కాంబినేషన్‌లో రవి బాసర దర్శకత్వంలో ఆర్‌ఎస్ మూవీ మేకర్స్‌పై రజిత రవీందర్ ఎర్ర , సునీత వెంకటరమణ అయిత నిర్మాతలుగా నిర్మి స్తున్న చిత్రం 'మా ఊరి రాజారెడ్డి' . ఈసినిమాకు సంబంధించి విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కుమంచి స్పందన వచ్చింది. సోమవారం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. మార్చి 1న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. మా ఊరి రాజా రెడ్డి అనే సినిమా దివంగత రాజారెడ్డిని గుర్తుకు చేసేలా ఉంటుందన్నారు. ఆయన అంచెలంచెలుగా రాజకీయాల్లో ఒక నిష్ణాతుడుగా ఎదిగిన కథను మన ముం దుకు తీసుకొస్తున్నారని తెలిపారు. ఆయన మంచితనానికి నిదర్శనంగా ఈ చిత్రాన్ని నిర్మించటం ఆనదంగా ఉందన్నారు. ఈచిత్రంలో నటించిన వారికి, సాంకేతిక నిపుణులు అందరూ నిర్మల్ ప్రాంతానికి చెందినవారు కావటం ఆనందదాయక మన్నారు. కార్యక్రమంలో నిర్మాత వెంకటరమణ, హీరో నిహాన్, హీరోయిన్ వైష్ణవి, కో డైరెక్టర్ రవీంద్ర సిద్ధాం ప్రసంగించారు.



# వీటితో చేతులు మృదువుగా..



ఇంటి పని, వంట పని, గినెలు తోమడం, బట్టలుతకడం.. వంటి రోజువారీ పనులు కారణంగా పదే పదే చేతులు నీళ్లలో నాని మరింత పొడిగా తయారవుతాయి. ఫలితంగా దురద, మంట పుట్టడం, అలర్జీలు. వంటి సమసనయలొచ్చే అవకాశం ఉంది.



మరి, వీటి నుంచి బయటపడాలంటే ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో స్క్రబ్స్ తయారుచేసుకొని వాడితే ఫలితం ఉంటుందంటున్నారు సౌందర్య. లభించే కొన్ని పదార్థాలతో స్క్రబ్స్ తయారుచేసుకొని వాడితే ఫలితం ఉంటుందంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, చేతులినన తేమగా, కోమలంగా మార్చే ఆ న్యాచురల్ స్క్రబ్స్ ఏంటో తీలుసుకొని, మనమై ట్రై చేసేద్దామా..!

✦ ఓట్‌మీల్ పొడితో..

టేబుల్‌స్పూన్ ఓట్‌మీల్ పొడి, అర టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె.. ఈ రెండింటినీ బాగా కలుపుకొని చేతులు, మణికట్టుపై ఆస్క్రలా అప్లై చేసుకోవాలి. పావుగంట పాటు అలాగే ఉంచుకొని ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఓట్‌మీల్ చర్మానికి తేమనందించి కోమలంగా మార్చుతుంది. ఈ ప్యాక్‌ను రోజూ ప్రయత్నించవచ్చు.

✦. ఓట్‌మీల్ పొడిని ఇలా కూడా ఉపయోగించుకోవచ్చు. ఒక టొమాటోను మధ్యలోకి రెండు ముక్కలు చేసి. ఒక ముక్కను ఓట్‌మీల్‌లో పొడిలో అద్దాలి. ఒక చేతిపై, మణికట్టుపై పదిహేను నిమిషాలు పాటు మర్దన చేయాలి. ఆపై మరో టొమాటో ముక్కను ఇంతకుముందులాగే ఓట్‌మీల్ పొడిలో ముంచి మరో చేతిపై రుద్దుకోవాలి. ఆపై చల్లటి నీటితో కడిగేసుకుంటే సరి.

✦ రెండు టేబుల్‌స్పూన్ల చక్కెరలో ఐదారు చుక్కల మిటమిన్ 'ఇ' నూనె వేసి బాగా కలుపుకోవాలి. దీన్ని చేతులు, మణికట్టుపై అప్లై చేసి రెండు నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆ తర్వాత గోరువెచనచటి నీటితో కడిగేసుకోవాలి. విటమిన్ 'ఇ' డ్యామేజ్ అయిన చర్మాన్ని రిపేర్ చేసి తిరిగి ప్రకాశవంతంగా మార్చుతుంది.

✦. టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె, టేబుల్‌స్పూన్ తేనె, పావు కప్పు చక్కెర, పావు కప్పు ఉప్పు, కొన్ని చుక్కల నిమ్మరసం.. వీటన్నింటినీ ఒక గిన్నెలో తీసుకొని బాగా కలుపుకోవాలి. ఇలా తయారైన స్క్రబ్‌ని గాలి చొరబడని జార్‌లో నిల్వ చేసుకోవచ్చు. రోజూ కొద్దిగా ఈ స్క్రబ్ మిశ్రమాన్ని తీసుకొని చేతులకు, మణికట్టుపై నిమిషం పాటు రుద్దుకొని, గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది.

✦. ఇంట్లో లభించే పండ్లతోనే అప్పటికప్పుడు స్క్రబ్స్ తయారుచేసుకొని



ఉపయోగించచ్చు. ఉదాహరణకు ఇంట్లో ఉండే అరటిపండ్ల ముక్కలు, మామిడి పండు ముక్కలు లేదంటే దాని తొక్కను కూడా ఉపయోగించచ్చు. ఇలా వీటిని చక్కెరలో అద్ది.. దాంతో చేతుల్ని స్క్రబ్ చేసుకోవచ్చు. ▫

# కేన్సర్‌పై పెద్ద పోరాటమే చేశారు !

కేన్సర్.. ఆ పేరు వింటేనే కళ్లల్లో భయం, మాటల్లో వణుకు, గుండెల్లో దడ.. మృత్యువు వెంటాడుతున్నట్లే అనిపిస్తుంది. అలాంటిది.. ఆ రక్కసి కోరల్లో చిక్కుకున్నా..ధైర్యంగా ఎదుర్కొని.. దాన్ని జయించడమే కాదు, ఆ పోరాటాన్ని చెబుతూ మరింత మందికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సెలెబ్రిటీలు. వీళ్ల గెలుపు గూర్చి తెలుసుకుందా.

**బాధితురాల్ని కావానుకోలేదు - హంసానందిని....**

సంతోషాల్ని ఎంత ఆనందం ఆ స్వీకరిస్తామో, కష్టాలను దాటేయడానికి అంతే సానుకూలత ప్రదర్శించాలి. అప్పుడే ప్రతికూల పరిస్థితుల్నీ ధైర్యంగా ఎదుర్కోగలం అంటోంది టాలీవుడ్ నటి హంసానందిని. తాను రొమ్ముక్యాన్సర్ బారి నుంచి ఎలా బయటపడిందీ చెబుతోందిలా.. చిన్న జ్వరం వస్తేనే.. మణికిపోతాం. అలాంటిది ప్రాణాంతకరమైన కేన్సర్ అని తెలిస్తే? నాకైతే ప్రపంచమే చీకటిగా మారిపోయింది. ఎన్నో భయాలు.. ఆందోళన, ఏ పనీ చేయలేని ఒత్తిడి చుట్టుముట్టేశాయి. పద్దెనిమిదేళ్ల క్రితం మా అమ్మ కూడా ఈ మహమ్మారితో పోరాడి ఓడి పోయింది. ఆ గాయం



తాలూకు చేదు జ్ఞాపకాలు ఇంకా నన్ను వెంటాడుతూనే ఉన్నాయి. ఈలోగా 2020లో రొమ్ములో గడ్డ వస్తే పరీక్ష చేయించా. గ్రేడ్ 3 కార్సినోమా అన్నారు వైద్యులు. మొదట షాకయ్యా క్రమంగా నాకు నేనే ధైర్యం చెప్పుకొని ఎలాగైనా దాంతో పోరాడాలనుకున్నా. చికిత్స మొదలయ్యాక భరించలేని నొప్పులు, జుట్టంతా రాలిపోయింది. ఈ బాధలన్నీ పంటి బిగువునే భరించా. ఇలా తొమ్మిది కీమో థెరపీలూ, సర్జరీ పూర్తవడంతో 'హమ్మయ్య .. బతికి బయటపడ్డా అని ఊపిరి పీల్చుకున్నానో లేదో ఆ వెంటనే ఇంకో పిడుగు పడింది. భవిష్యత్తులో మరో రొమ్ముకి కూడా క్యాన్సర్ సోకే ప్రమాదం 70 శాతం ఉందనీ, అది వంశపారంపర్యంగా వచ్చేది కాబట్టి మరికొన్ని చికిత్సలు అవసరమనీ చెప్పారు. దాంతో మళ్లీ 7 కీమోలు, శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది.ఈదశల్ని దాటడం అంత సులువైన విషయమేమీ కాదు. జీవితర జీవితంలో ప్రతి నిమిషాన్ని ఆస్వాదిస్తూ, ఇదే చివరి నిమిషం అనుకుంటూ.. బతికేస్తే చాలని నిర్ణయించుకున్నా. క్యాన్సర్ వంశచరిత్రలో ఉన్నా లేకున్నా, తరచూ నివరణ పరీక్షలుచేయించుకోవడం మంచిది.

**జీవితాన్ని కొత్తగా చూస్తున్నా - మనీషా కోయిరాలా**

ఉత్తరాది, దక్షిణాది చిత్రసీమల్లో మెరిసి, దివా అనిపించుకుంది మనీషా కోయిరాలా. కెరియర్‌లో దూసుకెళుతున్న సమయంలో ఒవేరియన్ క్యాన్సర్ బారిన పడ్డ ఆమె అదే అందమైన చిరునవ్వుతో తిరిగొచ్చింది. నాలాంటి సీరియస్ కేస్‌ని ఇంతకుముందు డీల్ చేశారా? క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లాక డాక్టర్‌ని అడిగిన ఏకైక ప్రశ్న ఇది. ఆయన అవును అన్నాకే నాకూ బతుకుతానన్న ఆశ చిగురించింది. అందరిలాగే క్యాన్సర్ అనగానే నేనూ చనిపోవడం ఖాయం అనుకున్నా. పైగా నాది అడ్వాన్స్‌డ్ దశ. చివరి రోజుల్లో ఉన్నా అనుకున్నాక జీవితాన్ని వృథా చేశా అనిపించింది. పదో తరగతి పూర్తయిందో లేదో రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టా. మోడలింగ్, సినిమాలు అన్నిచోట్లా విజయాలే. ఈ రోజు



అమెరికాలో ఉండే రేపు మరోచోట.విరామమేలేకుండా పరుగులు తీశా. అప్పుడు నన్ను నేను సంతోషంగా ఉంచుకోవడానికి నాకు కనిపించిన దారి 'ఆల్కహాల్'. దాని కారణంగా అయినవాళ్లు దూరమయ్యారు. అపజయాలు పలకరించాయి. అయినా నేను మారలేదు. దీనికితోడు వైవాహిక జీవితమూ విఫలమైంది. ఐవీఎఫ్, ఒంటరి జీవితం..అప్పటికీ నా శరీరం చిన్న చిన్న సూచనలు ఇస్తూనే ఉంది. నేనే పట్టించుకోలేదు. క్యాన్సర్ బయటపడ్డాక అందరికీ వీడ్కోలు కూడా పలికా. చివరి



ప్రయత్నంగా అమెరికా వచ్చా. ఎంత ధైర్యంగా ఉన్నా వరుస కీమోథరపీలు, మారిన రూపం,నొప్పి భరించలేక చనిపోవడమే మేలని ఏడ్చేసేదాన్ని. ఆ సమయంలో నన్ను నడిపింది చిన్న చిన్న ఆనందాలే. జీవితాన్ని కొత్తగా ఆస్వాదిస్తున్నా. ఆరోగ్యానికి విలువివ్వండి. పోరాడకుండా ఓటమినిఒప్పుకోవద్దు. ఈ తరానికి నా సలహా ఇది.

**.ఇప్పడిది మరోజన్మ - తాహిరా కశ్యప్** రచయిత్రి, ప్రొఫెసర్, లఘుచిత్రాలడైరెక్టర్‌గా..ఇద్దరు పిల్లల బాగోగులతో క్షణంతీరిక లేనిజీవితం గడుపుతోంది 35 ఏళ్ల తాహిరాకశ్యప్.అలాటి సమయంలో..డాక్టర్ చెప్పినో చేదు మాట ఏడాదిపాటూ ప్రపంచాన్ని తలకిందులు చేసింది. ఆ తర్వాత..? ఆ మౌనాన్ని బద్దలుకొట్టాలనే నిర్ణయానికొచ్చింది తాహిరా. తనకి క్షీర నాళాల్లో క్యాన్సర్. అంటేఒక రకం రొమ్ముక్యాన్సర్.దీనిపై తను పోరాడుతూ తోటి మహిళల్లో అవగాహణ తీసుకురావానుకుంది. ఆ సమయంలో ఆమె భర్త ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా తనకు అండగా నిలిచాడు. ఇద్దరూ హైస్కూల్ నుంచీ స్నేహితులు. ఆమె కథ రాస్తే, అతనుతెరపై నటించేవాడు. ఆమె డైరెక్టరైతే అతను హీరో అయ్యాడు. కష్టకాలంలో తను నాకు తోడుగా ఉన్నట్టే ఇప్పుడు నేను తోడుగా ఉండాలనుకుంటున్నా అంటూ ఓ పాడ్ కాస్ట్‌లో చెప్పుకొచ్చాడు ఆయుష్మాన్.ఇక తాహిరా.. స్టేజ్ జీరోలో ఉండగా నాలో క్యాన్సర్ ఉనికి బయటపడింది. క్యాన్సర్ విస్తరించ దానేఇకి ముందు దశ ఇది. చికిత్సలో ఉండగా నాలో క్యాన్సర్ ఉనికి బయటపడింది. క్యాన్సర్ విస్తరించడానికి ముందు దశ ఇది. చికిత్సలో భాగంగా కుడిరొమ్ముని తొలగించారు. ఈ క్రమంలో.. మహాయాన బౌద్ధంలోని నిచిరెన్ విధానాలు నాకు దీనిపై పోరాడే శక్తినిచ్చాయి. నా వ్యాపకాలు ఎటూ ఉన్నాయి. నెమ్మదిగి కోలుకున్నా. ఇప్పుడు నాకు 39 ఏళ్లు. గతంలో కంటే ఎక్కువగా నన్ను నేను ప్రేమించు కుంటున్నా. శక్తిమంతంగా మారా నాకిది 2.0 అనుకోండి. ఓ సినిమాకి దర్శకత్వం వహించా, మరిన్ని పుస్తకాలు రాస్తున్నా. మన శరీరంలోని మార్పులని గమనించు కోవాలి. అనూనం వస్తే పరీక్షలు చేయించుకోండి. ఇంతకు మించి ముందు జాగ్రగతనత మరొకటి లేదు అంటోంది తాహిరా.

**వాడి ఆశే.. బతికించింది.. సోనాలీ బెంద్రే..**

జీవితంలో అక్కర్లేని ఎన్నో విషయాల వెనక పరుగులు పెడతాం. కానీ మన ఆరోగ్యం అన్నింటికంటే ముఖ్యమని అప్పుడు తెలుసుకోలేం అంటూ స్టేజ్ 4 దశలోని (మెటాస్టాటిక్) క్యాన్సర్‌ని తన సంకల్ప బలంతో జయించిన తీరుని వివరించింది నటి సోనాలీ బెంద్రే. స్టేజ్ 4. బతకడానికి 30 శాతమే ఛాన్స్ ఉందని డాక్టర్లు అన్నప్పుడు నా పరిస్థితిఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పైగా క్యాన్సర్ అని టైప్ చేస్తే ఇంటర్‌నెట్‌లో బోలెడు సామాచారం. అందులో ఏది, ఎంతవరకూ వాస్తవమో తెలియదు. ఇవన్నీ నా పన్నెపండేళ్ల కొడుకు చదివి ఎక్కడ బాధపడతాడో అన్న భయం నన్ను అన్నింటి కంటే ఎక్కువ వేధించేది. వాడి కళ్లలో నాపై పెట్టుకు ఆశే నన్ను బతికించింది. అత్యాధునిక వైద్య విధానాలూ, నా కుటుంబ సభ్యు సహకారం నా సంకల్పనికి తోడు నిలిచాయి. చికిత్సలో భాగంగా సర్జరీ చేశారు.



24 గంటల్లో నువ్వు నడిచి.. ఆస్పత్రి నుంచి బయటపడాలి అన్నారు వైద్యులు. ఎందుకంటే అక్కడ ఎక్కువ సేపు ఉంటే ఇన్‌ఫెక్షన్లు సోకుతాయి. అది నా ప్రాణాంతకం కాబట్టి, కానీ అది అంత తేలిక కాదు. 24 అంగుళాల కోత పెట్టారు. ఎలా నడవాలి? ఐవిని చేతికి తగిలించుకుని అలాగే చెప్పడానికి బిసి ఎసి అంటాం కదా! నా విషయంలో బిసి, ఎసి అంటే బిఫోర్ క్యాన్సర్.. ఆఫ్టర్ క్యాన్సర్ అని. నా శరీరంపై ఉనసన కత్తిగాటుని చూసినప్పుడల్లా క్యాన్సర్‌తో నేను చేసిన పోరాటమే గుర్తుకొస్తుంది. అయితే క్యాన్సర్ తగిపోతే దాని జయించినట్టు కాదు ఆరోగ్యకరమైన జీవనశౌలిని జీవితాంతం అనుసరించాలి అనే సోనాలి ప్రస్తుతం టివి షోలకు జడ్జిగా వ్యవహరిస్తోంది. ఒక వరునచవల్ బుక్ క్లబ్‌నీ నడుపుతోంది. ▫

# అందమైన పీచులు

వంటింట్లో ప్రతి వస్తువునీ ఇష్టంగా, పొందిగ్గా సర్దుకొనే ఇల్లాలికి అంటునఅ తోముకొనేపీఉకుని చూస్తే మాత్రం ఎకనకడలేని చిరాకూ పుడుతుంది. మీరూ అదే బాపతా! అయితే ఈ ప్రత్యేకమైన పీచులు మీకోసమే! రంగుల్లో పండ్లఆకృతిలో వచర్చిన స్క్రూబ్బరుట్ల చూడముచ్చటగా ఉంటయి. ఇవి మురికిని తేలిగ్గా తొలగించడంతోపాటు యాంటీమైనరకోబియల్



గుణాలు ఉండటంతో క్రిములని వ్యాపించకుండా చూస్తాయట. తోమిన తర్వాత ఎంచక్కా అరబెట్టుకోవచ్చు. వీలుగా పిటిని రూపొందించారు.



భూమిలో తేలిగ్గా కలిసి పోయే బయో డిగ్రేడబుల్ రకాలు కావడం వీటికున్న మరో ప్రత్యేకత. ▫

# సర్దుకుందామిలా..

ఇంటిని శుభ్రం చేయాల్సిన రోజు వస్తుందంటే చాలు.. మహిళల్లో కంగారు మొదలవుతుంది. ఉద్యోగినుల పరిస్థితి అయితే మరింత దారుణం. దీనికి కారణాలేవైనా కొన్ని మెలకువలు పాటిస్తే మాత్రం ఆ పని సులువే అంటారు నిపుణులు

**. వారికి ఇచ్చేయండి..**

కొందరికి ఏ వస్తువులైనా పడేయాలంటే మనసొప్పదు. వంటపాత్రైనా, దుస్తులైనా సరే.. వాటినస్సలు వాకపోయినా సరే ఎవరికీ ఇవ్వడానికి ఒప్పుకోరు. కొందరు తల్లులైతే పిల్లల దుస్తులూ, బొమ్మలను జ్ఞాపకాలుగా చెబుతూ ఏళ్లతరబడి పోగేస్తుంటారు. ఏ జ్ఞాపకమైనా ఒకటీ, రెండు బాగుంటాయి. లెక్కకు మించితే ఇల్లంతా గందరగోళం. ఒకవేళ అదే కారణమైతే అమ్మ చీర, బుజ్జాయి మొదటిసారి వేసుకున్న డ్రెస్ వంటివాటిని చక్కగా ఫ్రేమ్ చేయించి గోడకు తగిలించండి. ఎప్పుడూ కళ్లముందు కనిపిస్తాయి. లేదంటే ఇలా ఓ రెండు మూడింటిని మీ దగ్గర పెట్టుకోండిచాలు. మిగిలిన అవసరమున్న వారికి ఇచ్చేయండి. అప్పుడు షెల్ఫ్‌లన్నీ ఖాళీ అవుతాయి. మిగిలినవాటిని ఎంచక్కా అమర్చుకోవచ్చు.



**సోటరేజ్ బాక్సులతో..** అవసరమున్నా లేకున్నా కనిపించిందల్లా కొని ఇంటిని నింపేసానతరు.చాలామందే కానీ, కొన్ని సార్లు అవి తమ దగ్గర ఉన్న విషయమూ వారికి జ్ఞాపకం ఉండదు. ఈ పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే.. ఆర్గనైజింగ్, స్టోరేజ్ బాక్సులు కొనండి. వీటిపై ఒక్కసారి పెట్టుబడి పెడితే.. ఏళ్లపాటు సులువుగా వాడుకోవచ్చు. సౌకర్యం కూడా. అయితే, ఇవి ఒకే రంగులోనో, ఒకే తరహాలో ఉంటే చూడ్డానికీ బాగుంటాయి. మదులూ, స్టేషనరీ, బ్యూటీ ఉత్పత్తులు పిల్లల యాక్సెసరీలను వేటికవే సర్దేయండి. ఏ వస్తువు ఎందులో ఉందో లేబులింగ్ చేసుకుని పెట్టుకోండి. దీంతో ఏది అవసరముందో దాన్నే బయటకు తీసి వాడుకుంటారు. శుభ్రం చేయాల్సి వచ్చినప్పుడూ అదే సూత్రాన్ని పాటిస్తే సమయం కలిసి వస్తుంది. శ్రమా ఉండదు. మడత పెట్టేవరకూ చాలా మంది ఇళ్లల్లో ఉతికిన దుస్తులే కుప్పలుగా పోసి ఉంటాయి. వాటిని మడతపెట్టే సమయం ఉండకపోవడమే ఓ కారణం. ఇలాంటప్పుడు వాటిని మంచాలమీదో, సోఫాల మీదో వేసి ఉంచేయకుండా ఆరినవాటిని ఓ పెద్ద బాస్కెట్ పెట్టి అందులో వేసేయండి. సమయం ఉన్నప్పుడు ఒక్కక్కటిగా ఫోల్డ్ చేసి షెల్ఫ్‌లో పెట్టేయొచ్చు. అప్పుడీ పని మీకు శ్రమ అనిపించదు. ▫

# రుచితో చికెన్ పచ్చడి

చికెన్ పచ్చడి చేసుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలి. మొదటిది చికెన్-బోన్‌లెస్ చికెన్ పచ్చడి చాలా బావుంటుంది. ఎముకలు లేని కోడిమాంసాన్ని ఎంచుకోవాలి. మొదట ముక్కలు కడిగి టిష్యూ పేపర్‌పై ఉంచి ఆరనివ్వాలి. సాధ్యమైనంత వరకు అన్ని ముక్కలూ ఒకే సైజులో ఉండేలా చేసుకోవాలి. కొన్ని పెద్దవి, మరికొన్ని చిన్నవి తీసుకుంటే వేయించేటప్పుడు చిన్నముక్కలు మరీ గట్టిగా అవుతాయి. లేదా మాడిపోతాయి. దాంతో పచ్చడి రుచి మారి పోతుంది. ముక్కలకు అల్లం వెల్లుల్లి ముద్ద, పసుపు, ఉప్పు. కారం పట్టించి పక్కన పెట్టుకోవాలి. నూనె బాగా కాగిన తరువాత ముక్కలు వేసి వేయించాలి. అలాగేముక్కలు వేశాక మంటను చిన్న పెట్టాలి. ముక్క బయటి వైపు అంతాక్రిస్పీ మంటను చిన్న పెట్టాలి. ముక్క ఒయటి వైపు అంతా క్లిస్పీ అయేంద్యవరకు వేయించుకోవాలి. లేకపోతే పచ్చడి పాడవుతుంది. చికెన్ ముక్కలు ఫ్రై చేసిన నూనెలోనే అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేంచాలి. ఇప్పుడు మసాలా జత చేయాలి. మసాలా దినుసులు



వాడాలి కానీ గరంమసాలా పొడి వద్దు యాలకులు, లవంగాలు, జీలకర్ర. దాల్చిన చెక్క , అవాలు మెంతులను వేయించుకోవాలి. కావాలనుకుంటే గసగసాలు వేసుకోవచ్చు. పచ్చడి నుంచి నూనె పైకి తేలేటప్పుడు స్టవ్ ఆఫ్ చేయాలి. చల్లారిన తర్వాత నిమ్మరసం కలపాలి. కారానికి బదులు ఎండుమిర్చి వాడుకోవచ్చు. ఎండుమిర్చితోపాటు మిరియాల కూడా వేసుకుంటే ప్రత్యేకమూన రుచి వస్తుంది. నిమ్మరసం బదులు ఆమ్‌చూం పొడినీ వాడుకోవచ్చు. చికెన్ ఫ్రై చేసే నూనెలో మొదట కొన్ని వెల్లుల్లి రెబ్బలు కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. నిల్వ పచ్చడి కాకుండాతక్కువ మోతాదులో అప్పటికప్పుడే కావాలనుకుంటే నూనెలో కరివేపాకు కూడా వేసుకోవచ్చు. రిఫైండ్ ఆయిల్‌కు బదులుగా నూవ్వుల నూనె వాడితే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ▫

# తలనొప్పిని తగ్గించే పరిమళాలు..

**ఇంట్లో పిల్లలతో, ఆఫీసు పనితో తలనొప్పి సర్వ సాధారణం. విశ్రాంతి కోసం ఏదో బామ్‌ను రాసేస్తుంటాం. అలా కాకుండా కొన్ని పరిమాళాలతోనూ తలనొప్పి దూరం చేయొచ్చు అట. అదెలాగంటారా!**

✦. చాలామంది తలనొప్పికి ఓ టాబ్లెట్ వేసి ముసుగు కప్పి నిద్రపోతుంటారు. దీనికి బదులుగా, కొన్ని చుక్కల లావెండర్ నూనెను వేడినీటిలో వేసి నోరు, కళ్లు మూసి ఆవిరి పీల్చుకోవాలి. దీని పరిమళం ఒత్తిడినీ తద్వారా విచ్చే తలనొప్పి



తీవ్రతనూ తగ్గిస్తుంది.

✦. పుదీనా ఎసెన్షియల్ ఆయిల్‌ను అరోమాథెపీలో తలనొప్పితో పాటు నరాలు, కండరాల నొప్పికి ఉపయోగిస్తారు. దీన్ని నుదుటిపై రాయడమో, వాసన చూడటమో చేస్తే.. తలనొప్పి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది.

✦. చర్మ సౌందర్యానికి ఉపయోగించే రోజ్‌మేరీ ఆయిల్ కూడా ఉపశమనం అందిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఒత్తిడిని తగ్గించి ప్రంశాతతను కలిగిస్తాయి.

✦. టెన్షన్‌లో ఉన్నప్పుడు కూడా తలనొప్పి ఎక్కువ వస్తుంటుంది. అలాంటప్పుడు చమేలీ ఆయిల్ బాగా పనిచేస్తుంది. అందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆందోళన, ఒత్తిడిని తగ్గించి విశ్రాంతిని అందిస్తాయి. ▫

# కరుణించే దైవం వరుణుడు



ఆధ్యాత్మికం

సకల జీవరాశికీ మేలు చేసేది భగవంతుడు ఒక్కడే. కరువు కాటకాలు సంభవిస్తే దేవుడికే మొర పెట్టుకుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు.కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణించేది వరుణుడే. ఈ లోకాన్ని సదా సంరక్షించే వరుణదేవుడికరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే.. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్షనయంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని,. వాటితో విశ్వాన్ని గమనిస్తూ, ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తాడని పురాణ కథలు చెబుతున్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదీరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణఃప్రచోద యాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు, వరుణుడి సంతానం వరుణ దేవుడు చతుర్భుజాలతో ధ్నమిస్తాడు. భక్తితో ప్రార్థిసేఓనత ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టి, అనావృష్టి ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరతాయి. ▫

# విడిపోవాలనుకుంటున్నారా ?

**ఆలుమగల బంధంలో అపోహలు, అపార్థాలు, అహాలకు చోటిస్తే ఎంతటి చిన్న వివాదమైనా సరే, సర్దుబాటులేని సమస్య అవుతుంది. ఇరువురినీ దూరం చేసేంత పెద్దదవుతుంది. ఇలాంటప్పుడు విడాకులే పరిష్కారం అనుకునేవారికోసం కలిసుండేందుకు నిపుణులు చెబుతోన్న చిట్కాలివి..**



● ఈ రోజుల్లో ఉద్యోగాలు చేసే భార్యాభర్తలు ఎక్కువే. బాధ్యతలు, పని ఒత్తిడి వంటివి ఎదుటివారికి సమయం కేటాయించే, పట్టించుకునే విషయంలో ఉదాసీనతకు కారణం అవ్వొచ్చు. కానీ అతలివారిలోనేమో ఈ తీరు అనుమానాలకూ, అపార్థాలకూ దారితీయొచ్చు. దీర్ఘకాలంలో ఇది మీ బంధాన్నీ బీటలు వార్చే ప్రమాదమూ ఉంది. అలాకాకూడదంటే.. ముందు మీ పరిస్థితిని అవతలివారికి అర్థమయ్యేలా చెప్పండి. తర్వాత కలిసి కూర్చుని ఇద్దరికీ అనువైన సమయమో, రోజో మీకోసం కేటాయించుకోండి. ఇది ఇరువురి పైనా ఒత్తిడి తగ్గిస్తుంది. అలాగని దానికే ఫిక్స్ యిపోకుండా ఎప్పుడు సమయం ఉంటే అప్పుడు.. సరదాగా ఏ కాఫీ దుకాణానికో, పార్కుకో వెళ్లి రండి. మనసెంత హాయిగా ఉంటుందో !

● కొందరు తమకెంత ప్రేమున్నా దాన్ని ఎదుటివారికి సరిగా వ్యక్తపరచలేరు. ఇది కూడా కొన్నిసార్లు సమస్యలకు కారణం కావొచ్చు. ఎప్పుడైనా దంపతుల మధ్య అలకలు ఎదురైతే ఎడమొహం, పెడమొహంగా ఉండకండి. కాస్త ప్రేమ చూపించండి. దానికి ఎంతటి కోపాన్నైనా మంచులా కరిగించే శక్తి ఉంది. చేతిలో చేయ్యేసి అభద్రతను దూరం చేసేలా భరోసా ఇవ్వడం, హత్తుకోవడం, ఓ చిన్న ముద్దు, ఆశ్చర్యపరిచే చిన్నకానుక.. వంటివన్నీ మీ బంధాన్ని శాశ్వతం చేస్తాయి. మీ సమస్యల్ని దూరం చేస్తాయి. ▫

# సిరీస్ స్వీప్‌చేసిన టీమిండియా



## 192 పరుగుల టార్గెట్ ఛేదించి 3-1తో ఐదు టెస్టుల సిరీస్

**రాంచి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసంచేసుకుంది. నాలుగో టెస్టులో 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యం ఛేదించింది. విజయానికి మరో 70 పరుగులు అవసరమైన దశలో ఐదు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శుభ్‌మన్‌గిల్, ధ్రువ్‌జురెల్‌ను ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టుకు విజయం అందించారు. దీనితో ఐదు మ్యాచ్‌లు సిరీస్‌లో భారత్ నాలుగు మ్యాచ్‌లు ముగిసేస రికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి మ్యాచ్‌లో భారత్ గెలిచినా, ఓడినా, డ్రాచేసుకున్నా సిరీస్ వశమైనట్లే. నాలుగో టెస్టులో బాధ్యతాయుతంగా ఆడిజట్టు విజయంలో కీలకపాత్రపోషించినయ ఉవ ఆటగాడు వికెట్‌కీపర్‌ధ్రువ్ జురేల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 40 తో నాలుగోరోజు ఆటప్రారంభించిన టీమిండియా ఒకదశలో 84/0తో నిలిచింది. స్వల్ప వ్యవధిలో రోహిత్‌శర్మ 55, యశస్విజైస్వాల్ 37, రజత్‌పటీదార్, రవీంద్రజడేజా నాలుగు, సర్ఫరాజ్‌ఖాన్‌లు పరుగులే లేకుండా ఔట్ కావడంతో 120 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. స్పెషలిస్టు బ్యాటర్లు శుభ్‌మన్‌గిల్; ధ్రువ్ జురెల్‌లు మాత్రమే ఉన్నారు.

దీనితో వీరిద్దరిన ఔట్‌చేసి మ్యాచ్ లాగేయాలని ఇంగ్లండ్ చూసింది. కానీ ఇంగ్లండ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అబేధ్యమైన ఆరవ వికెట్‌కు 72 పరుగులుజోడించిన ఈ యంగ్ బ్యాటర్లు టీమిండియాకు సిరీస్ విజయాన్ని అందించారు. శుభ్‌మన్‌గిల్ 52, ధ్రువ్‌ఝురెల్ 39పరుగులతోనాటౌట్‌లు గా నిలిచారు. సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుమార్చి ఏడునుంచి ధర్మశాల వేదికగా జరుగుతుంది. ఇప్పటికే సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది. దీనితో ఆమ్యాచ్‌ఫలితంతో సంబంధంలేకుండా సిరీస్‌ను టీమిండియా దక్కించుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్‌ఖ్సు 353 ఆలౌట్, భారత్ తొలి ఇన్నింగ్స్ 307 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 145కే ఆలౌట్‌కాగా భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నష్టానికి 192 పరుగులచేసి టార్గెట్‌ఛేదించి సిరీస్ గెలిచింది.



## అంచనాలను మించిన యువ ఆటగాళ్లు

**-రోహిత్**

**రాంచి:** యువ ఆటగాళ్లతోకూడిన టీమిండియా టెస్టు సిరీస్‌లో అదరగొట్టింది. దూకుడుమీదున్న ఇంగ్లండ్‌ను నేలకు దించి వరుసవిజయాలు సాధించింది. యశస్విజైస్వాల్ సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్ వంటి యంగ్‌ప్లేయర్లు అంచనాలకు మించి రాణించారు. నాలుగో టెస్టు విజయం అనంతరం రోహిత్‌శర్మ జట్టుకూర్పుగురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. సీనియర్లు తిరిగి వచ్చినా జట్టు కూర్పుపరంగా ఒత్తిడికి లోనుకాబోమని రోహిత్ అన్నాడు. కఠినమైన టెస్టు సిరీస్‌లో మాప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నామని మాకుర్రాళ్లు సత్తా చాటారని, ఇంగ్లండ్‌నుంచి ఎదురైన సవాళ్లను తట్టుకుని గెలవడం చాలా సంతోషంగా ఉందని, మేం ఎలా ఆడాలని అనుకున్నామో అలాగే ఆడామని, కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించారని, కోచ్‌రాహుల్‌ద్రవిడ్ చేసిందొకటే వాళ్లకు స్వేచ్ఛనిచ్చి వాళ్ల ఆట వాళ్లను ఆడనిచ్చాం. వారు ఒత్తిడికి గురికాకుండాచూసుకోవడమే మా బాధ్యత అనుకున్నానని రోహిత్ అన్నాడు. ధ్రువ్ జురేల్ ఈమ్యాచ్‌ను మావైపు తిప్పాడన్నాడు. గిల్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని యశస్వి అంచనాలకు మించి రాణించాడని రోహిత్ అన్నాడు. యువ ఆటగాళ్లతో టీమిండియా నిండిపోయింది. కోహ్లీ సహా ఇతర సీనియర్లు వచ్చినా మాకేం ఇబ్బందిలేదు. జట్టులో మార్పుల గురించి మాపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగానిర్ణయాలు తీసుకుంటామని చివరి మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సా హంతో బరిలోకి దిగుతామని రోహిత్‌అన్నాడు.

# థాంక్యూ రోహిత్ భయ్యా.. రాహుల్‌సర్!

**-ధ్రువ్‌జురేల్ భావోద్వేగం**

**రాంచి:** ఇంగ్లండ్‌తోజ రిగిన టెస్టుసిరీస్‌లో రాంచి టెస్టులో ధ్రువ్‌జురేల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనపై నమ్మకం ఉంచినందుకు కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌లకు ధన్యవాదాలు తెలిపాడు. ఇంగ్లండ్‌తోమూడో టెస్టు సందర్భంగా రాజ్‌కోట్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. వికెట్‌కీపర్ బ్యాటర్‌గా తుదిజట్టులో చోటు దక్కించుకున్న యూపీ ఆటగాడు అరంగేట్రంలోనే



పర్వాలేదనిపించాడు. రాజ్‌కోట్‌లో కీపింగ్ నైపుణ్యంతోపాటు బ్యాటింగ్ మెరుపులనూ చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో మెరిసి రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ అవసరమే లేకుండా సహచరులు జట్టును గెలిపించారు. అర్ధశతకానికి నాలుగుపరుగుల దూరంలోనిలిచిన ధ్రువ్ నాలుగో టెస్టులోమాత్రం అద్భుతప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులుసాధించాడు. సెంచరీ చేజారినా అంతకంటే గొప్ప ఇన్నింగ్సే ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 52 నాటౌట్‌తోకలిసి జట్టుకు విజయం తెచ్చాడు. 39 పరుగులతో అజేయంగా నిలిచాడు. తద్వారా టీమిండియాను గెలిపించి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డు అందుకున్నాడు. ఈసందర్భంగా ఎక్స్ వేదికగా ఆనందం పంచుకుంటూ రోహిత్‌భయ్యా, రాహుల్‌సర్ ఈ కుర్రాడిని నమ్మినందుకు మీకు ధననయవాదాలు అంటూ వాళ్లిద్దరినీ ఆత్మీయంగా ఆలింగనంచేసుకున్న ఫోటోలు పంచుకున్నాడు. ధ్రువ్ జురేల్ తండ్రి కార్గిల్‌యుద్ధంలో పాల్గొన్నారు.



## ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి పాండ్యా రీఎంట్రీ!

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా నాలుగునెలల విరామం తర్వాత మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపిఎల్ 2024 ఆరంభానికి ముందు ఆతడు ముంబై వేదికగా జరుగుతున్న డివై పాటిల్ టి20 కప్ 2024లో రీఎంట్రీ ఇచ్చాడు. వన్డే వరల్డ్‌కప్‌లో పూణే వేదికగా బంగ్లాతోజరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ కాలికి గాయమైన హార్థిక్ కీలక సిరీస్‌లన్నింటికీ దూరం అయ్యాడు. ఎడమ కాలిమడమకు గాయం కావడంతో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న పాండ్యా కొద్దిరోజులపాటు బరోడాలోని కిరణ్‌మోరే అకాడమీలో శిక్షణ తీసుకన్నాడు. అక్కడ అన్న కృనాల్ పాండ్య,ఇషాన్ కిషన్‌లతో కలిసిశిక్షణ పొందాడు. బెంగళూరులోని ఎన్సీలో చేరి రిషబ్ పంత్‌తోకలిసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాడు. జాతీయ జట్టులోకి రావాలన్నా, ఐపిఎల్‌లు ఆడాలన్నా దేశవాళీలు తప్పనిసరి అని బిసిసిఐ ఆదేశించడంతో పాండ్యా డీవై పాటిల్ టి20 కప్‌లో ఆడుతున్నాడు. ఈటోర్నీలో రిలయన్స్‌వన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్థిక్ పాండ్యా టీమ్‌లో తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, విష్ణువినోద్‌లు ఉన్నారు. వీళ్లంతా ఐపిఎల్‌లోముంబయి ఇండియన్స్‌కు ఆడేవారే. తొలిమ్యాచ్‌లో బిపిసిఎల్‌తో తలపుడుతోంది.

## ఆంధ్ర క్రికెట్‌కు ఇకపై ఆడేది లేదు

**-హనుమ విహారి**



అమరావతి: ఆంధ్రక్రికెట్ జట్టుకు ఇక భవిష్యత్తులో ఆడబోనని క్రికెటర్ హనుమ విహారి స్పష్టంచేసాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నాయకుని జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తంచేస్తూ ఇన్‌స్టాలో విహారిపోస్టుచేసాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. రాజకీయ నేత కుమారడికోసం నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారని, రంజీ మ్యాచ్ సందర్భంగా 17వ ఆటగాడిపై ఆటపరంగా అరిచాను. ఆతడు నాపై రాజకీయ నేత అయిన తన తండ్రికి చెప్పాడు. ఆయన నాపై చర్యలకోసం ఆంధ్రక్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడిచేసాడు. ఆ ఒత్తిడితోనే నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారు. వ్యక్తిగతంగా తాను ఎవ్వరినీ ఏమీ అనలేదని ఆన్నాడు. రంజీట్రోఫీలో టైటిల్‌కోసం మేం ఎంతోసపోరాడామని, ఆంధ్ర జట్టుతరపున మరో క్వార్టర్స్ ఓడిపోవడం చాలా బాధగా ఉందని, నేను చేసే ఈపోస్టుతో కొన్ని వాస్తవాలు మీకు చెపుతున్నానని హనుమ విహారి అన్నాడు. బెంగాల్‌తో ఆడిన ఫస్ట్‌మ్యాచ్‌కు నేనే కెప్టెన్‌గాఉన్నానని, మ్యాచ్‌సమయంలో తాను 17వ ఆటగాడిపై అరిచానని దానితో కోపంచెందిన ఆతడి తండ్రి ఎసిఎపై ఒత్తిడి తెచ్చాదని, అందువల్లనే ఎలాంటి తప్పులేకపోయినా కెప్టెన్సీ తొలగించారన్నాడు.

## డబ్ల్యుటిసి రికార్డుల్లో మెరుగుపడిన భారత్



**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిన భారత్‌ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023'25 సీజన్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌ను సమీపించింది. భారత్‌స్థానంలో మార్పులు లేనప్పటికీ విజయాల శాతంలో మాత్రం వృద్ధినమోదయింది. ప్రస్తుతం భారత్‌రెండోస్థానంలో 64.58 శాతంతో కొనసాగుతోంది. ఈ టెస్టుకుముందు టీమిండియా విజయాలశాతం 59.52గా ఉండేది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 75శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 55, బంగ్లాదేశ్ 50, పాకిస్థాన్ 36.66శాతంతో తొలి ఐదుస్థానాల్లో నిలిచాయి. భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లండ్‌స్థానం మరింత పతనమైంది. ప్రస్తుతం 19.44శాతంతో ఎనిమిదోస్థానానికి పడిపోయింది. ఇక రాంచీ టెస్టులో భారత్ 200 కంటే తక్కువ స్కోరును ఛేదించి గెలవడం 30వ సారి. మొత్తం 33 మ్యాచ్‌ల్లోమూడింటిని డ్రాచేసుకుంది. ఒక్క మ్యాచ్‌ను కూడా కోల్పోలేదు. పదేళ్లక్లలో స్వదేశం వేదికగా భారత్ 150ప్లస్ టార్గెట్‌ను ఛేదించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2013లో ఢిల్లీలోజరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. భారత్ 0-1తేడాతో వెనకబడి సిరీస్‌ను సొంతంచేసుకోడం ఏడోసారి. ఇందులో ఇంగ్లండ్‌పై మూడు సిరీస్‌లు ఉండటం విశేషం. ఇక భారత్‌లో వరుసగా 17వ ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకుంది. బెన్‌స్టోక్స్ బ్రెండన్ మెక్‌కల్లమ్ నేతృత్వంలో తొలిసారి ఇంగ్లండ్ సిరీస్‌ను కోల్పోయింది. వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడమూ ఇదే మొదటిసారి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ అశ్విన్ 17 వికెట్లు తీసాడు. నాలుగోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శనచేసాడు. టెస్టుల్లో ఇలా అత్యధికసార్లు చేసిన బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. కుంబ్లేకూడా వికెట్లుతీసినా 132 టెస్టులపట్టాయి. స్వదేశంలో అత్యధిక వికెట్లుతీసిన బౌలర్‌గా అశ్విన్ 354, అనిల్‌కుంబ్లేను 350 వికెట్లపరంగా అధిగమించాడు.

# వాణిజ్యం

## పేటిఎం షేర్ల ర్యాలీ


**ముంబై, ఫిబ్రవరి 26:** బ్యాంకింగ్ రెగ్యులేటరీ ఆర్‌బిఐ ఇటీవల తీసుకున్న కఠిన నిర్ణయాలు పేటిఎం కంపెనీని ఒక్కసారిగా పాతాళానికి పడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. అయితే సోమవారం పేటిఎం షేర్లు తిరిగి పుంజుకున్నాయి. దాదాపు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నెలకొంది. పేలవ ప్రదర్శన నుంచి పేలుడు పెరుగుదలకు ఒక వార్త కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి యుపిఐ చెల్లింపుల కోసం థర్డ్ పార్టీ అప్లికేషన్‌గా వ్యవహరించడానికి అనుమతించమని పేటిఎం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని అభ్యర్థించిన విషయం విదితమే. ఈ విషయంలో పేటిఎం అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌పిసిఐకి సూచించినట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. నిబంధనల ప్రకారం పేటిఎం యుపిఐ కోసం థర్డ్ పార్టీ యాప్‌గా పనిచేయవచ్చో లేదో పరిశీలించాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. పేటిఎం



పేమెంట్స్ యుపిఐ చెల్లింపుల కోసం పేటిఎం ఎన్‌పిసిఐ నుంచి అనుమతి పొంది నట్లయితే, అది వారికి గొప్ప ఉపశమనాన్నిచ్చే వార్త అవుతుంది. అయితే దీనికోసం వారు కొత్త బ్యాంకును గుర్తించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో యుపిఐ చెల్లింపులు నిర్వహించేందు కు వీలుగా ఉన్న 4-5 బ్యాంకుల వివరాలను పేటిఎం ఎన్పీసిఐకిఅందించాలని రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. ఈ వ్యవహారంలో పేటిఎం ఎన్‌పిసిఐ నిర్ణయం కోసం వేచి ఉంది. ఇది పేటిఎంకు అనుకూలంగా వస్తుందో లేదో చూడాలి. అయితే మొత్తానికి వార్త సానుకూలమైనది కావడంతో సోమవారం షేర్లు 5శాతం లాభంతో రూ.428.10 వద్ద మార్కెట్లో కొనసాగింది.

## చిప్‌తయారీ రంగానికి 21 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ సెమీ కండక్టర్ల తయారీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన విదేశీ కంపెనీలు ఇపుడిపుడే భారత్‌లో చిప్‌తయారీ కంపెనీల ఏర్పాటుకు సిద్ధం అవుతు న్నాయి. మొత్తంగాచూస్తే 21 బిలియన్ డాలర్ల సెమికండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటి లో ఇజ్రాయిల్‌కు చెందిన టవర్‌సెమికండక్టర్ యూనిట్ తొమ్మిది బిలియన్ డాలర్ల ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తోంది. టాటాగ్రూప్ 8 బిలియన్ చిఫ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్‌లోనే ఈరెండు ప్లాంట్లు వస్తున్నాయి. దేశీయ సామర్థ్యాలను పెంచుకుంటూ పోతుంటే ఇపుడు అమెరికా, జపాన్, చైనా దేశాలు ఈ సెమికండక్టర్ తయారీ రంగానికి ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నా యి. దీనితో ఇపుడు




చిప్‌ల తయారీలో భారత్ గ్లోబల్ ఉత్పత్తిహబ్‌గా మారు తోంది. అంతర్జాతీయ చిప్ తయారీదారులు దేశంలోనికి ఎక్కువ మంది వస్తున్నారు. ఈరంగాన్ని తమ గ్రిప్‌లో ఉంచుకునేందుకుగాను ఎక్కువ పెట్టుబడులు కూడా పెడుతున్నారు. చిప్ తయారీ రంగంలో ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీలు రాయితీలు ఇస్తోంది. ఈ రంగంలో వచ్చి పెట్టుబడుల్లో సగం వరకూ ముందు ప్రభుత్వపరంగా భరిస్తుంది. ఇందుకోసం ప్రాథమికంగా పది బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. ప్రపంచంలోనే వర్ధమాన దేశంగా వర్ధిల్లుతూ అభివృద్ధి చెందిన దేశంగా వేగంగా ముందుకు పోతున్న భారత్ ఇపుడు ఈ రంగం పై ఎక్కువ ఫోకస్ పెంచింది. ఇందుకోసం ప్రోత్సాహకాలను కూడా భారీగా ఇస్తోంది. వేదాంత రిసోర్సెస్‌తో విదేశీ కంపెనీలు టైఅప్‌కు వస్తున్నాయి. తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీగ్రూప్ భారత భాగస్వాములను అన్వేషి స్తోంది. చిప్ డిజైన్ టెక్నాలజీలో భారత్‌తో టైఅప్‌తోనే నడుస్తుందని అంచనా. యాపిల్ ఇంక్ కంపెనీ ఐఫోన్‌లలో ఎక్కువ పెట్టుబడులు పెట్టి ఎగుమతులు చేస్తోంది. సెమికండక్టర్ ఫండ్ అమెరికా మెమెరీ మేకర్‌మైనరకాన్ టెక్నాలజీ ఇంక్‌కు 2.75 బిలియన్ డాలర్లతో కూడిన అసెంబ్లీ టెస్టింగ్ కేంద్రం గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది.

## టాటా గ్రూప్ నుంచి మరో ఐపిఒ!

**ముంబై, ఫిబ్రవరి 26:** టాటాగ్రూప్ మరో ఐపిఒ కి సన్నద్ధమవుతున్నట్లు తెలిసిం ది. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్'ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోం ది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకి స్తూ ఒక సంస్థ వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపిఒ ఉండొచ్చని తెలిసింది. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పని చేస్తున్న టిపిఇఎం దేశంలో అతి పెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది. నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ



టిపిజి నుంచి టిపిఇఎం ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించిందఇ. అప్పటికి కంపెనీ విలువ 9.5-10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53వేల విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3-4 యేళ్లలో మొత్తం 10 విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్. ఎలక్ట్రిక్ కార్ల ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో ఎలక్ట్రిక్ వాహనాలు రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా, టియాగోపై రూ.70వేల వరకు రాయితీ ఇస్తోంది. గత యేడాది టాటా టెక్ ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3,042 కోట్లు సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా, స్టాక్ ఎక్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.